08-11Pg1fVS:Layout 1 1/1/02 6:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
8-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 279, పేజీలు : 16 వెల : 6.50

పంజాబ్ రైతులు వ్యర్థాల కాల్చివేత ఆపేయాలి: సుప్రీం

జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత 5లో

మంచి చెడులు గుర్తించి

# అండగా నిలవండి



మంగళవారం పుటపర్తిలో బహూకరించిన నాగలితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

## అన్నివర్గాల ప్రజాసంక్షేమానికి అహరహం కృషి చేశా..

## సత్యసాయి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి

## ఎన్నో విప్లవాత్మక మార్పులతో మీ భవిష్యత్తుకు బాటలు వేశా: సిఎం జగన్

## రైతుభరోసా నిధులను పంపిణి చేసిన ముఖ్యమంత్రి

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఓ విప్ల వాత్మకమైన మార్పులుతీసుకువచ్చి మంచి చేశామని, ఆ మంచే ప్రజా దరణగా మారి నన్ను ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళ వారం పుట్టపర్తిలో రైతుభరోసా, పిఎంకిసాన్ 5వ సంవత్సరం రెండవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించండి అని ఆయన కోరుకున్నారు. ప్రజాసంక్షేమంలో ఏ ప్రభుత్వం ఏమి చేసిందో తేడాను గుర్తించి ఆ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకున్నారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులు మాకు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు ప్రజా సంక్షేమంకంటే స్కాముల కోసమే ఆ నాడు ఆలోచించారు తప్ప అభి వృద్ధి చేసింది శూన్యమన్నారు. 14 సంవత్సరాల బాబు హయాంలో విప్లవాత్మకమార్పులు శూన్యమని, నేడు ఎన్నో విప్లవాత్మక మార్పులతో ప్రజా సంక్షేమానికి బాటలు వేశామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో అబద్ధాలు, మోసాలు ఎక్కువ అవుతాయి జాగ్రత్త సుమా, ప్రతి ఇంటికి కెజి బంగారం, బెంజ్ కారు అంటూ మోసాలకు గురి చేసే పరిస్థితులు దాపురిస్తాయన్నారు. 4సంవత్సరాల వైఎస్ఆర్‌సిపి పాల నలో మీ కుటుంబంలో మంచి జరిగిందా?లేదా? తెలుసుకొని మీ బిడ్డ లకు తోడుగా నిలవండని కోరారు. గెలవడానికి దేవుని దయ ప్రజలకు మంచిచేసినందుకు మీ దయా తప్ప ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.53లక్షల మంది ≫2



మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఫిర్యాదు చేస్తున్న నారా లోకేష్ ఇతర టిడిపి నేతలు

## అణచివేత వైఖరితో

# నిరంకుశ ప్రభుత్వం

## జగన్ సర్కార్‌పై గవర్నర్‌కు లోకేష్ బృందం ఫిర్యాదు

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభుత్వం నిరంకుశంగా, అణచివేత వైఖరితో వ్యవహరిస్తుందని తెలుగుదేశంపార్టీ నాయకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు ఫిర్యాదు చేసారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విపక్షాలపై అడుగడుగునా కక్షసాధింపు వైఖరితో వ్యవహరిస్తుందని అభియోగించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా ≫2



మంగళవారం కర్నూలులో రైతుగర్జన ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైతు గర్జన మహార్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గిడుగు

## అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వాలు

## ముఖ్యఅతిథిగా రఘువీరా రాక

# రైతును ఆదుకోండి

**కర్నూలుకలెక్టరేట్, నవంబర్7,ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని పల్లెలు దేశానికి పట్టుకొమ్మలమని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారని కాని నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను చిన్న చూపు చూస్తున్నాయని,రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నా నివారణ చర్యలు చేపట్టడంలేదని ఆంధ్ర ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు. మంగళవారం కర్నూలు,నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీగా రైతుగర్జన ర్యాలీ స్థానిక అంబేద్కర్ భవన్ నుండి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు,రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిడుగు రుద్ర రాజు మాట్లాడుతూ గుంటూరు, నర్సరావుపేట, ఆదోని, అనంతపురం జిల్లాల్లోని కరువు ప్రాంతాల ను పరిశీలించడం జరిగిందని ఇటీవల పల్నాడు ప్రాంతంలో శ్రీకాంత్ అనే యువరైతు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో విచారకరమని కౌలుకు తీసు కున్న భూమిని సాగుచేసుకోలేక పెట్టుబడి అధిక భారమై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆలూరు ప్రాంతంలో సుమారు 15 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్రంలో 685 మండ లాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 13 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం జాతీయ విపత్తు సంస్థ అంచనాల ప్రకారం వర్షాభావాన్ని బట్టి సుమారు 449 మండలాలు కరువు మండ లాలుగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపితే ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీ యమన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుం బాలకు రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పంటనష్టం కింద ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం,వినతిపత్రాన్ని కలెక్టర్ ద్వారా ముఖ్యమం త్రికి పంపాలని కోరడం జరిగిందని ఈ విధమైన రైతు గర్జన కార్యక్రమాలు రాష్ట్రం మొత్తం మీద చేపట్టడం జరుగుతుందని ఈనెల 9వ తేదీ విజయ నగరంలో,10వతేదీ శ్రీకాకుళంలో రైతుగర్జన ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రమం తా కరవు విలయతాండవం చేస్తుందని రాష్ట్రంలో చినుకు పడటంలేదని కాలువల కింద సాగుచేసు కున్న పంటలు కూడా పండటంలేదని అన్ని పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన ≫2



## చంద్రబాబు ఐఆర్ఆర్ కేసు

# ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. తదుపరి విచారణ ను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసారు. స్కిల్‌డెవలప్మెంట్ కేసులో చంద్ర బాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నందున ఆ గడువు వరకు ఆయనను అరెస్ట్ చేయబోమని ఏపీప్రభుత్వ అడ్వోకేట్ జనరల్(ఏజీ) హైకోర్టు తెలిపారు. మధ్యం తర బెయిల్ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. తొందరపాటు చర్యలేమీ తీసు కునే ఉద్దేశంలేదని ఏజీ తెలిపారు. రాజధాని నగర బృహత్ ప్రణాళిక,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నా యంటూ అందిన ఫిర్యాదుతో ఏపీ సీఐడీ చంద్రబాబుపై కేసు నమోదు చేసారు. చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఆయనకు బెయిల్ లభించింది. మంగళవారం ఆయన హైదారాబాద్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ చికిత్స చేయించుకున్నారు.

**ఇసుక స్కామ్‌లో చంద్రబాబుపై నమోదైన నేడు విచారణకు వచ్చే అవకాశం:** ఉచిత ఇసుక పథకం పేరుతో స్కామ్‌కు పాల్పడ్డారన్న అభియోగంతో చంద్ర బాబుపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు ≫2

## దొంగ ఓట్ల కేసు

# విచారణ నుంచి తప్పుకొన్న 'సుప్రీం'న్యాయమూర్తి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ దొంగ ఓట్లపై సుప్రీం కోర్టులో మంగళ వారం విచారణకు వచ్చింది. ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినందున ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు మిశ్రా ప్రకటించారు. ఏపీలో దొంగ ఓట్లపై మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఆధ్వర్యంలోని సిటిజెన్స్ ఫర్ డెమె క్రసీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేప ట్టింది. ఈ క్రమంలో కేసు విచారణ నుంచి తాను తప్పుకుంటున్నట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రకటించారు. దీంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలతో మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి బిఆర్ గవాయి సూచించారు. జస్టిస్ పికే మిశ్రా గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా వెళ్ళారు. దొంగ ఓట్ల కేసు విచారణ సందర్భంలో తన పూర్వ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకునే పీకే మిశ్రా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేసారు. అంతకు మించి ఆయన ఎటువంటి వా ఖ్యానం చేసారు. ఈ కేసు విచారణ ఏ బెంచి లిస్టు అవుతుందనే విషయంపై రెండు,మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో

# పలు సంస్కరణలు

## పిల్లలకు పైలట్ ప్రాజెక్టుగా ఫ్లేవర్డ్‌మిల్క్ అందజేత

## ఆదివాసీ గురుకుల పాఠశాలల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియామకం

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ, శిశు సంక్షేమం ప్రధాన అభివృద్ధి లక్ష్యంగా అం గన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలను చేపట్టి నట్లు సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యంలో భాగంగా రక్తహీనత సమస్య పరిష్కారాన్ని ఒక నిర్దేశిత లక్ష్యంతో పూర్తి పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామీణ స్త్రీలల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. బాలింతలు,చూలింతల ఆరోగ్యం విష యంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇదే సందర్భంలో రూ.3,364 కోట్లతో సంక్షేమ హాస్ట ళ్ళతోసహా అన్ని గురుకుల పాఠశాలల్లో నాడు, నేడు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి హాస్టల్‌లో 10 రకాల వస్తువులను వంటగదిలో ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లా డుతూ హాస్టళ్ళ సంక్షేమానికి మొదటి విడుతలో భాగంగా హాస్టళ్ళ కోసం రూ.1500కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పనులన్ని వచ్చే యేడాది జనవరిలో ప్రారంభానికి కార్యచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. అంగన్‌వా డీలలో సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేసా మన్నారు. అంగన్‌వాడిల్లో పాలసరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వాటి ఫలితాలను సమీ క్షించాలన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరుశాతం పంపిణీ జరిగినట్లు అధికారులిచ్చిన సమాచారం పట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. డిసెంబరు 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్లేవర్డు మిల్క్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నా మన్నారు. మొదట పైలెట్ ప్రాజెక్ట్ కింద ముందుగా కొన్ని అంగన్‌వాడీ అమలు చేస్తా మన్నారు, ఆ తరు వాత మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీల్లో సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాల న్నారు, అంగన్‌వాడీలలో టాయిలెట్లు నిర్వహణ, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలన్నారు, మొత్తం మూడు దశల్లో నాడు,నేడు కార్యక్రమం అమలవు తుందన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళతో కలిపి 3013చోట్ల నాడు,నేడు పనులు జరుగుతు న్నాయన్నారు. ఇందులో భాగంగా సుమారు 1366 చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని హాస్టళ్ళన్నిం టిని కుడా నాడు,నేడులో యుద్ధప్రతిపాదికన బాగు చేయాలని సీఎం జగన్ సమావేశంలో ఆదేశించారు. హాస్టళ్ళు,అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్షేమానికి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్లు ప్రత్యేకంగా ఉం డాలన్నారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ్ కార్య క్రమం అమలులో లోపాలు తలెత్త కూడదన్నారు. ఈ పథకం కింద మనం మహిళలు,పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడు లేని రీతిలో రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ఆదిశలో మనం చర్యలను ≫2





మంగళవారం పుటపర్తిలో రైతుభరోసా మెగా చెక్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# మంచి చెడులు గుర్తించి అండగా నిలవండి

≫ రైతన్నలకు 2204.77 కోట్ల రైతుభరోసా పిఎం కిసాన్ సాయాన్ని నేడు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయన్నారు. నేటి ప్రభుత్వంలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేదన్నారు. రాష్ట్రంలో అర ఎకర ఉన్న రైతాంగం 50శాతం ఉన్నారని, పెట్టుబడికై రైతులు అప్పులు చేసి ఇబ్బంది పడుతున్న దృష్ట్యా రైతన్నలకు వైసిపి ప్రభుత్వం వైఎస్ఆర్ రైతుభరోసా అందజేసి అండగా నిలుస్తోందన్నారు. ప్రతి యేటా ఒక్కొక్క రైతుకు రూ.13,500ల చొప్పున ఇప్పటి వరకు ప్రతి రైతుకు రూ.65,500ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వ హయాంలో రైతుభరోసా క్రింద 33,209.81 కోట్లు రైతులకు అందించామన్నారు. 14సంవత్సరాలపాటు 3సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నచంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి నిరుపేద, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఏమిచేశారో చెప్పాలని ప్రశ్నించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో 10,700 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతన్నను చెయ్యిపట్టుకొని నడిపించే పరిస్థితి ఈ ప్రభుత్వంలో జరుగుతున్నదన్నారు. వైసిపి,టిడిపి ప్రభుత్వాలలో రైతు సంక్షేమంలో తేడాను గుర్తించాలన్నారు. గతటిడిపి ప్రభుత్వంలోఎప్పుడూ కరువు కాటకాలతోరైతులు తల్లడిల్లేవారని,నేడు వాటికి తావేలేదన్నారు.ఇన్‌పుట్ సబ్సిడీ, పంటనష్టపరిహారం సకాలంలోఅందిస్తున్నది వైసిపి ప్రభుత్వమేనన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి అందులో కనీస మద్దతు ధరకై ఆర్‌బికెల ద్వారా 8వేల కోట్లను వెచ్చించి రైతులకు అందించామన్నారు. గతంలో సున్నావడ్డీ,రుణమాఫీ, వంటివి అటకెక్కాయని, సున్నావడ్డీ అంటే ప్రస్తుత ప్రభుత్వంలో నిజమైన అర్థంతో అందిస్తున్నామన్నారు. భూముల రికార్డులను ఆధునీకరిస్తూ సమగ్ర భూ సర్వే చేపట్టడంతో పలు సమస్యలకు శాశ్వత పరిష్కారంకు మార్గం సుగమం అయ్యిందన్నారు. 20 సంవత్సరాలకు పైబడ్డ అసైన్డ్ భూములకు, చుక్కల భూములకు శాశ్విత భూ హక్కు కల్పిస్తున్నామని, ఆనాడు చంద్రబాబునాయుడు వీటిపై ఎందుకు దృష్టి సారించలేదని సిఎం ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో కరువు చూశాం,కరువు ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశారంటే రుణమాఫీ చేస్తామని రైతాంగాన్ని మోసం చేశారన్నారు.గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో రైతు సంక్షేమం కోసం 15వేల కోట్లు కేటాయించగా, నేడు 53 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి 1.75 లక్షల కోట్లు వెచ్చించామన్నారు. నేడు అక్కచెల్లమ్మల కోసం రూ.2.40 లక్షల కోట్లు వారి ఖాతాల్లోకి చేర్చామని, అవి చంద్రబాబు హయాంలో ఎవరిజెబుల్లోకి వెళ్ళాయో తెలియజేయాలన్నారు. చంద్రబాబుకు అధికారం ఎందుకు కావాలి? రాష్ట్రాన్ని దోచుకునేందుకు, పంచుకునేందుకా? అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభ్యర్థన మేరకు నియోజకవర్గంలోని 31రహదారుల అభివృద్ధికి రూ.35కోట్లు మంజూరుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కాగా, ముఖ్యమంత్రి ప్రసంగం ఆద్యాంతం ఎక్కడా కూడా శ్రీసత్యసాయిజిల్లా ప్రస్తావన లేకుండా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో అంటూ ముఖ్యమంత్రి ఉచ్ఛరించడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, ఉష శ్రీ చరణ్, కాకాని గోవర్దన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ బోయగిరిజమ్మ, ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తిప్పేస్వామి,మాలగుండ్ల శంకరనారాయణ, సిద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి,అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, రాష్ట్ర రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగన్న, ప్రభుత్వ విద్యాసలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు,ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా వైస్ ఛైర్‌పర్సన్ జి.లక్ష్మీనరసమ్మ, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఃత, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సిడబ్ల్యూసి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, వాల్మీకి బోయ కార్పోరేషన్ ఛైర్మన్ పోగాకు రామచంద్రలతో పాటు వివిధ శాఖల రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అణచివేత వైఖరితో నిరంకుశ ప్రభుత్వం

≫ లోకేష్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ప్రభుత్వంపై పలు అభియోగాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.టీడీపీ సానుభూతిపరులపై 60వేలకు పైగా కేసులు ఎలువంటి ఆధారాలు లేకుండా పెట్టారన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి రావడం అడ్డుకున్నారన్నారు.గవర్నర్‌ను కలుసుకున్న అనంతరం నారా లోకేష్ రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై ఆధారాలు లేకుండా కేసులు పెట్టారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని గవర్నర్‌ను కోరామన్నారు. 53నెలల జగన్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీలపై జరిగిన దాడుల గురించి గవర్నర్‌కు వివరించామన్నారు.పదో తరగతి చదివే బాలుడు అమర్నాథ్‌గౌడ్ హత్యోదంతం మొదలుకుని దళితుడైన శ్యామ్‌కుమార్‌పై మూత్రంపోసి దాడి చేసిన ఘటన వరకు వివరించామన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి తెలియజేసామన్నారు. ప్రజల కోసం పోరాడితే దొంగకేసులు పెడుతున్నారన్నారు. భయం మా బయోడేటాలోనే లేదన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు.దొంగకుట్ర చేర్చడంపై మా పోరాటం కొనసాగిస్తామన్నారు.ముఖ్యమంత్రి పేరుపైనా దొంగ ఓట్లు ఉన్నాయన్నాయన్నారు.అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం బృందం బుధవారం ఎన్నికల సంఘాన్ని కలుస్తుందని,జనసేనతో సంప్రదింపులు జరిపామన్నారు.త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సమస్య ఉందన్నారు.ఈ సమస్యలపై జనసేనతో కలిసి ప్రజాఉద్యమం చేపడతామన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,పీతల సుజాత,ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబు,దూళిపాళ నరేంద్ర గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబుకు కేటరాక్ట్ ఆపరేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కేటరాక్ట్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.ఇప్పటికే రెండు సార్లు గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చంద్రబాబు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఏఐజికి వచ్చిన చంద్రబాబు ఒకరోజు అక్కడే ఉండి పలు వైద్య పరీక్షలు చేయించుకుని ఇంటికి వెళ్లారు. సోమవారం మరోసారి ఆసుపత్రికి వెళ్లిన ఆయనకు వైద్యుల బృందం వివిధ వైద్యపరీక్షలు చేయడంతోపాటు చర్మ సంబంధిత చికిత్స అందించింది. మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో కేటరాక్ట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

# రైతును ఆదుకోండి



మంగళవారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

≫ పెట్టుబడి వృథాగా మట్టిపాలవుతుందని కావునా రైతుల బాధలను అర్థం చేసుకుని కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.రైతులను ఆదుకోకపోతే దూరప్రాంతాలకు వలస వెళ్లడం కూలీలుగా మారి ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ సె క్రటరీలు,టీడీ మయప్పన్,టీడీ జేడీ శీలం,కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్,రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎం.తులసిరెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఛైర్మన్ తాంతియ కుమారి,రా ష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏ.కరుణాకర్‌బాబు, కర్నూలు సిటీ అధ్యక్షులు జాన్ విల్సన్,ఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బాబురావు :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాబురావు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులుగా పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలల్లో రాబోయే కాలంలో కాంగ్రెస్ రా ష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సహాయ సహకారాలు తీసుకుంటామని కాం గ్రెస్ నాయకులు అయినటువంటి రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వారి ఆదేశాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్తానని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



మంగళవారం ఉత్తరాఖండ్‌లోని కేదారనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ గాంధీ

# ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

≫ న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసు బుధవారం విచారణకు వచ్చే అవకాశమున్నట్లు ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు..ఉచిత ఇసుక పథకం పేరుతో చంద్రబాబు ఆయన అనుచరుల వర్గీయులు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని ఏపీఎండీసీ డైరెక్టర్ సిఐడీకి ఫిర్యాదు చేసారు. దాని మీదట సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారంలో చంద్రబాబు ఏపీ హైకోర్టును ముందస్తు బెయిల్ కోసం ఆశ్రయించారు.ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై సీఐడీ కేసు నమోదు చేయటం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలు

≫ వేగవంతంగా చేపట్టాలన్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లబ్ధిపొందాలి కావాలన్నారు.ఇంట బయట గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడి తమ పాలనలో అమ్మ ఒడి,వైఎస్సార్ చేయూత, పింఛను కానుక,సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన,వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465 కోట్లు సుమారు నాలుగు కోట్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు ఇచ్చామన్నారు. 45-60 ఏళ్లలోపు మహిళలకు చేయూతను అందిస్తామన్నారు.ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ.18,750లు ఇస్తున్నారు. మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.దాదాపు కోటి మందికిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మందికిపైగా మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.తద్వారా కోటి మంది మహిళలకు చేతికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు,మహిళలు ఆర్థికంగా కుటుంబాలను స్థిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మహిళల జీవితాలను మారుస్తుం దన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుం దన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన మహిళలకు ఈ వైఎస్సార్ చేయూత ద్వారా పూర్తి ప్రయోజనం జరుగుతుందన్నారు.పారదర్శకంగా,సంతృప్త సా యిలో తాము ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ వర్గాల మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారనా న్నరు.వీరు సుదీర్ఘ కాలం నుంచి నిరాదరణకు గురయ్యారన్నారు. వీరంతా స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారన్నారు.చేయూత కింద ఎంపిక అయిన మహిళలకు అందించే సహాయం వారి జీవితాలను మార్చేందుకు ఉపయోగపడాలన్నారు.స్థిరమైన ఆదాయాలను కల్పించే దిశగా వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు.మహిళలకు సున్నా వడ్డీ రుణాలతో ఇప్పటికే ప్రయోజనం కలిగించామన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళలో రూ.45వేలు నగదు ప్రోత్సాహం అందజేస్తున్నామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు.ఈ ఏడాది రూ.600కోట్లు కేటాయించామన్నారు.ఈ పథకం పట్ల అగ్రవర్ణ మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 864873
2nd Prize Rs.7000/- 69771
3rd Prize Rs.3500/-
03461 12979 32651 62112 66740
72364 72802 73632 96848 98978
4th Prize Rs.200/-
0799 1426 1701 1784 2382 3154 5831
6689 6875 8492
5th Prize Rs.100/-
0679 4811 5102 5478 5700 5847 5975
6679 6984 9900
6th Prize Rs.50/-
0134 1772 2887 5193 6391 7905 9254
0163 1911 2914 5306 6523 8032 9428
0237 1914 3101 5362 6543 8134 9474
0348 1936 3125 5527 6650 8176 9555
0526 1950 3293 5587 6674 8209 9582
0719 2000 3317 5620 6739 8257 9593
0838 2058 3414 5663 6746 8370 9616
1165 2303 3489 5750 6766 8526 9648
1422 2316 3576 5816 6922 8825 9707
1452 2442 3927 5875 7202 8927 9805
1506 2444 4354 5895 7459 8956
1614 2470 4553 5921 7605 8998
1631 2553 4571 6184 7669 9110
1681 2595 4949 6246 7773 9194
1761 2702 4963 6281 7876 9232

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 659509
2nd Prize Rs.7000/- 96749
3rd Prize Rs.3500/-
06814 14594 15543 19509 28069
40551 58941 70885 78443 91943
4th Prize Rs.200/-
0240 0440 0463 1238 1675 2396 2639
2903 2938 9153
5th Prize Rs.100/-
0309 0465 2413 4930 6820 7448 8249
8611 9679 9834
6th Prize Rs.50/-
0124 1841 3166 4746 6156 7223 8758
0265 1843 3300 4995 6252 7365 8818
0297 1873 3475 5009 6337 7416 8885
0349 2128 3781 5359 6396 7619 9021
0351 2137 3880 5431 6410 7671 9169
0371 2145 3950 5436 6471 7681 9212
0430 2337 4030 5445 6568 7735 9523
0562 2343 4065 5551 6633 7737 9552
0745 2490 4077 5646 6674 7800 9609
0802 2560 4151 5650 6687 8409 9857
1211 2563 4220 6026 6731 8482
1277 2615 4495 6039 6791 8483
1412 2718 4526 6058 6848 8555
1551 2774 4617 6084 6872 8624
1827 3081 4685 6142 7020 8728

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 757728
2nd Prize Rs.7000/- 54125
3rd Prize Rs.3500/-
07068 17973 33632 50548 53494
55543 61428 66107 66920 69661
4th Prize Rs.200/-
1316 1321 1580 2572 3630 4741 4871
8564 8571 9805
5th Prize Rs.100/-
0045 1262 1804 3692 4687 5017 5567
6844 7242 9267
6th Prize Rs.50/-
0293 2244 3330 4324 5523 7862 8899
0506 2276 3375 4340 5585 7957 8941
0580 2317 3400 4429 5597 7999 9065
0647 2355 3424 4491 5934 8020 9068
1015 2490 3492 4565 6016 8025 9350
1081 2582 3783 4639 6282 8063 9503
1201 2585 3884 4826 6473 8067 9542
1204 2762 3951 5054 6984 8104 9706
1297 2825 3971 5154 7298 8160 9855
1313 2974 3978 5162 7316 8185 9957
1372 3061 3982 5189 7416 8320
1750 3097 4085 5232 7489 8556
1890 3235 4195 5412 7543 8632
1969 3326 4212 5441 7736 8674
2109 3329 4271 5472 7831 8859

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 568192
2nd Prize Rs.7000/- 43546
3rd Prize Rs.3500/-
01023 28904 33225 40054 64487
68119 76878 80857 82382 83371
4th Prize Rs.200/-
0651 1461 2442 2882 4313 4782 5174
6369 8186 9136
5th Prize Rs.100/-
0022 2534 4742 5065 5103 5440 6999
7575 8280 8762
6th Prize Rs.50/-
0077 1315 2822 4469 5871 7132 8824
0138 1454 3033 4470 6024 7359 8865
0149 1485 3211 4523 6171 7373 9215
0238 1743 3237 4552 6383 7454 9228
0350 1795 3344 4597 6404 7578 9285
0488 1857 3355 4738 6610 7675 9401
0611 1981 3434 4816 6643 7697 9453
0763 2053 3636 4975 6764 7707 9489
0863 2165 3974 5157 6771 7832 9843
0888 2199 4064 5253 6792 7935 9931
0962 2220 4269 5288 6987 7937
1178 2254 4296 5533 7038 8353
1230 2373 4314 5572 7057 8463
1260 2426 4353 5638 7088 8532
1281 2434 4395 5826 7094 8562

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 998611
2nd Prize Rs.7000/- 19913
3rd Prize Rs.3500/-
25766 46670 47349 54939 56110
61381 67345 75874 77628 87695
4th Prize Rs.200/-
0134 0812 2014 2315 2586 4701 5256
6174 7616 9797
5th Prize Rs.100/-
0564 0579 3511 4240 4560 4582 5515
7017 8365 8593
6th Prize Rs.50/-
0204 1433 2838 4050 6202 7429 8412
0435 1468 2959 4150 6206 7553 8823
0479 1614 2981 4174 6231 7731 9014
0617 1664 2987 4199 6235 7739 9086
0785 1781 3081 4764 6274 7873 9244
0829 1872 3137 4783 6340 8010 9698
1040 2089 3309 4907 6576 8101 9765
1061 2206 3336 5109 6689 8114 9844
1086 2244 3449 5146 6808 8121 9925
1088 2582 3498 5649 6834 8139 9928
1105 2618 3513 5692 7067 8250
1140 2622 3544 5856 7226 8286
1181 2660 3612 5928 7245 8315
1187 2737 3614 6104 7397 8391
1270 2792 3678 6151 7418 8406

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 672916
2nd Prize Rs.7000/- 71199
3rd Prize Rs.3500/-
04407 16422 29038 31047 41857
44643 47748 52985 53916 63224
4th Prize Rs.200/-
1041 1890 2046 2240 2567 3321 4712
5361 8122 8182
5th Prize Rs.100/-
2468 3516 4390 5132 6148 6834 7036
7270 8384 9418
6th Prize Rs.50/-
0027 2199 3870 5150 6470 7335 9133
0394 2284 3995 5310 6486 7388 9320
0475 2292 4037 5318 6560 7429 9421
0676 2312 4040 5380 6566 7501 9431
0730 2321 4048 5393 6591 7541 9522
0955 2738 4292 5534 6811 7607 9537
1149 2926 4295 5782 6873 7672 9547
1216 2955 4458 5822 6920 7715 9656
1345 3025 4660 5957 6974 7864 9816
1630 3070 4724 6063 7055 8080 9879
1649 3184 4766 6171 7093 8317
1705 3278 4887 6189 7142 8914
1744 3285 4997 6303 7165 8929
1758 3328 4998 6441 7226 9052
2074 3745 5141 6466 7331 9122

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 276167
2nd Prize Rs.7000/- 76687
3rd Prize Rs.3500/-
02369 14781 30697 30980 40887
46726 56841 63101 73828 87924
4th Prize Rs.200/-
0901 1871 2056 3560 3984 5731 6320
7386 8335 9549
5th Prize Rs.100/-
0208 0448 4472 5042 6149 7319 7902
8013 8671 9656
6th Prize Rs.50/-
0057 1138 2953 4183 6137 7748 9187
0205 1269 2994 4301 6267 7766 9305
0259 1488 3106 4504 6328 7944 9463
0267 1875 3160 4638 6388 8011 9471
0313 1919 3258 4808 6396 8255 9569
0356 2063 3326 4878 6647 8288 9645
0381 2085 3650 5105 7151 8511 9676
0385 2256 3722 5173 7175 8585 9890
0669 2335 3773 5464 7211 8834 9945
0767 2409 3889 5516 7217 8885 9980
0771 2434 3935 5532 7270 8887
0846 2518 3939 5717 7328 8894
0951 2746 4019 6003 7392 8919
1062 2752 4048 6050 7562 8986
1107 2802 4131 6120 7726 9076

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 494385
2nd Prize Rs.7000/- 29316
3rd Prize Rs.3500/-
02846 05902 07528 23493 50210
64574 83088 91790 94688 98398
4th Prize Rs.200/-
0400 1294 1912 3462 5372 6445 7023
7359 8253 8545
5th Prize Rs.100/-
0980 3442 3977 4291 5740 6776 7268
7973 8429 9709
6th Prize Rs.50/-
0054 1173 2641 3778 6062 7245 9218
0074 1297 2644 3797 6301 7333 9248
0136 1303 2760 3876 6311 7506 9394
0173 1462 2822 3916 6320 7510 9431
0197 1515 2880 4396 6422 7596 9642
0431 1549 2916 4439 6432 7766 9824
0451 1579 2992 4441 6447 7884 9840
0547 1680 3046 4514 6502 8011 9847
0549 1749 3079 4899 6505 8017 9934
0566 2018 3203 5033 6590 8170 9978
0664 2158 3299 5545 6660 8440
0745 2195 3392 5664 7095 8533
0792 2325 3471 5697 7130 8733
1024 2570 3608 5949 7172 8812
1029 2620 3712 5979 7210 9056

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 358284
2nd Prize Rs.7000/- 47590
3rd Prize Rs.3500/-
11259 18383 25138 28744 33648
37200 50112 56345 88311 98410
4th Prize Rs.200/-
0637 0776 1114 5019 5716 7594 8695
9501 9860 9930
5th Prize Rs.100/-
1706 2634 3901 4686 4713 4890 5351
6094 7344 8963
6th Prize Rs.50/-
0106 1458 3126 5237 6202 7171 8865
0230 1474 3127 5279 6317 7235 8956
0337 1580 3161 5327 6349 7281 8974
0436 1598 3278 5330 6390 7461 9183
0482 1678 3627 5426 6469 7588 9395
0576 1693 3730 5818 6470 7819 9423
0725 1869 3755 5841 6629 7848 9495
0824 1936 3839 5860 6644 7971 9626
0846 2082 3891 5866 6678 8029 9714
0936 2111 3902 5903 6871 8097 9925
1018 2130 3948 5948 6983 8147
1032 2399 3998 6003 6988 8189
1083 2462 4336 6061 6997 8486
1218 2516 4837 6142 7068 8503
1452 2934 5018 6176 7129 8856

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 946846
2nd Prize Rs.7000/- 34714
3rd Prize Rs.3500/-
03950 09574 36805 58004 64813
68213 76485 79996 84122 93064
4th Prize Rs.200/-
0538 1066 1150 1820 2909 4572 5217
5773 8143 8622
5th Prize Rs.100/-
0185 1022 1024 2246 2954 3884 3944
5399 7952 8221
6th Prize Rs.50/-
0065 1948 3135 5033 6581 7654 9140
0190 1974 3148 5081 6582 7860 9186
0727 2151 3240 5116 6683 7866 9540
0792 2258 3257 5183 6720 8013 9683
0810 2438 3813 5391 6728 8028 9697
0862 2511 3917 5611 6776 8086 9713
1054 2535 3985 5781 6816 8301 9750
1221 2582 4118 5981 7069 8334 9901
1293 2638 4203 5985 7182 8375 9902
1504 2684 4292 6051 7340 8402 9932
1507 2815 4378 6124 7431 8425
1575 2840 4405 6175 7501 8800
1707 2914 4637 6267 7531 8868
1761 2999 4876 6440 7559 8949
1870 3094 4906 6506 7580 8983

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 173336
2nd Prize Rs.7000/- 95206
3rd Prize Rs.3500/-
16501 27273 27904 38421 38898
49942 51230 62648 73927 84349
4th Prize Rs.200/-
0128 0274 0976 2620 4350 5431 5598
5962 6911 8033
5th Prize Rs.100/-
0265 0934 1039 2166 3334 4710 7219
7284 7540 9126
6th Prize Rs.50/-
0001 1643 2940 4658 6004 7606 8950
0085 1731 3019 4782 6243 7684 8963
0133 1773 3088 4950 6250 7758 8977
0183 1779 3135 5173 6381 7922 8982
0245 2005 3290 5310 6684 8039 9262
0350 2092 3325 5319 6704 8136 9462
0429 2248 3365 5377 6729 8221 9498
0495 2361 3385 5644 6744 8242 9551
0580 2476 3663 5658 6871 8315 9559
0947 2492 3781 5675 7099 8486 9990
1015 2582 3909 5696 7207 8630
1207 2593 4244 5729 7225 8706
1549 2679 4286 5772 7240 8750
1577 2778 4303 5780 7441 8831
1583 2809 4612 5907 7446 8907

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 761109
2nd Prize Rs.7000/- 72782
3rd Prize Rs.3500/-
15541 26477 37168 48752 59744
61456 72394 83765 94343 94838
4th Prize Rs.200/-
0299 2901 2920 3111 3837 7322 7504
9150 9662 9736
5th Prize Rs.100/-
0347 1503 3661 3927 6116 6815 6991
7777 8885 9622
6th Prize Rs.50/-
0025 0920 2870 4479 6081 7265 9288
0045 0937 3177 4536 6228 7351 9297
0329 1309 3259 4952 6231 7450 9384
0333 1436 3420 5024 6241 7568 9452
0337 1494 3486 5148 6303 7861 9471
0362 1508 3496 5319 6330 7879 9663
0365 1544 3508 5406 6347 8007 9684
0580 1549 3609 5478 6365 8284 9690
0632 1708 3682 5481 6377 8402 9863
0711 1753 3831 5620 6406 8435 9914
0735 1772 3942 5688 6585 8454
0762 2274 3952 5780 6756 8588
0794 2497 4110 5933 7183 8644
0815 2836 4130 5961 7185 8958
0870 2855 4392 6049 7211 9196

# కుమారుడికి బర్త్‌డే గిఫ్ట్‌గా గ్రెనేడ్

## అధికాస్త్రా పేలి మిలటరీ అడ్వైజర్ మృతి..!

**మాస్కో,నవంబర్7:** ఉక్రెయిన్‌కు చెందిన ఓ సైనిక సలహాదారుడికి గ్రెనేడ్‌ల పెట్టె బహుమతిగా వచ్చింది. దీనిని అతడి కుమారుడికి చూపే క్రమంలో ఒకటి పేలింది. తన కుమారుడికి గ్రెనేడ్‌ను చూపించే క్రమంలో ఉక్రెయిన్ అత్యున్నత సైనిక అడ్వైజర్ ఒకరు ప్రాణాలు కోల్పోయారు. అతడు ఆ దేశ మిలటరీ కమాండర్ ఇన్ చీఫ్ సలహాదారుడిగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకొంది. 'నా స్నేహితుడు, సహాయకుడు మేజర్ హెన్నాడి చెస్త్యకోవ్ విషాదకర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయాడు. అతడికి వచ్చిన బహుమతుల్లో గుర్తు తెలియని పరికరం పేలి మృతి చెందాడ్ను అని జనరల్ వాలేరి జలుజ్నీ ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనపై ఆ దేశ ఇంటరీయర్ మినిస్టర్ ఇగోర్ క్లైమెంకో వెల్లడించారు. హెన్నాడి కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా బహుమతుల రూపంలో ఒక గ్రెనేడ్‌ల పెట్టె వచ్చింది. దీనిని అతడు తన కుమారుడికి చూపించాడు. ఆ సమయంలో ఆ బాలుడు గ్రెనేడ్‌ను చేతిలోకితీసుకొని దూరంగా వెళ్లాడు. ఈ క్రమంలో అది పేలింది. హెన్నాడికి దానిని ఎవరు గిఫ్ట్‌గా ఇచ్చారో గుర్తించాం. మరి కొన్ని గ్రనేడ్లు కూడా ఆ బహుమతుల్లో ఉన్నట్లు కనుగొన్నాం. దర్యాప్తు కొనసాగుతోంద్ధి అని వెల్లడించారు. ఈ ఘటనలో 13 ఏళ్ల హెన్నాడి కుమారుడు కూడా తీవ్రంగా గాయపడ్డారు. తొలుత పోలీసులు దీనిని గిఫ్ట్‌బాంబు ఘటనగా అనుమానించారు. కానీ ఆ తర్వాత అది సహచరుడి నుంచి అందిన బహుమతిగా గుర్తించారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రష్యాతో యద్ధం మొదలైన నాటి నుంచి అతడు చురుగ్గా ఉక్రెయిన్ సైనిక వ్యూహాలను నడుపుతున్నారు. గతేడాది ఇలానే ఓ బొమ్మలో పేలుడు పదార్థాలను ఉంచి క్రెమ్లిన్ సన్నిహితుడిగా పేరున్న ఓ మిలటరీ బ్లాగర్‌కు పంపాను. అది పేలి అతడు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# బీహార్ కీలక నిర్ణయం..

## రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రతిపాదన

**పాట్నా, నవంబర్ 7:** బీహార్‌లో ప్రసుతమున్న 50శాతం రిజర్వేషన్లను 65శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రతిపాదించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింద. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన వారికి న్యాయ సర్వీసులు, ప్రభుత్వ న్యాయ కళాశాలలు, యూనివర్సిటీలోలన 10శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు నీతీశ్ ప్రభుత్వం ఇటీవేల ప్రకటించిన విషయం తెలిసిందే తాజాగా ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ లభిస్తుంది. ప్రస్తుతం ఓబీసీ, ఈబీసీలు కలిపి 30శాతం ఉండగా.. తాజా పెంపుతో అవి43శాతం కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.దీంతో రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి చేరుకుంటాయి.

# క్రికెట్ బోర్డును రద్దు చేసిన శ్రీలంక

## భారత్‌పై 55 రన్స్‌కే ఆలౌట్ పర్యవసానం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రపం చ కప్‌లో శ్రీలంక ఘోరంగా పరాజయం పాలైంది. ఇప్పటి వరకూ ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన లంక జట్టు బంగ్లాదేశ్‌పై గెలిచి ఈ మెగా టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత మళ్లీ ఓటముల దారి పట్టింది. ఇంగ్లాండ్‌పై విజయం మినహా ఈ టోర్నీలో శ్రీలంక టీమ్‌కు చెప్పుకోవడానికి ఏమీ మిగల లేదు. ప్రధానంగా భారత్‌పై 55 పరుగులకే శ్రీలంక టీమ్ ఆలౌట్ కావడం జట్టు మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసింది. ఈ మ్యాచ్‌లో కనీస ఆట తీరును కూడా ప్రదర్శించలేకపోయి భారత్‌పై అవమానకర రీతిలో ఓడిపోవడం జరిగింది. శ్రీలంక జట్టు ఏకంగా 5 గురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఈ విధంగా వరుస పరాజయం పాలవుతున్న శ్రీలంక టీమ్ వ్యవహారి శైలి, సమర్థత పట్ల ఆ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ నేపధ్యంలోనే శ్రీలంక క్రీడా శాఖ మంత్రి రోషన్ రణసింఘే సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా లంక క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ కీలక నిర్ణయాన్ని అమలు చేశారు. క్రికెట్ టీమ్‌లో అవినీతి ఎక్కువగా ఉందని, తక్షణమే మధ్యంతర బోర్డును ఏర్పాటు చేస్తూ తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కొత్త మధ్యంతర బోర్డుకు అర్జున రణతుంగను చైర్మన్‌గా నియమించారు. ఈ ప్యానెల్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, క్రికెట్ బోర్డు మాజీ ప్రెసిడెంట్‌తో కలిపి ఏడుగురు సభ్యులను నియమించారు. మరి ఈ సారి ఈ నూతన బోర్డు ఎటువంటి జట్టును ఎంపిక చేస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా తయారయింది.

# దేశంలో కరోనా తాజా కేసులు-8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,392 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,904మంది కోలుకోగా 194 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 08-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి ఉ.8.23, పుబ్బ రా.7.19
వ.రా.3.18-5.08
దు.ఉ.11.28-12.13
శుభసమయం ఉ.6.00-7.00
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభప్రదమైన చర్చలలో పాల్గొంటారు. కష్టించి పనిచేసే తత్త్వం వలన లాభపడతారు.

**వృషభం :** విదేశీయాన యత్నాలు సానుకూల పడతాయి. కొత్త వారితో పరిచయం ఏర్పడుతుంది.

**మిథునం :** ఆర్థికపరమైన సర్దుబాట్లు నేర్పుగా చేయగలుగుతారు. ఆర్థికంగా ఇబ్బందులు చోటు చేసుకోవు.

**కర్కాటకం :** గృహోపకరణ వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రశాంతత కలిగి ఉంటారు.

**సింహం :** కాంట్రాక్టుదారులకు లాభసాటిగా ఉంటుంది. రాయబారాలు సాగిస్తారు.

**కన్య :** క్రమబద్ధమైన ప్రణాళికలను రూపొందించుకుంటారు. ఇరువర్గాల మధ్యలో సయోధ్యను కుదర్చగలుగుతారు.

**తుల :** ఉచిత సలహాలు ఇచ్చేవారి వలన విసుగు కలుగుతుంది. నూతన వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** ప్రతి విషయంలోనూ ఆచితూచి నేర్పుగా వ్యవహరిస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**ధనుస్సు :** మీ పరోక్షంలో మీపై నేరారోపణలు చేస్తున్న వారిని గుర్తించగలుగుతారు.

**మకరం :** వాయిదా వేయకుండా పనులను సానుకూల పరచుకోవడం చెప్పదగినది.

**కుంభం :** ముఖ్యమైన అగ్రిమెంట్లలోని కీలకమైన లోపాలు మీ దృష్టికి వస్తాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## మరో యేడాది పాటు ఎస్వీబిసి ఛైర్మన్‌గా సాయికృష్ణయాచేంద్ర

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు జరిగే నిత్యకైంకర్యాలు, సేవలతోబాటు ఇతరత్రా ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు, దేశంలోని హిందూ ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు ఎస్వీబిసి ప్రసారం చేస్తోంది. ఈ ఛానెల్ అభివృద్ధి, పాలనా వ్యవహారాలు, నాణ్యమైన కార్యక్రమాలు పర్యవేక్షణ, నిర్వహణకు నియమితులైన ఛైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణయాచేంద్ర పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ దేవాదాయ రెవెన్యూశాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ యాచేంద్ర ఆధ్వర్యంలో ఎస్వీబిసి మెరుగైన నాణ్యమైన కార్యక్రమాలు ప్రసారమవుతున్నాయి.

## రాష్ట్రంలో రైల్వే కారిడార్ పనులతో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. గుంటూరు న ఉంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి 19 వరకు, డోన్ ను ంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 20 వరకు వారం రోజులపాటు రద్దు చేశారు. గుంటూరు-కాచిగూడ-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17251/52 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 13 న ఉంచి 19 వరకు రద్దు చేశారు. కాగా విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఈ నెల 14 న ఉంచి 20 వరకు రద్దు చేశారు. కాచిగూడ-నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92, ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07783 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-మాచర్లల మధ్య తిరిగే నెంబర్ 07779 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, మాచెర్ల-నడికూడి-మాచెర్లల మధ్య తిరిగే నెంబర్ 07580/79 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మాచర్ల-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 07780 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 0 7788 ప్రత్యేక రైలు సర్వీసులను ఈనెల 13 నుంచి 19 వరకు రద్దు చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

**రాజంపేట అర్బన్, నవంబరు 7 ప్రభాతవార్త** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించాలని నిర్ణయం తీసు కుంది. జగన్‌సర్కార్ తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో భాగంగా సచివాలయాల వారిగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు సిద్ధం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ యేడాదిలోగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని నిర్ణయం తీసు కున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించే పనిని అప్పగిం చేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. ఈ పనిని వైద్య ఆరోగ్యశాఖ మౌళిక సదుపాయాల సంస్థకు అప్పగించింది.

# 'ప్రయోగాత్మకంగా బండారుపల్లిలో పశుఆరోగ్య సురక్ష' శిబిరం



పశువైద్యశిబిరంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

## - జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన' పశు ఆరోగ్య సురక్ష' ప్రయోగాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల సుమారు పాతిక గ్రామాల నుంచి వేలాది పశువులను రైతులు తీసుకొచ్చి వైద్యపరీక్షలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని పశుసంవర్ధక శాఖ సంచాలకులు అమరేంద్ర కుమార్, అదనపు సంచాలకులు వెంకటరావు, సత్యకుమారిలో పర్యవేక్షించారు. నోరులేని జీవాలకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వటం జరిగింది.

**మనుషులకు ఆరోగ్యశ్రీ:పశువులకు పశుఆరోగ్య సురక్ష:** పశువైద్యశిబిరాన్ని పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ముఖ్యమంత్రి దీర్ఘాలోచనను ప్రశంసించారు. ప్రభుత్వం మనుషులకే కాకుండా నోరులేని జీవాలు పశువుల సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకొని వైద్యశిబిరాలను నిర్వహించటం సమాజం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి గల గుర్తింపుకు, మానవత్వానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో' పశు ఆరోగ్య సురక్ష' ఒకటని దీనిని తిరుపతి పుణ్యక్షేత్రం జిల్లా మరో పుణ్యక్షేత్రం, పాడి పరిశ్రమలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం బండారుపల్లిలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పశువైద్యశిబిరం విజయవంతం అయ్యిందన్నారు. ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమను గుర్తించిన పశుసంవర్ధక శాఖ అధికారులు ఏర్పాటు చేయటం వారిలోని వృత్తి ధర్మనానికి నిదర్శనం అన్నారు. గ్రామంలోనూ పరిసర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు, వాలంటీర్లు ఇంటింటా తిరిగి పశువులను గుర్తించారన్నారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసారని తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసారన్నారు. ఈ శిబిరంలో పాడిరైతులకు సంబంధించిన పశువులకు ఇంటి వద్దనే నాలుగు రకాల వైద్యపరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపినట్లు వివరించారు. భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో శిబిరాలు నిర్వహించుటకు పశుసంవర్ధకశాఖకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓ వైపు రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తూ వారిని ఆదుకొనుటకు రూ.74కోట్లు ఖాతాల్లో వేసారన్నారు. ఇక మనుషులకు' జగనన్న ఆరోగ్య సురక్ష'కార్యక్రమాలను 45 రోజుల పాటు నిర్వహించారన్నారు. పశుసంవర్ధక శాఖ పశువులకు టోకెన్లు జారి చేసి వైద్యపరీక్షలు నిర్వహిస్తారని టోకెన్లు అందని వారు ఽకూడా శిబిరాలకు పశువులను తీసుకొస్తే వైద్యపరీక్షలు జరపటానికి ఆదేశించామన్నారు. ఈ శిబిరాలకు సంబంధించి రైతుల సూచనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే తాము ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇక రైతుల భూములకు రక్షణ కల్పించుటకు పక్కా హద్దులు ఏర్పాటు చేసామన్నారు. ఽభూరక్ష-భూహక్కు' కార్యక్రమాల ద్వారా వివాదరహిత భూములకు భూ హక్కు పత్రాలు అందజేస్తామన్నారు. పశుసంపద ఆరోగ్య పరిరక్షణ దిశగా జగనన్న పశుఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది మీ ఇళ్ళకు వచ్చి సర్వే చేసారా? అని కలెక్టర్ రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ఇలాంటి వైద్యశిబిరాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్‌డిఏ చైర్మెన్ సంతోష్, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, జడ్‌పిటిసి తిరుమలయ్య, మండల వైకాపా అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్ అధ్యక్షుడు జనార్ధన్‌యాదవ్, బండారుపల్లి సర్పంచ్ జీవిత, మాజీ మండలా ధ్యక్షుడు ఎం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖునికిషోడశాభిషేకాలు

## సందడిగా సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మ యత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీ శ్వరాలంలో వెలసిన చెంగల్వ రాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడ షాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వ హించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా



కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టు కుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.

కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి హరిప్రకాశ్‌ను తొలగించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆర్.హరి ప్రకాశ్‌ను తొలిగిస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్‌ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ పేరుతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. సేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న హరి ప్రకాశ్‌పై పలు ఆ శాఖ ఉద్యోగుల నుంచే ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగులను వేధించడం, కొన్ని సందర్భాల్లో అకారణంగా చార్జీ మోములు ఇవ్వడం చేస్తున్నారనే అభియోగాలున్నాయి. అంతే కాకుండా ఆయన పలు అక్రమ బదిలీలు చేసారంటూ ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు. కొందరు ట్రైబ్యునల్‌కు వెళ్ళే ప్రయత్నాల్లోను ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై శాఖపరమైన విచారణలో కొన్ని అభియోగాలకు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ పరిస్థితుల నడుమ ఆయనను స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలిగించింది. ఈ బాధ్యతను స్టేట్ ఆడిట్ విభాగంలోని సంయుక్త సంచాలకురాలు విజయభారతీకి పూర్తి అదనపు బాధ్యతలపై అప్పగించాలని ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్‌ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ తన ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## ఓవర్ యాక్షన్ ఎందుకు జోగి?

## - అయ్యన్నపాత్రుడు ట్వీట్




**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓవర్ యాక్షన్ ఎందుకు జోకర్ జోగి? విషయం లేక ప్రజల గుండెల్లో గుండుసున్నాగా మిగిలింది జగన్... ప్రజల పక్షాన నిలబడి హీరో అయ్యింది లోకేష్.. అంటూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు మంగళవారం సాయంత్రం ట్వీట్ చేశారు. జగన్ టెన్త్ పేపర్లు కాపీ కొట్టి ఫెయిల్ అయ్యారని, లోకేష్ స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబిఏ చేశారన్నారు.. జగన్‌కి జైల్ మేట్స్ ఉంటే లోకేష్‌కు క్లాస్‌మేట్స్ ఉన్నారని తెలిపారు. లోకేష్ ది కాలేజ్ లైఫ్..జగన్‌ది జైల్ లైఫ్ అంటూ పేర్కొనాననరు. జోకర్ జోగి మా వాడు మంత్రిగా పనిచేసిన రెండున్నర ఏళ్లలో25వేల కి.మీ సిసి రోడ్డుతో పాటు అనేక కార్యక్రమాలుచేశారని, మీ వాడు ఏమి పీకాడో చెప్పే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు.. నీకో ఓపెన్ ఛాలెంజ్ టైం అండ్ డేట్ నువ్వు ఫిక్స్ చెయ్యి. ఎవరు హీరోనో, ఎవరు జీరోనో తేల్చుకుందాం.. 38 కేసులు, లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ గురించి గొప్పలు చెప్పటం మాని, దమ్ముంటే చంద్రబాబు ఒక్క రూపాయి అవినీతికి పాల్పడ్డారు అని ఆధారం చూపించు..అంటూ అయ్యన్నపాత్రుడు ట్వీట్ చేశారు. ఇపుడిది వైరల్ అవుతోంది.

# వ్యవసాయం పండగ చేసిన ఘనత సిఎం జగన్‌దే

## - మంత్రి మేరుగు నాగార్జున

**యర్రగొండపాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త**అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండగచేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి




మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైయస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకంలో భాగంగా వరుసగా ఐదో ఏడాది రెండో విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్న సందర్భంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్-బాబు జగ్జీవన్ రావ్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్‌కుమార్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంత్రి నాగార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న రైతులకు రూ122.03కోట్ల విలువైన బ్యాంకు చెక్కును వారు ఈ కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి సరికొత్త నిర్వచనం సృష్టించారని ఆయన అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా విత్తన సరఫరా నుంచి పంట విక్రయం వరకు క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రతి పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఏ సీజన్లోని పరిహారాన్ని ఆ సీజన్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నటు చెప్పారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలోనే డబ్బులు జమచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుదని, ఆందుకే వ్యవసాయరంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. సాగు చేసూ పంటల వివారాలను ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరికి రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. రైతులకు ఏ విధమైన సహాయం కావాలన్నా గ్రామస్థాయిలోనే రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం తీర్చుతున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట అధునిక దేవాలయాలుగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యా నించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్ళు పంపిణీ చేసారన్నారు.

## తిరుమల సమాచారం



## పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తాం

## - దాతలు 15 పరదాలు విరాళం

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో కార్తీకబ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలో పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు అంగరంగవైభవంగా, భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల ఆరంభానికి ముందు మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అమ్మవారి ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు. గడ్డక ర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అను మతించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, నాగసత్యం, సుబ్బరాజు , ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విజిఒ బాలిరెడ్డి, ఎఇఒ రమేష్ , పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, ఆలయ సూప రింటెండెంట్‌లు శ్రీవాణి, శేషగిరి, బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి, మణికంఠస్వామి తదితరులు పాల్గొన్నారు.

-15పరదాలు వితరణ: కార్తీకబ్రహ్మోత్సవాలకు ముందు మంగళవారం జరిగిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం పలువురు దాతలైన అమ్మవారి భక్తులు పరదాలను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలు, గుంటూరుకు చెందిన అరుణ్‌కుమార్ .పద్మావతి, తిరుచానూరుకు చెందిన పవిత్ర, రజిని 4పరదాలు విరాళంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

-రేపు అంకురార్పణ: పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం ఘట్టాలు నిర్వహిస్తారు.

## 17న నాగులచవితి

## - ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కార్తీకమాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గవరోజు నాగులచవితి వేడుకలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరించ నున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాధునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారు



రూపంగా నిలిచేప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలసి విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 17వతేదీ రాత్రి 7నుండి 9వరకు పెద్దశేషవాహనం సేవ జరగనుంది.

## రాష్ట్రంలో సంక్షేమపథకాలు ప్రజలందరికీ మేలుచేస్తున్నాయి

## -మంత్రి కారుమూరి




**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత నాలుగన్నరేళ్ళుగా సంక్షేమపథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని, దీనివల్ల అన్ని వర్గాల వారికి మేలుజరుగుతోందని రాష్ట్రపౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా అన్ని విధాలా ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతుందన్నారు. మళ్ళీ సిఎంగా జగన్ కావాలని ప్రజలు కోరు కుంటున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## ప్రాచీనమండపం కట్టడాలను ధ్వంసం చేయకండి

## - తిరుమలలో పార్వేటమండపాన్ని పరిశీలించిన బిజెపి నేతలు

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో రాజులు పరిపాలన చేసినపుడు పురాతనకట్టడాలు నిర్మించారని, అప్పట్లో సుమారు 500 సంవత్సరాలక్రిందట నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు ధ్వంసం చేసి ,పునర్నించడాన్ని తప్పుపడుతూ బిజెపి నాయకులు మండపం పరిశీలన చేశారు. ప్రాచీన కట్టడాన్ని కాపాడి భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విజయనగరసామ్రాజ్య రాజులు తిరుమలలో నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు విధ్వంసం చేసి కట్టడం బాధాకరమన్నారు. హిందూ ధార్మికక్షేత్రం తిరుమలలో పార్వేటమండపాన్ని ప్రాచీన కళాఖండాలను నిర్వీర్యం చేసి టిటిడి అధికారులు భారతదేశం పురాతన చరిత్రను కనుమరుగు చేశారన్నారు. అలాంటిది పార్వేటమండపాన్ని



తొలగించి మరొకటి కట్టడం చరిత్రను కనుమరుగు చేశారని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.14/2023-24/ఎ.ఇ/ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 28.10.2023
విజయనగరం జిల్లా నెల్లిమర్ల & పి.పి.రెగ మండల పరిధిలో గల 3 గ్రామములకు ఇంటింటి త్రాగునీటి సదుపాయం కల్పించు పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ.49.20 లక్షలు. టెండరు డాక్యుమెంట్ లభించు తేదీ: 07.11.2023, సా.5 గం. నుండి 13.11.2023 మ.3 గం.వరకు. వివరాలు: www.tender.apeprocurement.gov.in ఫోన్ : 9492747574.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు,గ్రా.నీ.స. & పారిశుద్ధ్య విభాగం, విజయనగరం.
DIPR.No. 11539/CL/Advt/1/1/2022-23 తేదీ: 07.11.2023

8-11Pg4 :Layout 1 1/1/02 6:13 AM Page 1



వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు,
ఆశ్చర్యపరిచేవాడు.

- డేవిడ్ మెకాల్నే

# ఎవరి గోలలో వారు..

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరొకపక్క అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు అతలాకుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఉన్న చట్టాలను కూడా అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడం, పాలకులు చేస్తున్న ప్రగల్భాలను చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో ఏ పార్టీఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు.కానీ నల్లబజారు వ్యాపారులకు మాత్రం రానురాను భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కొందరు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే సర్దుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు. అక్రమ వ్యాపారులపై మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ వ్యాపారాన్నే తీసుకున్నా,గ్యాస్ ఏజెన్సీలు తీసుకున్నా కాంట్రాక్టు వ్యాపారాలు పరిశీలించిన ఏయే నాయకులకు చెందినవో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. లాభసాటిగా ఉండే అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్లకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందడానికి రాజకీయమే కారణమని చెప్పొచ్చు. ఎందరో రాజకీయ నాయకులు విద్యావ్యాపారంలో కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.ఒకవేళ ఎవరైనా తనిఖీల పేరుతో హడావుడి చేస్తే వారికి శంకరగిరి మాన్యాలు తప్పవనే భయాందోళనలు నెలకొన్నాయి. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరోమాటలో చెప్పాలంటే దుర్భిని పెట్టి వెతికినా అలాంటి వారు దొరకకపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ప్రతి ఎన్నికలకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగుడో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదారువందల కోట్లరూపాయలకుపైగా వెచ్చించారంటే ఎన్నికల వ్యయం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోలీసుల తనిఖీల్లో 130కోట్లు పట్టుబడితే ఈసారి ఇప్పటికే 400 కోట్ల రూపాయలకుపైగా పెరిగిపోయింది. సరఫరా, పంపిణీ అవుతున్న డబ్బులో ఐదుశాతం కూడా పట్టుబడి ఉండదని అధికారవర్గాలే అభిప్రాయపడుతున్నాయి. ఈఎన్నికల వ్యయం కోసం చందాల రూపంలో కొందరు వ్యాపారులు, నిధులు అందించడంతో ఇద్దరి మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి.ఇలా ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆతర్వాత అవి రాబట్టుకోవడంకోసం ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటిగా మారిపోయింది. చివరికి ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా ఈఅక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి నిత్యావసర సరుకుల ధరలను సైతం సామాన్యులు అందుకోలేనంతగా పెంచుతున్నాయి. పప్పుబెల్లాలే కాదు నిత్యం అవసరమయ్యే బియ్యం, నూనె, పాలు లాంటి నిత్యావసర వస్తువులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. బియ్యం ధర గతంలో ముప్ఫై రూపాయల నుండి ఏకంగా అరవై రూపాయల వరకు చేరుకున్నది. నూనెల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈసారి చింతపండు అందకుండాపోతున్నది. నలభై, యాభై రూపాయలు ఉండే చింతపండు ఇప్పుడు ఏకంగా రూ.150 నుంచి రూ.200లకు చేరుకున్నది. కూరగాయల ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఎప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో తెలియని గందరగోళ పరిస్థితి. వీటిని అదుపు చేయాల్సిన అధికారులు ఎవరో? ఎక్కడ ఉంటారో? అసలు ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పిప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఈ ధరలను అదుపు చేయకపోతే ఏమనుకోవాలి?అలాగే ప్రజాసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణా తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మేధావి తాను పొందిన వాటికన్నా
ఎక్కువ అవకాశాలు కల్పిస్తాడు.



ఫ్రాన్సిస్ బేకన్

## ప్రజావాక్కు



### పాత పెన్షన్‌పై వ్యాఖ్యలు సరికాదు

ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం అమలుచేస్తేదేశ ఆర్థికవ్యవస్థ నాశనం అవుతుందని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ వ్యాఖ్యలు సమంజసం కాదు. దేశంలో ఉన్న ఉద్యోగులందరూ సంఘటితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని పోరాటం చేస్తుంటే ఒక ఉద్యోగిగా, రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ జయప్రకాశ్ మద్దతు ఇవ్వాల్సిందిపోయి ఇలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ దాదాపు 35 సంవత్సరాలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగులకు పెన్షన్ తీసేసి ఐదు సంవత్సరాలు పదవిలో ఉండే ఎంపి, ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వడం సమంజసంకాదు.ఓపిఎస్ పునరుద్ధరిస్తే దేశం దివాలా తీస్తుందంటూ జేపి వ్యాఖ్యలు చేయడం, ఉద్యోగులకు అన్యాయం చేసేలా మాట్లాడడం తగదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### పాడిపరిశ్రమను ఆదుకోవాలి

గ్రామాలలో చాలా మంది గేదెల ద్వారా పాలు ఉత్పత్తి చేసి జీవనం గడిపేవారు. అయితే కాలక్రమంలో తమ పిల్లల చదువులు,తమ పిల్లల ఉద్యోగాలనిమిత్తం చాలా మంది పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారు.ఈ కారణంగా పాలు ఉత్పత్తి చేసే వారు బాగా తగ్గిపోతున్నారు.పాడిపరిశ్రమ అనేది తగ్గిపోతుండడం బాధాకరం.గతంలో ప్రభుత్వాలు పాడిపరిశ్రమకు సముచిత స్థానం ఇచ్చి, తగురీతిలో ప్రోత్సాహం ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి ప్రోత్సాహం పాడి పరిశ్రమకు ఇవ్వాలి. ప్రభుత్వం పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనాధారం సాగించే వారికి బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రాంతీయ భాషల్లో బోధన మేలు!

మనదేశంలో ఇటీవల ఇంగ్లీషు మీడియం చదువులకు గిరాకీ ఎక్కువైంది.కాని ఇంగ్లీషు మీడియం వలన విద్యార్థులకు ఏమి ఒరుగదు. విషయ పరిజ్ఞానం పెరగదు. అదే తెలుగు మీడియంలో అయితే విషయాలు విద్యార్థిని విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతాయి. అందువలన ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన చేయాలి. విదేశీ చదువులు, ఉద్యోగాల మోజుతో విద్యార్థినీవిద్యార్థులు ఇంగ్లీషు చదువులకు ఎగపడుతున్నారు. ఇది మంచిది కాదు. కావునా ప్రభుత్వాలు ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనకే ప్రాధాన్యత ఇవ్వాలి.

- సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### అభ్యర్థుల గుండెల్లో టెన్షన్

రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో వివిధరాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం గాడ్‌ఫాదర్ల చుట్టూ తిరగడం, తిరిగి తిరిగి టికెట్లు సంపాదించుకోవడం ఒక ఎత్తు అయితే అలిగిన వారిని బుజ్జగించడం, జంపుజిలానీలకు అడ్డుకట్ట వేయడం, ఆలనా పాలన,ఆర్థిక సామాజిక రాజకీయ హామీలతో అలక విరమింపచేయడంజరుగుతుంది. దాదాపు ఒక నెలరోజులు గడువు ఉన్న సమయంలో ఓట్లను రాబట్టడంకోసం శ్రమించడం ప్రతి ఓటర్‌ను కలవడం, ఎన్నికల వరకు రాజకీయ ఎత్తుగడలు వేయడం, డిసెంబర్ 3న ఫలితాల కోసం వేచి చూడడం అనేది అభ్యర్థుల గుండెల్లో అనుక్షణం ఆలోచనలు, ఆశయాలు అమలు విధానం గురించి ఎప్పటికప్పుడు కార్యకర్తలతో కలిసి సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఐదు సంవత్సరాల్లో హాయిగా ఉన్న నాయకులు ఎలక్షన్ టైం దగ్గర పడుతుండడంతో తినడానికి కూడా తీరిక లేకుండా బిజిబిజీగా ఉన్నారు. ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే 119నియోజకవర్గాల్లో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలి

ఎన్నికలు రాగానే రాజకీయ పార్టీలకి ప్రజలపట్ల ఎనలేని ప్రేమాభిమానాలు పుట్టుకొస్తాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ,ఉద్యోగాల నోటిఫికేషన్లు, వగైరా అభివృద్ధి పనులు గుర్తుకొస్తాయి. ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు?ఉద్యోగాలు అనేవి లేవు. ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తేనే మనీ సర్క్యులేషన్ సాగుతుంది. ప్రైవేట్ సంస్థల వల్ల మనీ సర్క్యులేషన్ చాలా తక్కువ. కనుక కనీసం పది శాతం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే కొనుగోలు శక్తి పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టాలి.

-కె.స్వామి, దొండపర్తి, విశాఖపట్నం

### దర్జీ కులస్తులకు చేయూతనివ్వాలి

రెడీమేడ్ దుస్తుల్లో కంపెనీ కుట్టిన దుస్తులు మానవ శరీరాకృతి అనుసరించి కొలతలు లేకపోవడం, నాసిరకం వస్త్రాలతో డ్రస్సులు ఉండడం వలన త్వరగా బట్టలు చినిగిపోవడం జరుగుతుంది.కుట్టుయంత్రాలపై పనిచేసేవారు తగ్గిపోవడం,కుట్టుకూలీ రేట్లుపెరగడంవలన ప్రజలరెడీమేడ్ దుస్తులకు మొగ్గుచూపడం జరుగుతుంది. కావున ప్రభుత్వం దర్జీ కులవృత్తిని ఆదరించి ఆర్థికసాయం అందించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఐరాస సంస్కరణలతోనే ప్రపంచ శాంతి

**గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నదిస్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజా స్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.**

ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో శాంతి, దేశాల భద్రత కాపాడేందుకు మారణకాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్యసమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ నివారణలో భాగంగా గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలను భద్రతా మండలిలో అమెరికా అడ్డుకుంది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందని, అందువలన అది చేస్తున్న దాడులు సమర్థనీయమే అంటూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని చైనా,రష్యా వీటో చేశాయి. దాడులను నిరసిస్తూ మెజారిటీ ఆమోదించిన ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానం దేనికి కొరగాకుండాపోయింది. 1948లో ఐరాస చరిత్రలో ఐరాస సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందుకు ఒక్కటంటే ఒక్కటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇదే సందర్భంలో శాంతి పరిరక్షక దళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసిన దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరిచిపోదు. ఉద్రిక్తతలు తలెత్తిన ప్రాంతాల్లో శాంతిపరిరక్షక దళాల ఏర్పాటును విజయంగా కొందరు వర్ణిస్తారు. అంతిమంగా సాధించింది ఏమిటన్నదే గీటురాయి. ఇప్పటివరకు గడిచిన ఏడున్నర దశాబ్దాల్లో వివిధ ప్రాంతాలు,దేశాల్లో ఇరవై లక్షల మంది శాంతి దళాలను ఏర్పాటు చేశారు. వివిధ దేశాల్లో జరిగిన దాడులు, ప్రతిదాడుల ఉదంతాల్లో 4,200 మందికి పైగా ఈ దళాల్లోని సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ అరబ్ కాల్పుల విరమణ ఒప్పందాల అమలును పరిరక్షించేందుకు 1948లో భద్రతా మండలి అక్కడికి శాంతి పరిరక్షక దళాలను పంపాలని నిర్ణయించింది. అవి చేసిందేమీ లేకపోగా తరువాత దురహంకారులు ఇరుగు పొరుగు దేశాల మీద, పాలస్తీనా ప్రాంతాల మీద దాడులుచేసి వాటిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు. సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్లప్పగించి చూడటం తప్ప ఐరాస చేసిందేమీ లేదు. ప్రచ్ఛన్న యుద్ధం వలన ప్రపంచంలో శాంతి కొరవడిందని అనేక మంది చెబుతారు. దానికి సోవియెట్ యూనియన్ అని కూడా నిందించే వారు లేకపోలేదు. దాన్ని 1990 దశకంలో విచ్ఛిన్నం చేశారు. అప్పటికి వివిధ ప్రాంతాల్లో పదకొండు వేలమంది శాంతి పరిరక్షణ దళాలు ఉన్నాయి. పదహారు చోట్ల 2014 నాటికి లక్షా 30వేలకు పెరిగారు. దీనికి అమెరికా దాని మిత్రదేశాలే కారణం. ఆఫ్రికా, ఆసియా,ఐరోపా, మధ్యప్రాచ్య ప్రాంతంలో పన్నెండు సమస్యాత్మక ప్రాంతాల్లో 87వేల మంది పనిచేస్తున్నారు. ఘోరమైన వైఫల్యాలుగా చెప్పుకోవాల్సివస్తే 1994లో ఆఫ్రికా దేశమైన ర్వాండాలో టుట్సీ హుటు తెగలమధ్య తలెత్తిన హింసాకాండను నివారించుటలో చేతులెత్తేసింది. ఫలితంగా ఎనిమిది లక్షలమంది ప్రాణాలు పోయాయి. ఐరోపాలో 1995లో జరిగిన బోస్నియా దాడుల్లో ఎనిమిదివేల మంది ముస్లింలను చంపివేసినా చేసిందేమీ లేదు. 1950 దశకంలో ఉత్తర కొరియా మీద జరిపిన దాడుల్లో పదిహేను లక్షల మందికిపైగా మరణించగా ప్రతిదాడుల్లో దాదాపు పది లక్షల మంది దక్షిణ కొరియన్లు చనిపోయారు. దీనికి ఐరాస చేసిన నిర్ణయమే కారణం. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చైనాకు బదులు కొద్ది మంది తిరుగుబాటుదారుల్లో తైవాన్‌లో తిష్టవేసిన ప్రభుత్వానికి బదులు ప్రధాన భూభాగంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్నే గుర్తించాలని కోరుతూ సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతా మండలి తిరస్కరించింది. దాంతో తాము 1950 జనవరి 13 నుంచి ఐరాసను బహిష్కరిస్తున్నట్లు సోవియట్ ప్రకటించింది. సరిగ్గా ఆ సమయంలో ఉత్తర కొరియా దురాక్రమణకు పాల్పడిందనే సాకుతో అమెరికా, దాని మిత్రదేశాలు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందడంతో ఉత్తర కొరియా మీద దాడి జరిగింది. దాంతో సోవియెట్ చైనా రెండూ ఉత్తర కొరియా రక్షణకు రంగంలోకి దిగాయి.1953 కాల్పుల విమరణ ఒప్పందం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు అదే కొనసాగుతోంది తప్ప సాంకేతికంగా యుద్ధ విరమణ జరగలేదు. ఉభయ కొరియాల విలీనానికి ఇంకా తగిన తరుణం రాలేదనే పేరుతో అమెరికా ఇతర దేశాలు అడ్డుపడుతున్నాయి. చైనాలో తైవాన్ ఒక



రాష్ట్రం తప్ప దేశం కాదంటూ ఐరాస గుర్తించి అంతకుముందు దానికి ఉన్న గుర్తింపును రద్దు చేసి కమ్యూనిస్టు చైనాను గుర్తించి నాలుగు దశాబ్దాలు దాటినా తైవాన్ విలీనం బలవంతంగా జరగకూడదు అంటూ దానికి అడ్డుపడుతున్నారు. ఒక దేశంగా పరిగణించి ఆయుధాలు పెద్దఎత్తున అందచేస్తూ చైనా మీద తిరుగుబాటుకు మద్దతు ఇస్తున్నారు. ఇలా తాను చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు తరువాత తానే వెనక్కు తగ్గడం లేదా అసమర్థంగా ఉండటం, ఇతర అనేక అంశాల పరిష్కారంలో ఐరాస విఫలమైంది.వర్తమాన అంశం పాలస్తీనాలో జరుగుతున్నది కూడా అదే. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడ్డుకొనేవారే లేరా అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతిరోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికీ వీటోచేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది. ఒక నిర్వాసిత శిబిరం, ఒక ఆస్పత్రి అనిలేదు. జనం ఎక్కడ ఉంటే అక్కడ బాంబులు వేస్తూ మారణకాండ సాగిస్తున్నది. దానికి అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొని సాయం చేస్తున్నది. గాజా ప్రాంతం మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ మిలిటరీకి అవసరమైన సమాచారం అందించేందుకు గాజా ప్రాంతం మీద మానవరహిత డ్రోన్లను అమెరికా ఎగురవేస్తున్నది. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారి కోసమే అలా చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ నిర్ధారించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పనిచేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందలమందిని హతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు. బందీల ప్రాణాలెంత విలువైనవో పాలస్తీనా అమాయక పౌరుల ప్రాణాలు కూడా అంతే విలువైనవి కాదా! డ్రోన్లతో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది తప్ప మెరుగుపడుతుందా? ఐరాస చేసిన తర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత ప్రతి ఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు శాంతి నెలకొనేందుకు, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ పాలస్తీనాకుమద్దతుగా ప్రవేశపెట్టిన 42తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇప్పటివరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తంవీటోలే 83కాగా సగానికిపైగా ఇజ్రాయెల్‌ను కాపాడేందుకు ప్రయోగించిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. దురహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబనాన్‌పైదాడి, సిరియా గోలనగుట్టలను ఆక్రమించుకోవడంతోసహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికాఅడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జెరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాసచేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అనిఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దానిభవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది.1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్‌కు కాపుకాసేందుకే. పాలస్తీనా ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ. ఉగ్రవాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపుబొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు.గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121దేశాలు అనుకూలంగా,14వ్యతిరేకంగా ఓటుచేయగా మనతోసహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి.ఇప్పుడు మెజారిటీ దేశాలు అన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డుకొనేందుకు వీటోను ఆయుధంగా చేసుకుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పనప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.●

# ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ బ్యాంకుల పాత్ర

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. నష్టాలను అధిగమించి ఆర్థిక వృద్ధి సాధించినప్పటికీ ప్రభుత్వరంగ బ్యాంకులను ఒక పథకం ప్రకారం విధ్వంసం చేసి కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు, ధారాదత్తం చేసేందుకు గత పదేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు జరిగాయి. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు సమిష్టి కృషిలో శ్రమించడంతో కొన్ని బ్యాంకులు ఆర్థిక వృద్ధి నమోదు చేసుకొని దేశ అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు 2014 అధికారాన్ని తొలి కైవసం చేసుకున్న నాటినుంచి ప్రభుత్వ బ్యాంకులను ప్రమాదంలో నెట్టివేశాయి. 2019 మే రెండవసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నతర్వాత బ్యాంకింగ్ రంగంపై కన్నేసింది. ప్రైవేటీకరణ యత్నాలు ప్రారంభించిన క్రమంలో ప్రజల నుంచి నిరసన వెల్లువకావడంతో ఉద్దేశపూర్వకంగా పలు బ్యాంకులను కీలక బ్యాంకుల్లో విలీనం చేసినప్పటికీ ఆర్థిక ప్రగతిని బ్యాంకులు సాధించడం విశేషం. ఎస్.బి.ఐలో ఎస్‌బిహెచ్‌ను ఇండియన్ బ్యాంకులో అలహాబాద్ బ్యాంకును, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును, ఇలా బ్యాంకులను విలీనం చేసినప్పటికీ ఏనాడు కూడా ప్రభుత్వ బ్యాంకింగ్‌రంగం ఒడిదొడుకులు ఎదుర్కోకుండా ఆర్థిక వృద్ధిని సాధించడంతోపాటు, నిరకలాభాలను ఆర్జించాయి. 2020-2021, 2021-2022, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక ఫలితాలను విశ్లేషిస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు, బరోడా బ్యాంక్ ఇలా కొన్ని బ్యాంకులు 40 నుంచి 43 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకున్నాయి. బ్యాంకింగ్ రంగాన్ని పాలకులు దెబ్బతీయాలని చూసినప్పటికీ గడిచిన నాలుగు, ఐదేళ్ల కాలంలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఆర్థిక ఫలితాలను గమనిస్తే అనూహ్య లాభాలు నికరలాభాలు ఆర్జించాయి. 2021-22, 2022-23 వార్షిక సంవత్సరాలు 40 శాతంపైగా వృద్ధిని నమోదు చేసుకున్నాయి. ఆయా సంవత్సరాలకు భిన్నంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రెండవ త్రైమాసికంలో 43 శాతం నికరలాభాలను ఆయా బ్యాంకులు ఆర్జించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు 2023-24 రెండవ త్రైమాసికంలో 1,757 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2021-22 రెండవ త్రైమాసికానికి పోల్చి చూస్తే 4 నుంచి ఐదు శాతం అధికం. గత సంవత్సరం రెండవ త్రైమాసికంలో 41.2 శాతం కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయం గత యేడాదికి పోల్చిచూస్తే 26వేల కోట్ల రూపాయల లాభాలను సాధించింది. ఇండియన్ బ్యాంకులో అలహాబాద్‌ను విలీనం చేసిన తరువాత గణనీయంగా 2023-24 రెండవ క్వాటర్‌లో 1900 కోట్ల రూపాయలు లాభాలు సాధించి 62 శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ ఆదాయం ఎప్పుడూ లేని విధంగా 2023-24లో పది వేల కోట్ల నుంచి 13వేల కోట్ల రూపాయలకుపైగా లాభాలు సాధించింది. కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును విలీనం చేసిన అనంతరం 2వ క్వాటర్ ముగిసే నాటికి 1600 కోట్ల రూపాయలకుపైగా లాభాలు నమోదు చేసుకుంది. ఇలా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభాలు ఆర్జించి దినదినం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంటే పాలకులు నిర్వీర్యం చేసి ప్రైవేట్‌పరం ప్రయత్నాలు ఆరంభించాయి. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ బ్యాంకులంటనే జాతి సంపదగా గుర్తించాలి. ●

# ప్రపంచ బ్యాంకు చైనాకి పోటీదారు అవుతుందా?

బి. లలితానంద ప్రసాద్

గత సంవత్సర కాలంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ 79 సంవత్సరాలుగా తమ నేతృత్వంలోని ప్రపంచ బ్యాంకుకు కొత్త ఊపిరిలు ఊదాలని, నూతన జవసత్వాలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేదరిక నిర్మూలనకు, కొవిడ్ మహమ్మారి నుండి కోలుకునేందుకు లాంటి వాటితోపాటు వాతావరణ మార్పులు అరికట్టే పర్యావరణ పరిరక్షణ లాంటి సత్సంకల్పం కొరకు వీటన్నింటితోపాటు మారుతున్న ప్రపంచ పరిణామాలలో చైనా కన్నా తన ఆధిక్యతను చాటుకునేందుకు అనేది సుస్పష్టం. అయితే దక్షిణ ప్రపంచం (గ్లోబల్ సౌత్) ఇదే రీతిలో సమకాలీన పరిణామాల్ని పరిగణించడం లేదనేది వాస్తవం. ఇది గత సంవత్సరం ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించలేకపోవడం, రష్యాపై రుద్దిన ఆంక్షలను బలపరచకపోవడం దీన్ని రుజువు పరుస్తున్నాయి. ఇదే సమయంలో ఈ దాడి లేక చొరబాటు సందర్భంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలన్నీ ఐక్యతారాగం ఆలపించడం ప్రదర్శితమైంది. వారి అందరి తీవ్ర అసంతృప్తికి అసలు కారణం దక్షిణ ప్రపంచం అంతటిమద్దతు వారికి లభించడం లేదనేది. ఈ మద్దతు కొరతకు కారణాలు అనేకం. అందుకు వారిలో కొందరికి గల చారిత్రక సంబంధాలు ఒకటి ముఖ్య కారణం. కొన్ని దేశాల విషయంలో వారికి పశ్చిమ దేశాలపట్ల దీర్ఘకాల నిరాశ, నిస్పృహ చెప్పుకోదగినవి. వారి దృష్టిలో సొంత సమస్యలు అభివృద్ధి కన్నా ఉక్రెయిన్ వారికి ప్రాధాన్యత గలదిగా అవతరించడం, ఆవిర్భవించడం మరొకటి. కొందరికి అయితే సైనిక,జాతీయ భద్రత నియంత్రణ సైతం డాలర్‌తో, అంతర్జాతీయ నిబంధనలతో ముడిపెట్టడంపై తీవ్ర తిరస్కరణ పాలవుతుంది అగ్రరాజ్యం. అంతిమంగా ద్రవ్యమారక చెల్లుబాటు, సర్దుబాట్లు అన్ని విధాల అన్ని స్థాయిల్లో పరస్పర సంబంధాలను పలురీతుల్లో ప్రభావితం గావిస్తాయి. గత దశాబ్దంలో చైనా ప్రపంచ బ్యాంకు కన్నా మిన్నగా సమకూర్చగలిగింది. ఈ అసమానతను సరిదిద్దుటకు యెల్లెన్ లక్ష్యం ఆయన మాటల్లో ఈ దేశాలు కచ్చితంగా సంపన్నదేశాలు తమ దృష్టిని వారిపై కేంద్రీకరించేలా చేశాయి. ప్రపంచ బ్యాంకు వాటాదారులలో అత్యధిక శాతం గల అమెరికా రుణ సామర్థ్య పెంపును రాబోవు దశాబ్దంలో 50 బిలియన్ డాలర్లకు పెంచేలా సమ్మతి తెలిపింది. బ్యాంకు వార్షిక సమావేశం అక్టోబరు నెలలో మొరాకోలో జరిగింది. ఈ సమావేశంలో మరొక 100 బిలియన్ డాలర్లు అదనంగా సమకూర్చేందుకు చర్చలు జరిపారు. ఈ జూన్ నాటికి బ్యాంకు దాని అనుబంధ సంస్థలకు 460 బిలియన్ డాలర్లు రాబట్టవలసిన రుణాలు ఉన్నాయి. ఈ ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి 1944లో బ్రెట్టన్వుడ్స్ నెలకొల్పారు. ఐఎమ్ఎఫ్ తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణాలు ఇస్తుంది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక అభివృద్ధిని వేగవంతం




చేయడం కోసం దీర్ఘకాల రుణాలు అందిస్తుంది. 1970-80లలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు పశ్చిమ దేశాలరుణాల బారిన పడ్డాయి. అవి పునర్వ్యవస్థీకరణతో ముగిశాయి. 1996లో ఈ రెండు సంస్థలు పేదదేశాలలో రుణభారాన్ని సంపూర్ణ రద్దుగావించుటకు చొరవ తీసుకున్నాయి. అనంతరం ఆర్థికసాయం అంతా గ్రాంట్స్ రూపంలోనూ, రాయితీల రుణాల రూపంలోనూ కొనసాగాయి.ఇవి సాపేక్షకంగా తిరిగి సులభ చెల్లింపుల షరతులకు అనుగుణంగా కలవు. ఎంతో నైపుణ్యంతో ఎన్నెన్ని కల్లబొల్లి మాటలతో నగిషీగా చెప్పినప్పటికీ షరతులు పాటించి తీరవలసిందే. ఎంతో మృదువుగా పరస్పర ప్రయోజనాలకు అవి ఎల్లప్పుడూ ఏకపక్షం అనేది అక్షరాల జగమెరిగిన సత్యం.అయితే ప్రపంచ బ్యాంకుకు పేద దేశాల్లో వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పరచ దానికి అవసరమైన విధాన నిబద్ధతగాని, బ్యాలెన్స్ షీట్ సామర్థ్యం గాని సానుకూలంగా లేవు. బ్రాడ్ సెట్సర్ అంతర్జాతీయ ద్రవ్యనిపుణులు, విదేశీ సంబంధాల కౌన్సిల్ సమావేశంలో ఆయా పేద దేశాలలో పాతకాలపు హైవేస్ ఏర్పాటు స్థానంలో వైద్యరంగ బలోపేతానికి, బలహీన వర్గాల సమతుల్య అభివృద్ధికి తమ వ్యూహాలలో ప్రాధాన్యతనిచ్చి నిధులు సమకూర్చాలని సంకల్పించింది. అనేక బడుగు దేశాలలో అవసరాలు ఎవరికోసం ఆగవు. ఆశించిన వారి నుండి అవసరానికి కావలసినవి అందనప్పుడు అక్కడ సంక్షోభంతోపాటు శూన్యం ఏర్పడుతుంది. అటువంటి ఆందోళనకర శున్యాన్ని నింపడానికి చైనా సరైనసమయంలో చొరవ తీసుకుంది. సెట్సర్ లెక్కల ప్రకారం 2011 నుండి 2019 మధ్య ప్రపంచ బ్యాంకు, ఇతర బహుళ బ్యాంకులు స్వల్ప,మధ్య ఆదాయ దేశాలకు అందించినది 241 బిలియన్ డాలర్లు. ఇదే కాలంలో చైనా బ్యాంకులు ఇతర దేశాలకు ఇచ్చింది 473 బిలియన్ల డాలర్లు. రెండింటి మధ్య దాదాపు రెట్టింపు వ్యత్యాసం తెలుపుతుంది ఏమి జరిగింది అనేది. మారుతున్న పరిస్థితుల్లో ఎవరి పాత్ర ఏమిటి అనేది కూడా. ప్రపంచ బ్యాంకు వారి ప్రాంతీయ సహ సంస్థలకు భిన్నంగా చైనా బ్యాంకులో రుణసదుపాయాలన్నీ, వాణిజ్యపరమైనవి. అవి సహజసంగానే చైనా సంస్థల ప్రయోజనాలు కాపాడేవి. అంతేగాక వారు పశ్చిమ దేశాలలో వారిలా అవినీతి,మానవహక్కులు, పర్యావరణ ప్రభావాలు లాంటి ఇబ్బందికర ప్రశ్నలు అడగరు. అయితే పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. బహుళపక్ష రుణదాతలు కొవిడ్‌కాలంలో తమకార్యకలాపాలను ముమ్మరంచేశారు. సెట్సెర్స్ డేటాప్రకారం చైనా బ్యాంకులు ఇదే సమయంలో పాత రుణాలు తిరిగి రానందున వెనక్కు తగ్గాయి. కొన్ని పేద దేశాల రుణాల పునఃసమీక్ష ప్రయత్నాలు చైనా బ్యాంకుల తిరస్కరణ కారణంగా ఫలించలేదు. ఈ రెండింట్లో ఎవరైనా రుణదాతలు రుణదాతలే. వారిదే ఎల్లప్పుడూ పైచేయి. రుణగ్రహీతలు గ్రహీతలే. ఎన్నెన్ని రూపాల్లో ఎన్నెన్ని విధాల చెప్పినా వారు ఎల్లప్పుడూ పరాధీనులే. ఎన్నెన్ని వ్యూహాలతో బడుగు బలహీన దేశాల ఉద్ధరణ పేరుతో వారి వారి పబ్బం ఎంతగా గడుపుకున్నారు అనుటకు గత చరిత్ర అంతా సాక్ష్యం.ఈ గత,ప్రస్తుత అనేక చేదు అనుభవాలుఅన్నింటిని పేద దేశాల వారందరూ తప్పక పరిగణ నలోకి తీసుకోవాలి.అంత సులభతరం కాకపోయినా పరాధీనత నుండి తప్పించుకునేందుకు లేక విముక్తి పొందేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలి.●

08-11Pg5:Layout 1 1/1/02 5:56 AM Page 1



# ఇజ్రాయెల్ దళాల ముట్టడిలో ఉత్తర గాజా



**మిగిలిన ప్రాంతంతో తెగిన సంబంధాలు**

**భూతల దాడుల విస్తరణకు సైన్యం సిద్ధం**

**పోరాటానికి హమాస్ సమాయత్తం**

**భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం**

**10వేలు దాటిన మృతుల సంఖ్య**

**డెయిర్ అల్-బలా, నవంబరు 7:** ఇజ్రాయెల్ దళాలు సోమవారం ఉదయం గాజా నగరాన్ని ముట్టడించాయి. ఉత్తర గాజాతో మిగిలిన ప్రాంతానికి సంబంధాలను తెంచేశాయి. హమాస్ ఉగ్రవాదులు ఉధికంగా ఉండే ఈ ప్రాంతంపై పూర్తిస్థాయి భూతల దాడికి అవి సిద్ధమవుతున్నాయి. మంగళవారం నుంచి దాడులను విస్తృతం చేసే అవకాశం ఉండి. అటు హమాస్ మిలిటెంట్లు పోరాటానికి సిద్ధంగానే ఉన్నారు. దీనితో వీధి వీధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల ప్రాణనష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తం వ్యక్తమవుతోంది. ఆదివారం రాత్రి గాజా మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ స్తంభించిపోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. 'గాజా నగరాన్ని మేం చుట్టుముట్టాం. ఉత్తర గాజా దక్షిణ గాజాగా విభవించాం. ఈ యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశజ మేం మరింత కీలకంగా దాడులు చేయబోతున్నాం' అని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మీడియాకు మీడియాకు వెల్లడించారు. భూతల దాడి మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా 30 మంది సైనికులు మరణించారని తెలిపారు. సోమవారం 450 లక్ష్యాలపై వైమానిక దాడులు చేశామని వెల్లడించారు. దాడుల్లో సీనియర్ హమాస్‌మిలిటెంట్ జమాల్ మూసా చనిపోయాడని తెలిపారు. ఇటు ఇజ్రాయెల్‌పైకి ఇంకా హమాస్‌రాకెట్లను ప్రయోగిస్తూనే ఉంది. ఇప్పటికే సరిహద్దులోని వేలమంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. యుద్ధం కారణంగా ఇప్పటిదాకా గాజాలో మరణించిన వారి సంఖ్య 10 వేలను దాటింది. తూర్పు జెరూసలెంలో ఇద్దరు ఇజ్రాయెల్ పారామిలిటరీ సరిహద్దు పోలీసులను పాలస్తీనా వ్యక్తి కాల్చిచంపాడు. అంతకుముందు వారిద్దరినీ ఈడ్చుకుంటూ వెళ్లాడు. జోర్డాన్ సైనిక కార్గో విమానం ఒకటి సోమవారం గాజా ఉత్తర ప్రాంతంలోని అబ్దుల్లా ఆస్పత్రి సమీపంలో వైద్య సామాగ్రి విడిచి వెళ్లింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమయ్యాక ఇలా జారవిడవడం ఇదే ప్రథమం. ఉత్తర గాజాలో రెండు రోజుల్లో ఏడు నీటిసరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. అత్యంత శక్తిమంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమాసియాలో అమెరికా మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. పాలస్తీనాకు మద్దతుగా తుర్కియేలోని అంకారాలో చేపట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా నిరసనకారులు, అమెరికా సైనిక బలగాలు ఎయిర్‌బేస్‌కి దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు జంట ఫిరంగులను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. రెచ్చిపోయిన నిరసనకారులు పోలీసులపైకి కుర్చీలు, రాళ్లు విసిరారు. పరిస్థితి మరింత దిగజారడంతో పోలీసులు బాష్పబాయువును ప్రయోగించారు.

## యుద్ధానికి స్వల్ప విరామాలపై పరిశీలన

## ఇజ్రాయెల్ కాస్త తగ్గుతోందా?

**జెరూసలేం, నవంబరు 7:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ మొదలై నెలరోజులు పూర్తయింది. కానీ ఇంతవరకు బందీలు విడుదల కాలేదు. గాజాపై భీకర దాడులు ఆగలేదు. ఈ తరుణంలో దాడులకు స్వల్ప విరామాలు ఇచ్చే విషయాన్ని ఇజ్రాయెల్ పరిశీలిస్తోంది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు గాజాపై తమ దాడులు ఆపమన్న ఇజ్రాయెల్.. భీకర ఘర్షణలకు ప్రదేశాల వారీగా స్వల్ప సడలింపులు ఇచ్చేందుకు మాత్రం ముందుకు వచ్చింది. మానవతా సాయం, బందీల విడుదల కోసం గాజాలో వ్యూహాత్మక విరామాలను వెల్లడించింది. 'మానవతా సాయాన్ని సులభతరం చేయడానికి, బందీలను విడిపించేందుకు వ్యూహాత్మక స్వల్ప విరామాలను మా దేశం పరిశీలిస్తోంది' అని తెలిపారు. అమెరికా శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ కూడా ఈ విరామాల గురించి ప్రస్తావించారు. ఈ యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహు మధ్య జరుగుతున్న చర్చల గురించి వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి వస్తున్నప్పటికీ, కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంటోంది. యుద్ధం తర్వాత సుదీర్ఘ కాలం గాజా భద్రతను తాము చూడాల్సి వస్తుందని భావిస్తున్నట్లు నెతన్యాహు అభిప్రాయం వ్యక్తం చేశారు.

గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడుల్ని విస్తరిస్తోంది. హమాస్ ఉగ్రవాదులు అధికంగా ఉండే ఉత్తరగాజాలో పూర్తి స్థాయి భూతల దాడికి సిద్ధమవుతోంది. అటు హమాస్ కూడా పోరాటానికి సిద్ధంగానే ఉంది. దీంతో వీధివిధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల భారీగా ప్రాణ నష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోడీ, ఇన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్ చర్యలకు ముగింపు పలకడానికి భారత్ తన శక్తిని ఉపయోగించాలని రైసీ కోరారు. ఇజ్రాయెల్, పాలస్తీనా విషయంలో ఎంతోకాలంగా అనుసరిస్తున్న విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మోడీ ఆయనకు గుర్తు చేశారు.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

# జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత



**టెహ్రాన్,నవంబర్7 :** నోబెల్ శాంతి బహుమతి విజేత నార్గిస్ మొహమ్మది సోమవారం జైల్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఇరాన్‌లో మహిళల హక్కుల కోసం పోరాతున్న ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆనుఆస్పత్రికి తీసుకెళ్లేందుకు జైలు అధికారులు నిరాకరించడంతోనే అధికారుల చర్యను నిరసిస్తూ ఆమె ఈ దీక్షను ప్రారంభించారు. నార్గిస్‌మొహమ్మది ఇరాన్ సంప్రదాయాలకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. న్యాయపోరాటం చేస్తున్న ఆమెను అరెస్టు చేసి జైలు శిక్ష విధించారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న నార్గిస్ తనను ఆస్పత్రికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. మహిళలు హిజాబ్ ధరించడం ఇరాన్ సంప్రదాయం దీనిని వ్యతిరేకించే ఆమెకు హిజాబ్ ధరించి ఆస్పత్రికి వెళ్లాలని జైలు అధికారులు షరతు విధించారు. దీనికి ఆమె అంగీకరించక జైలులోనే దీక్ష చేపట్టినట్లు స్థానిక మీడియా కథనంలో పేర్కొంది. నార్గిస్‌కు వైద్యసేవలను నిరాకరించడంపై నార్వేజియన్ నోబెల్ కమిటీ స్పందించింది. ఆస్పత్రిలో చేరాలంటే మహిళా ఖైదీలు తప్పనిసరిగా హిజాబ్ ధరించాలనే నిబంధన అమానవీయమని ప్రకటనలో పేర్కొంది. ఇది అనైతికమని ఆమెకు తక్షణమే వైద్య సహాయం అందించాలని అధికా రులను కోరింది. ఇదిలా ఉండగా మహిళా హక్కుల కోసం తన గళమెత్తిన నార్గిస్ ఇప్పటి వరకు 13 సార్లు అరెస్టు అయ్యారు. ఐదుసార్లు శిక్షలను ఎదుర్కొన్నారు. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నార్గిస్ జైల్లోనే ఉద్యమం ప్రారంభించారు. ఆమె చేస్తున్న పోరాటానికిగానూ అక్టోబరు 6న నార్గిస్‌ను నోబెల్ శాంతి బహుమతి వరించింది.

# పంజాబ్‌లో రైతులు వ్యర్థాల కాల్చివేతను ఆపేయాలి

## ఢిల్లీ వాయుకాలుష్యంతో 'సుప్రీం' ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశరాజధాని ఢిల్లీలో నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న గాలి నాణ్యత, ప్రజల ఆరోగ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆవేదన చెందింది. ఈ సందర్భంగా వాయు కాలుష్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకోవడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఇది రాజకీయ యుద్ధం కాకూడదని సూచించింది. వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న పంట వ్యర్థాల దగ్ధాన్ని తక్షణమే ఆపాలని ఢిల్లీ పొరుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతాల్లో ఆందోళనకర రీతిలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వాల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్యం కోరల్లో నలిగిపోకూడదు. ప్రతిసారి దీన్ని రాజకీయం చేయకూడదు. పొరుగున్న ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధాలతో యేటా శీతాకాలంలో ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. ఈ పంట వ్యర్థాల దగ్ధం ఆగాలి. ఎలా ఆపుతారో మాకు సంబంధం లేదు. అది మీ పని. కొన్నిసార్లు కఠిన చర్యల ద్వారా, మరికొన్ని సార్లు ప్రోత్సాహకాల ద్వారా ఎలాగైనా సరే ఇది ఆగాలి. తక్షణమే జరగాలి. ఈ రోజు నుంచే ఆ పని ప్రారంభించండి అని ఆ నాలుగు రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కోర్టు పలు సూచనలు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. బస్సులు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి. వాటిని సగం సామర్థ్యంతో నడపండి. ఘన వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోండి అని కోర్టు స్పష్టం చేసింది. సరి, బేసి విధానంపైన కోర్టు స్పందించింది. ఇలాంటి విధానాలు, కాలుష్య నియంత్రణపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు అని అభిప్రాయపడింది. ఇక, పంట వ్యర్థాల దగ్ధాన్ని ఆపే చర్యలపై చర్చించేందుకు యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రభుత్వాలతో కేంద్రం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటు, వాహన ఉద్గారాలు, కాలుష్యానికి కారణమయ్యే ఇతర అంశాలపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అనంతరం దీనిపై తదుపరి విచారణను నవంబరు 10వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీలో గాలి నాణ్యత విపరీతంగా క్షీణిస్తోంది. దీంతో కాలుష్య నివారణకు ఆమ్ ఆద్మీ సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ నెల 13 నుంచి 20 వరకు వాహనాలకు సరిబేసి విధానాన్ని అమలు చేయనున్నారు. అటు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల భౌతిక తరగతుల నిర్వహణను రద్దు చేశారు.

## నోయిడాలో నవంబర్ 10 వరకూ పాఠశాలలకు సెలవు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యకోరల్లో చిక్కుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ఉత్తరప్రదేశ్ నోయిడాలోని అన్ని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. నవంబర్ 10వ తేదీ వరకూ ప్రీ స్కూల్స్ నుంచి 9వ తరగతి వరకు పాఠశాల సెలవు ప్రకటిస్తూ జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు తెరిచే వరకు ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించింది. చలికాలం వచ్చిందంటే చాలా ఢిల్లీ గజగజ వణుకుతోంది. గడ్డకట్టించే చలి ఒక్కటే కాదు, ఊపిరాడనీయని కాలుష్యము అందుకు కారణం. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కాలుష్యం డబ్ల్యుహెచ్‌ఒ అనుమతించిన స్థాయి కంటే 100 రెట్లు అధికంగా ఉన్నట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా రైతులు పంటలు వేసేందుకు ముందు పొలాల్లోని గడ్డీగాదాన్న తగులబెట్టడం వల్ల ఏర్పడే పొగ గాలిలో కలిసి ఢిల్లీ దిశగా వస్తుంది. ఈ కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడంలేదు. చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. మరోవైపు ఢిల్లీ కాలుష్య సమస్యపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. తక్షణమే పంట వ్యర్థాల కాల్చివేతను నిలిపేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని వేళలా రాజకీయాలు తగవని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత ఆగిపోవాలని మేం కోరుకుంటున్నాం. మీరేం చేస్తారో, ఎలా చేస్తారో తెలియదు. స్టబుల్ బర్నింగ్‌ను నిలిపివేయడం మీ బాధ్యత. తప్పనిసరిగా స్టబుల్ బర్నింగ్ ఆగిపోవాలి. అందుకోసం తక్షణమే ఏదో ఒక చర్య చేపట్టాలి అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# వాణిజ్యం

## వారంలో 3 రోజులు ఆఫీసుకి రావాల్సిందే: విప్రో

**బెంగళూరు, నవంబరు 7:** కరోనా మహమ్మారి భయాలు పూర్తిగా తొలగిపోయిన నేపథ్యంలో ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశిస్తున్నాయి. ఇప్పటి వరకు ఇంటి నుంచి పనిచేస్తున్న వారు ఇక నుంచి ఆఫీసుకి రావడాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. మధ్యేమార్గంగా కొన్ని రోజులు ఇంటి దగ్గర, మరికొన్ని రోజులు ఆఫీసుకు వచ్చే హైబ్రిడ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం విదితమే. అయితే ఈ విధానంలో ఉద్యోగులు ఆఫీసుకు రావడం వారి ఇష్టానికి వదిలిపెట్టారు. కానీ ఇప్పుడు దానికి స్వస్తి పలికేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. తాజాగా విప్రో ఈ మేరకు ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ఇప్పటికే ఇన్ఫోసిస్, టిసిఎస్ ఆ దిశగా చర్యలు తీసుకున్నాయి. నవంబరు 15 నుంచి ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని విప్రో తాజా ఆదేశించింది. వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులోనే పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. వీటిని ఉల్లంఘించిన వారిపై కంపెనీ పాలసీ ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఆఫీసుకు నేరుగా వచ్చి సహోద్యోగులతో కలిసి పనిచేస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వివరించింది. బృంద స్ఫూర్తి, సహచరులతో ప్రత్యక్ష చర్చల వంటివి ఉత్పాదకతను పెంచుతాయని అభిప్రాయ పడింది. టిసిఎస్ ఇప్పటికే వారంలో ఐదు రోజులు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. ఇన్ఫోసిస్ కూడా నవంబరు 20 నుంచి వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని వారి ఉద్యోగులకు తెలియ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పలు ఐటి కంపెనీల ఆదాయాలు, లాభాల్లో క్షీణత నమోదైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టీమ్ వర్క్ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం కంపెనీల నుంచి వ్యక్తమవుతోంది.




## మొబైల్ యూజర్లకు త్వరలో కస్టమర్ ఐడి

**ముంబై, నవంబరు 7:** మొబైల్ సబ్‌స్క్రైబర్లకు త్వరలో ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కస్టమర్ ఐడిని కేటాయించనుంది. మొబైల్ యూజర్ల ప్రాథమిక, యాడ్‌ఆన్ ఫోన్ కనెక్షన్లకు సంబంధించిన ప్రతిదానికీ ఒకే కస్టమర్ ఐడి ఉంటుంది. వినియోగ దారులను సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత ఆర్థిక ప్రయోజనాలను అందించడం కోసం భారత టెలికమ్యూనికేషన్స్ విభాగం దీన్ని తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ అకౌంట్ ద్వారా వ్యక్తి మెడికల్ రికార్డులు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటాయి. ఇది వైద్య, ఇన్సూరెన్స్ నిపుణులకు ఎంతో ఉపయోగపడుతుంది. అదేమాదిరిగా యూజర్లకు ఉన్న సిమ్ కార్డులను ట్రాన్ చేయడానికి, సులభంగా వినియోగదారులను గుర్తించడానికి మొబైల్ కస్టమర్ ఐడి ఉపకరిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి తొమ్మిది సిమ్‌కార్డులకు మించి వినియోగించకుండా కూడా ఈ ఐడి నంబర్ ద్వారా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం లైసెన్స్ పొందిన ప్రాంతాల వద్ద కృత్రిమ మేధస్సు ఆధారంగా ముఖ గుర్తింపు సాంకేతికతలను ఉపయోగించి ఆడిట్ చేస్తేనే పరిమితులకు మించిన సిమ్ కనెక్షన్ల సమాచారం తెలిసే వీలుంది. సిమ్‌కార్డు ఉపయోగిస్తున్న వినియోగదారుల గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి సిమ్ తీసుకునే సమయంలో కుటుంబంలో కనెక్షన్‌ను ఎవరు ఉపయోగిస్తారనే విషయాన్ని కూడా చెప్పాలినస ఉంటుంది. డేటా పరిరక్షణ చట్టం ప్రకారం పిల్లల డేటా విషయంలో తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయనున్నారు. ఇందుకు ఈ కస్టమర్ ఐడి సహాయపడుతుందని తెలిసింది. ప్రభుత్వం ఇటీవల టెలికామ్ కంపెనీలకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం సిమ్ కార్డు విక్రయించే వారి వివరాలను నమోదు చేయాలి. బల్క్ సిమ్ కార్డుల అమ్మకాలను నిలిపివేయాలి. డిసెంబర్ 1 నుంచి ఈ నియమాలు అమల్లోకి రానున్నాయి. గత ఆరు నెలల్లో ముఖ గుర్తింపు సహాయంతో కేంద్రం దాదాపు 60 లక్షల ఫోన్ కనెక్షన్లను నిలిపి వేసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, నవంబరు 7:** మూడు రోజుల వరుస లాభాల నుంచి స్టాక్ మార్కెట్లు మంగళవారం బ్రేక్ తీసుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నాం భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నప్పటికీ, పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 16.29 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.05 పాయింట్లు నష్టపోయి 19,406.70 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.27 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 2.12 శాతం తగ్గి 83.37 డాలర్లకు చేరింది.

## ఆస్క్ ఆటోమోటివ్ లిస్టింగ్ షురూ

**ముంబై, నవంబరు 7:** ఆస్క్ ఆటోమోటివ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.268-282ను నిర్ణయించారు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌గా రానున్న ఈ ఐపిఒతో రూ.834 కోట్లు సమీకరించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.250 కోట్లు సమీకరించారు. నవంబర్‌లో ఇది మూడో ఐపిఒ. ఇప్పటికే ఇఎస్‌ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ప్రొటీయన్ ఇగవ్ టెక్ ఐపిఒలు ప్రారంభమయ్యాయి. ఒఎఫ్‌ఎస్ కింద ఆస్క్ ఆటోమోటివ్ 2.95 కోట్ల షేర్లను తాజా ఐపిఒలో ఉంచింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఒఎఫ్‌ఎస్ అయిన నేపథ్యంలో సమకూరే నిధులన్నీ వాటాదారులు, ప్రమోటర్లకే చెందనున్నాయి. కంపెనీకి ఎలాంటి నిధులు వెళ్లవు. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో 50శాతం క్వాలిఫైడ్ కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 63 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద కనీసం రూ.1,946 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఆస్క్ ఆటోమోటివ్ గురుగావ్ కేంద్రంగా పనిచేస్తోంది. ద్విచక్ర వాహనాల్లో ఉపయోగించే బ్రేక్-షూ సహా అత్యాధునిక బ్రేకింగ్ వ్యవస్థలను ఈ కంపెనీ తయారు చేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి భారత్ మార్కెట్లో ఈ కంపెనీ వాటా 50 శాతం. అలాగే వాహనాలకు అవసరమైన వివిధ భద్రతా వ్యవస్థలు సహా ఇతర కీలక ఇంజినీరింగ్ సొల్యూషన్లను కంపెనీయే రూపొందించి తయారు చేసి సరఫరా చేస్తోంది. టివిఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్, హీరో మోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో సంస్థలు ఆస్క్ ఆటోమోటివ్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మామాఎర్త్ వంటి బ్రాండ్లతో సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విక్రయిస్తున్న హోనాసా కన్స్యూమర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.324తో పోలిస్తే ఎన్‌ఎస్ఇలో ఈ షేరు 1.85శాతం లాభంతో రూ.330 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. బిఎస్ఇలో మాత్రం రూ.324 వద్ద ఫ్లాట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఐపిఒలో ఈ కంపెనీ షేర్లు 7.61 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.1,701 కోట్లు సమీకరించింది. వీటిని బ్రాండ్ విజిబిలిటీ సహా ప్రత్యేక ఔట్‌లెట్ల ఏర్పాట్లు, అనుబంధ సంస్థ బీబ్లంట్‌లో ఇన్వెస్ట్ చేయడానికి వినియోగించనున్నట్లు తెలిపింది.



## కోవర్కింగ్ సంస్థ 'వివర్క్' దివాలా పిటిషన్!

**వాషింగ్టన్, నవంబరు 7:** ఒకప్పుడు దాదాపు 47 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఒక వెలుగు వెలిగిన కోవర్కింగ్ స్టార్టప్ 'వివర్క్' మంగళవారం అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలుచేసింది. సంస్థ సిఇఒ డేవడ్ టోల్లే మాట్లాడుతూ, మా గత లీజులను పరిష్కరించి, బ్యాలెన్స్ షీట్‌ను వేగంగా మెరుగుపర్చి దూసుడుగా ముందడుగు వేయాల్సిన సమయం ఇది. మా ఉత్పత్తుల్లో పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నాం. ప్రపంచ శ్రేణి ఉద్యోగుల బృందం కంపెనీకి మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. న్యూజెర్సీ కోర్టులో దాఖలు చేసిన దివాలా పిటిషన్ ఆధారంగా ఈ కంపెనీ చెల్లింపులు చేయాల్సిన మొత్తం 10 బిలియన్ డాలర్ల నుంచి 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. తాజా పిటిషన్‌తో రుణదాతల నుంచి వివర్క్‌కు రక్షణ లభించడంతో పాటు లీజు ఇచ్చిన వారితో చర్చలుజరిపేందుకు అవకాశం లభిస్తుంది. 2010లో ప్రారంభమైన ఈ సంస్థ 2023 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 700 చోట్ల కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఆఫీస్ వర్క్‌లో విప్లవాత్మక మార్పులను వివర్క్ సంస్థ తీసుకొచ్చేందుకు ప్రయత్నించింది. పని ప్రదేశాల్లో క్రాఫ్టెడ్ బీర్ ఏర్పాటు వంటి నిర్ణయాలు తీసుకొంది. 2019లో సాఫ్ట్‌బ్యాంకు ఈ కంపెనీ విలువ 47 బిలియన్ డాలర్లుగా లెక్కించి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. అప్పట్లో ఈ సంస్థ ఐపిఒకు వచ్చేందుకు యత్నించే సమయంలో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో కష్టాలు మొదలయ్యాయి. ఊహించిన దానికంటే కంపెనీ అధిక లీజులు తీసుకోవడం, కంపెనీ సహవ్యవస్థాపకుడు, నాటి సిఇఒ ఆడమ్ న్యూమాన్ సొంత ప్రయోజనాల కోసం పనిచేయడం వంటివి విమర్శల పాలయ్యాయి. ఆడమ్ నిర్ణయాలు, పనితీరు కారణంగా కంపెనీ వేగంగా వార్తల్లో కెక్కింది. ఈ క్రమంలోనే పెట్టుబడిదారుల ఒత్తిడితో అతడిని పక్కనపెట్టారు. ఆ తర్వాత కొవిడ్ వ్యాప్తితో వర్క్‌ఫ్రమ్ హోం విదానం మొదలై చాలా ఆఫీసులు మూతపడ్డాయి. 2021లో వివర్క్ విలువ మరింత పతనమై 9 బిలియన్ డాలర్లకు చేరింది. ఆ సమయంలో ఐపిఒకు వచ్చింది. మరోవైపు కంపెనీ కార్యాలయాలు, విస్తరణ ఖర్చు భారంగా మారింది. ఈ యేడాది తొలి అర్ధభాగంలో కంపెనీ బిలియన్ డాలర్ల వరకు నష్టం చవి చూసింది.

## వోల్టాస్ గృహోపకరణాల వ్యాపారానికి 'టాటా'!



**ముంబై, నవంబరు 7:** ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్లో వ్యాపారాన్ని పెంచుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున వోల్టాస్ లిమిటెడ్ కింద ఉన్న గృహోపకరణాల వ్యాపారాన్ని విక్రయించాలని టాటా గ్రూప్ పరిశీలిస్తోందని విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో తన వ్యాపారాన్ని విస్తరించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందని టాటా గ్రూప్ యాజమాన్యం భావిస్తోంది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా టాటా గ్రూప్ మేనేజ్‌మెంట్ ఈ వ్యాపారాన్ని విక్రయించే అవకాశం గురించి చర్చించింది. అయితే జాయింట్ వెంచర్ భాగస్వామి ఆర్సెలిక్ ఏఎస్‌ను ఈ డీల్‌లో చేర్చాలా వద్దా అనేది ఇప్పటి వరకు నిర్ణయించలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఈ ఆస్తిని ఎక్కువ కాలం తన వద్దే ఉంచుకోవాలని భావించవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారంపై టాటా గ్రూప్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. వోల్టాస్ సంస్థ 1954లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 3.3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈయేడాది వోల్టాస్ కంపెనీ షేర్లు దాదాపు 3శాతం మేర పెరిగాయి. కంపెనీ ఎయిర్ కండిషనర్లు, వాటర్ కూలర్లు, కమర్షియల్ చిల్లింగ్ యూనిట్లను తయారు చేస్తోంది. ఇండియాలోనే కాక కంపెనీ మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియా, ఆఫ్రికాలో కూడా తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. కంపెనీ భారతదేశంలో ఆర్సెలిక్‌తో జాయింట్ వెంచర్‌ను కలిగి ఉంది. వోల్టాస్ బెకో బ్రాండ్ పేరుతో దేశంలో అనేక గృహోపకరణాలను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో వోల్టాస్ బెకో ఆదాయం దాదాపు రూ.96.7 బిలియన్లుగా ఉంది.


8-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:22 AM Page 1



# పురాతన కట్టడాలు పరిరక్షించుకోవాలి

## రాయలసీమ పోరాటసమితి రాష్ట్రకన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారం మారినప్పుడు ధార్మిక సంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో డిప్యూటేషన్‌పై వచ్చే అధికారులు ఏకపక్షనిర్ణయాలు తీసుకునిపురాతన కట్టడాలను తొలగించే సంస్కృతికి స్వస్తిపలకాలని రాయలసీమ పోరాటసమితి రాష్ట్రకన్వీనర్, శ్రీవారిభక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. తిరుమలలో వందల సంవత్సరాల చరిత్రకలిగిన పురాతన మండపాల సంపదను టిటిడి అధికారులు ఓ ఇంటితో పోల్చడం, శ్రీవారి భక్తులందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. గతంలో ఏడుకొండల వెంకన్న ఆలయంలో ఆనందనిలయం



అనంతస్వర్ణమయం పేరుతో బంగారు తాపడం చేయాలంటే ఆ గోడకు ఉన్న పురాతన శాసనాలు కనుమరుగైపోతాయని న్యాయస్థానం ఆదేశాలతో ఆ నిర్ణయం విరమించుకున్నారన్నారు. టిటిడి అధికారులు పురాతనమండపాలకు మరమ్మతులు, జీర్ణోద్ధారణ చేయాలన్నా దేశంలో పురాతన సంపదను కంటికి రెప్పలా రక్షిస్తున్న ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సంప్రదింపులు జరిపి వారి సూచనలను పరిగణలోనికి తీసుకుని తగిన జాగ్రత్తలతో పనులు చేపట్టాలని నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఏకంగా ఇప్పుడు తిరుమలలో ప్రాచీన మండపం పార్వేటమండపాన్ని తొలగించి నూతనంగా నిర్మించడం ఎంతవరకు మంచిదని ప్రశ్నించారు.



# పుట్టపర్తిలో సీఎం జగన్‌కు జర్నలిస్టుల సన్మానం

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ఇటీవల వైసీపీ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకోవడంతో పుట్టపర్తి పర్యటనలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు జ్ఞాపికను అందజేసి శాలువాతో జర్నలిస్టులు సత్కరించారు. పుట్టర్తిలో సభ ము ఉగిసిన అక్కడి న ఉంచి ఎయిర్‌పోర్టుకు వె ళ్లేందుకు బస్సు వద్దకు సీఎం బయల్దేరుతున్న సమయంలో సీఎంను జర్నలిస్టులు శివారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి), కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి (అనంతభూమి), నివాసులు (ఎన్టీవి), నరేష్ (టివి9), సాయినాథ్‌రెడ్డి (వైఎస్‌ఆర్ టివి) కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర పాఠశాల విద్యా ప్రభుత్వ సలహాదారుడు సాంబశివారెడ్డి కూడా పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో సిఎం సభ విజయవంతం

## భారీ జన సమీకరణ - వైఎస్సార్సీ శ్రేణులకు ఉత్సాహాన్ని ఇచ్చిన సభ

## - దారిపొడవునా ప్లకార్డులు- టిడిపి, జనసేన, సిపిఐ నేతల హౌస్ అరెస్టులు

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భృాగంగా రైతు భరోసా, పియం.కిసాన్ పథకం ద్వారా నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పుట్టపర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని వై జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సీఎం సభ గ్రాండ్ సక్సెస్ సభకు భారీ ఎత్తున జనం తరలిరావడం ఒకే అయితే సభలో సీఎం ప్రసంగానికి జనం నుంచి మంచి స్పందన రావడం చెప్పుకోదగ్గ అంశం. చంద్రబాబు నేతృత్వంలో టిడిపి ప్రభుత్వానికి వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వ పాలన గురించి, తేడాల గురించి చెప్పినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఎం ప్రసంగంలో పలు సార్లు ఈ లలు, కేకలు వేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం లాంటివి చేశారు. సభకు జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో సభ జనంతో కిక్కిరిసిపోయింది. విమానాశ్రయం నుంచి ప్రత్యేక బస్సులో సభ వద్దకు వచ్చే సమయంలోను, సభ నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లే సమయంలోను దారి పొడవునా ఇరువైపులా జనం నిలుచుకొని జై జగన్ జైజై జగన్ అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ చిరునవ్వుతో చేతులు ఊపుతూ జగన్ చూపినప్పుడు ప్రజల ఆనందం వ్యక్తం చేయడం గమనించదగ్గ విషయం. సీఎం ప్రసంగంలో బిజెపి గురించి ఒక మాట అనలేదు. మంగళవారం రోజు అనంతపురం జిల్లా పర్యటనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అయినా సభలో సీఎం ఎ క్కడ కేంద్ర ప్రభుత్వంపైన, బిజెపిపైన విమర్శలు చేయలేదు. అదే సమయంలో సీఎం సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు టిడిపి, జనసేన, సిపిఐ నాయకులను శ్రీ సత్యసాయి జిల్లాలో ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేయడం, నిరసన చేసేందుకు వస్తుంటే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం లాంటి చర్యలు తీసుకున్నారు. టిడిపి నేతలు పల్లె రఘునాథరెడ్డి, గుండుమల తిప్పేస్వామి, కాలవ శ్రీనివాసులు, హనుమంతరాయ చౌదరి తదితర నేతలు, సిపిఐ నేతలు జగదీష్, జాఫర్, మల్లికార్జున లాంటి నాయకులను పోలీస్‌లు ముందస్తుగా అరెస్టు చేయడంపై టిడిపి సిపిఐ నాయకులు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఇదిలా ఉండగా పుట్టపర్తి నియోజకవర్గంతోపాటు కదిరి, పెనుకొండ, దర్మవరం, హిందూపురం, మడకశిర ప్రాంతం నుంచి కూడా వైసీపీ శ్రేణులు, పెద్ద ఎత్తున తరలించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, తదితర ఎమ్మెల్యేలు సభ విజయవంతానికి ప్రత్యేక కృషి చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు సార్లు పుట్టపర్తి ప్రాంతంలో పర్యటించి సీఎం సభ విజయవంతానికి సన్నాహాలు చేశారు. సభ సక్సెస్ పట్ల వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. వైసీపీ నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. సభకు తరలివచ్చిన ప్రజాప్రతినిధులు పుట్టపర్తి శాసనసభలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ సిహెచ్ చేతన్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి, కదిరి డా.ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్, అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పుడా చైర్మన్ లక్ష్మి నరసమ్మ, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్.జె.రత్నాకర్, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కోసం బస్సు ఆపిన సిఎం జగన్

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** పుట్టపర్తిలో మంగళవారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. సభ ముగిసిన తర్వాత సభా వేదిక కింది భాగంలో కొద్దిసేపు ఇతరులతో సీఎం ముచ్చటించాడు అప్పటికే సభ వేదిక వద్ద నుంచి పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకు వెళ్లే బస్సులోకి కొందరు ప్రజాప్రతినిధులు ఎక్కి కూర్చున్నారు. సీఎం బస్సుబస్సు లేక కూర్చుని కొద్ది దూరం ముందుకెళ్లే సమయంలో బయట ప్రజలకు అభివాదం చేయసాగారు. ఆ సమయంలో దూరంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సీఎం కనిపించారు. వెంటనే సీఎం బస్సును ఆపమని డ్రైవర్‌కి చెప్తూ మరోవైపు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్‌ని పిలువండి అంటూ బస్సులో నుంచి సీఎం చేతులూపుతూ సైగ చేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు బస్సులోకి ఎక్కే వరకు ఆగి బస్సులో తన పక్క నిలబడి తర్వాతే బస్సు ముందు కదలడం చర్చనీయాంశమైంది.

# మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం

## - డీప్ ఫేక్ దుష్పరిణామాలపై దృష్టిసారించాలి

## - కేంద్ర మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు ఎంపి రామ్మోహన్‌నాయుడు లేఖ

**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికతతో వస్తున్న నూతన ఆవిష్కరణలు ఆహ్వానించాల్సి ఉందని అయితే అది సవ్యమైన రీతిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎంపీ రామ్మోహన్‌నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.. నూతన సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ , డీప్ ఫేక్ టెక్నాలజీపై ఆయన తాజాగా స్పందిస్తూ కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు మంగళవారం లేఖ రాశారు.. విశేషం ఏంటంటే ఈలేఖలో సినీ హీరోయిన్ రష్మిక మందన్న ఉదంతాన్ని ప్రస్తావించారు. డీప్‌ఫేక్ టెక్నాలజీతో మానవ ప్రమేయం లేకుండానే అసాంఘిక కార్యకలాపాలకు తెరదీయవచ్చని పేర్కొన్నారు. సినీనటి ఘటనే దేశంలో సామాన్య యువతికి ఎదురైతే, ఆమె భవిష్యత్, కుటుంబ పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. విపరీత సౌలభ్యం అనేది అటు మన ఇంటి ఆడబిడ్డల ఆత్మగౌరవంతోపాటు దేశభద్రతకు కూడ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతిక అనేది ఉత్పాదనలో అదనపు బలంగా ఉండాలి



మినహా, మానవ సంబంధాలకు ప్రమాదం కల్గించే విధంగా ఉండకూడదన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకుని , దేశంలో డీప్ ఫేక్ సాంకేతికత ఇష్టానుసారంగా వినియోగం, నియంత్రణపై నిపుణులైన వారితో పున:పరిశీలన చేయాలని రామ్మోహన్‌నాయుడు కోరారు.

# 'తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైసార్సీ'

## టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** మెరుగైన సమాజం కోసం కాదు.. మెరుగైన సంప దకోసమే ఓ టివి ఛానల్ జగన్‌రెడ్డికి బానిసత్వం చేస్తోందని, ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రైవేటు ఛానల్ అంటూ ఆ సంస్థముసుగులో రజనీకాంత్, లోకేష్‌లను వారి కుటుంబాన్ని, బంధనాలు చేస్తుంటే రాజేష్, ఆ తప్పుడు ప్రాచారాన్ని వాస్తవాలతో ఖండించాలని అతనిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. జగన్‌రెడ్డి లాంటి విషసర్పాలతో పోరాడుతున్న మహానేత విషసర్పాలతో పోరాడుతున్న టిడిపి విమర్శించింది.

# విద్యుత్తు షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం పాములలంకలో విషాదం చోటు చేసుకుంది.విద్యుత్తు షాక్‌తో ఇద్దరు రైతులు దుర్మరణం పాలయ్యారు.పాములలంకలో విజయంబ,చిరంజీవి అనే రైతులు పసుపు తోటకు పనికి వెళ్ళారు.వారు తోటలో పనిచేసుకుంటూ పసుపు తోటకు రక్షణకు వేసిన ఇనుప కంచెకు తగిలారు.దాంతో విద్యుత్తు ఘాతానికి గురయ్యారు.ఈ కంచెకు విద్యుత్తు తీగ జారిపడిన సందర్భంలో గమనించకుండా రైతులు వాటిపై పడటంతో ఈ ప్రమాదం జరిగిందంటున్నారు. రైతుల మృతితో వారి కుటుంబాల్లో విషాదం నెలకుంది.

మృతి చెందిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవాలని సహా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎపిపై బిజెపి శీతకన్ను అన్నది అవాస్తవం

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం సీతకన్ను వేస్తోందని విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మంగళవారం తొలుత సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించారు. అనంతరం నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసమే నిధులు విడుదల చేస్తున్నా, రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించడం లేదని విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. అయితే ఆ ఆరోపణలు వాస్తవం కాదని వెల్లడించేందుకై జిల్లాలో కేంద్రం నిధులతో చేపడుతున్న పనులను పరిశీలించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే కేంద్రం నిధులతో అనంతపురం నగరంలో జరుగుతున్న సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించడం జరిగిందన్నారు. 491 ఎకరాల్లో సెంట్రల్ యూనివర్సిటీ, రూ.711 కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో తొలిదశలో రూ.299 కోట్లతో రెండు తరగతి గదుల భవనాలు, రెండు బాలుర హాస్టల్ భవనాలు, ఒక బాలికల హాస్టల్ భవనాలు అన్ని విధాలా మౌలిక వసతులతో నిర్మి ంచడం జరుగుతోందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం భూమిని మాత్రమే ఇస్తోందని నిర్మాణం, సిబ్బంది జీతభత్యాలు వంటివన్నీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. రాష్ట్రంపై బిజెపి సీతకన్ను వేస్తోందని విపక్షాలు చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. జిల్లా అంతటా కరువు విళయతాండవం చేస్తున్నా కొన్ని మ ండలాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో జిల్లాలో హంద్రీనీవా ద్వారా 3.45 లక్షల ఎకరాకు సాగు నీరు ఇవ్వడంతోపాటు తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నేడు ఆ నీరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, పుంగనూరుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని, వీటిపై జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి సమాధానం చ ప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతు భరోసా రూ.12500 అందిస్తామని చెప్పిన వైఎస్ జగన్ నేడు కేంద్రం అందించే రూ.6వేలతో కలిపి అందిస్తూ రైతులను మోసం చే స్తున్నారనా ్నరు. జిల్లాకొక శీతల గిడ్డంగి కట్టిస్తానన్న హామీ ఏమైందని, రూ.4వేల కోట్లతో ఏర్పాటు చేస్తానన్న, ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు, అవినీతిపై ప్రజల దృష్టి మ ళ్లించేందుకే తనపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, అలాంటి వాటికి తాను సమాధానంచెప్పాల్సిన అవసరం ఏముందని ఆమె ప్రశ్నించారు. బిజెపిని జిల్లాలో పటిష్ట పర్చడంతోపాటు ప్రజా సమస్యలపై పోరాడాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నేతలు కిరణ్‌గౌడ్, లలిత్ తోపాటు కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా

## జగనన్న సంక్షేమ పథకాలు: ఎంపి వంగా గీత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , నవంబర్ 7, ప్రభాతవార్త :** రైతు అభ్యుదయం వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేసో ్తందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు వైఎస్‌ఆర్ రైతు భరోసా కార్యక్రమం క్రింద 2023-24 సంవత్సరానికి రెండవ విడత సహాయం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లంక ప్రసాద్, జిల్లా అధికారులు, రైతు లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ విధాన గౌతమి హాలులో తిలకించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించి, రైతుల ఖాతాల్లోకి నేరుగా సహాయాల జమకు బటన్ నొక్కిన అనంతరం జిల్లాలోని 1,80,434 మంది రైతులకు 2023-24 సంవత్సరపు రెండవ విడత సహాయంగా ఒక్కొక్కరికీ రూ.4వేల రూపాయలు చొప్పున 74కోట్ల 71 లక్షల సహాయం మొత్తం పంపిణీ చెక్కును ఎంపి, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ ఏ రైతూ సాగు చేపట్టేందుకు అప్పు చేయవల్సిన పరిస్థితి రానీయకూడదనే ఆశయంలో రాష్ట్రంలోని ప్రతీ రైతు కుటుంబానికి ఏటా రూ.13,500 సాగు ఖరు ్చల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబర్ 15న వైఎస్‌ఆర్ రైతు భరోసా -పిఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఈ రైతు భరోసా



సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. తొలివిడతగా మే నెలలో రూ.7500 రూపాయలు, రెండవ విడతగా అక్టోబర్ నెలలో 4000 రూపాయలు, మూడవ విడతగా జనవరి నెలలో 2000 రూపాయలు, చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ పథకం ద్వారా ఏటా 3 విడతల్లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి రెండవ విడత వైఎస్‌ఆర్ రైతు భరోసా సహాయం క్రింద జిల్లాలో 1,80,434 మంది రైతులకు 74 కోట్ల 71 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం అంశాలతో పాటు రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తో ్తందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంటలు నష్టపోయినపుడు ప్రభుత్వం అదే సీజన్‌లో పరిహారం అందించి ఆదుకోవడం హర్షనీయమన్నారు. విత్తనాల నుండి విక్రయాల వరకూ రైతన్నలకు చేదోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు ్న పలు కార్యక్రమాలు దేశంలో ఆదర్శంగా నిలుసు ్తన్నాయని ఎంపి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఈ విడత సహాయంతో కలిపి కాకినాడ జిల్లాలో 2019-20 నుండి 2023-24 వరకూ గడిచిన 5 సంవత్సరాలుగా వైఎస్‌ఆర్ రైతు భరోసా పథకం క్రింద మొత్తం రూ. 1,085 కోట్ల 50లక్షల మొత్తాన్ని రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిసు ్తన్న ప్రోత్సాహాలు, సహాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్పాదనలు సాధించాలని జిల్లా రైతులను కోరారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చపడుతున్నామని, పటిష్ట నీటి సరఫరా కార్యాచరణతో రబీలో పూర్తి ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రతిపాదిసు ్తన్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు లంక ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లుగా క్రమం తప్పకుండా వైఎస్‌ఆర్ రైతు భరోసా సహాయాన్ని రైతులకు అందిసు ్తన్నారని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు బాంధవుడిగా నిలుసు ్తన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి ఎన్.విజయకుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ సలహా మండళ్ల సభ్యులు, లబ్ధిదారు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల సమస్యలపై ప్రభుత్వం సానుకూల స్పందన

## - ఎమ్మెల్సీ కల్పలత, అపుస్మా సెక్రటరీ తులసి విష్ణు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , నవంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి కోరిక మేరకు ఎమ్మెల్సీ కల్పలత, అపుస్మా నాయకులు విజయవాడలోని సర్వశిక్షా కార్యాలయం విద్యాశాఖ కమీషనర్ సురేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించామని దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రధానగా గతంలో 3 సంవత్సరాలకు ఇచ్చిన రికగ్నిషన్‌ని 8 సంవత్సరాలకు పొడించాలని కోరామన్నారు. కమీషనర్ స్పందిస్తూ గవర్నమెంట్‌కి పంపించామని రాగానే వెంటనే ఆర్డర్‌ని ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. పెండింగ్‌లో ఉన్న పాత ఫైల్స్ (రెన్యువల్స్) ఆఫ్ లైన్‌లో చేసే విధంగా కోరామన్నారు. 2024-25 కొత్త ఫైల్స్ ఆన్‌లైన్‌లో సబ్మిషన్‌కు సంబంధించిన ఫీజు తేదీలను, సబ్మిషన్లను పొడిగించమని కోరామని తెలిపారు. 2024-25 కొత్త ఫైల్స్ ఆన్‌లైన్‌లో సబ్మిషన్‌కు సంబంధించిన ఫీజు తేదీలను సబి ్మషన్లను



31-12-23 వరకు పొడిస్తామని చెప్పారని తెలిపారు. పదవతరగతి పరీక్ష ఫీజు గడువు తేదీలను నవంబర్ 20 వరకు పొడిగించాలని కోరామన్నారు. అన్ని అంశాలకు కమీషనర్ సానుకూలంగా స్పందించి అమలు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. వారి వెంట అపుస్మా జనరల్ సెక్రటరీ తులసి విష్ణు ప్రసాద్, అపుస్మా జాయింట్ ట్రెజరర్ కాటూరి వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్ వంశీ పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా జగన్ పాలన : మంత్రిధర్మాన

**ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా) నవంబర్ 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి రాజ్యాంగ బద్ధంగా పరిపాలన అందిస్తున్నారని మంత్రి దర్మాన ప్రసాదరావు అన్నారు. కాబట్టే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించలేని స్థితిలో ఉన్నాయని ఆక్షేపించారు. మంగళవారం ఆముదాలవలసలో వైఎస్సార్‌సిపి సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి దర్మాన మాట్లాడుతూ విశాఖ రాజధాని పట్ల స్థానికులకు ఆసక్తి లేదని టీడీపీ నేతలు అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. స్థానిక ప్రయోజనాలు టీడీపీకి అవసరం లేదని అందుకే వాళ్లు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని దుయ్యబట్టారు. వలస వచ్చిన టీడీపీ నేతలు మాత్రమే విశాఖ రాజధానిని వ్యతిరేకిస్తున్నారని వ్యాఖ్యానించారు. విశాఖలో రాజధాని వస్తే ప్రజల ఆదాయం పెరగడంతో పాటు వేలాది మందికి ఉపాధి కూడా లబిస్తుందన్నారు.

తెలంగాణలో తప్పుడు పని చేసి అర్థాంతరంగా రాజధాని పేరుతో అమరావతి వచ్చి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అమరావతి ధనవంతుల రాజధాని మాత్రమేనని ప్రజలది కాదని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని చేస్తే భవిష్యత్‌లో ప్రాంతీయ విబేధాలు తలెత్తి తెలంగాణ తరహాలో తిరగబడే ఉద్యమాలు వస్తాయని హెచ్చరించారు. విశాఖను పరిపాలనా రాజధాని చేయాలని జగన్ నిర్ణయం సరైనదేనన్నారు.

మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు చంద్రబాబు ఏనాడైనా మేలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు అవుతోంది అనడానికి ఒక మత్స్యకారుడు పార్లమెంటులో అడుగుపెట్టడమే నిదర్శనమన్నారు. చంద్రబాబుకు బానిసత్వం చేసేవారే టీడీపీలో మిగిలారని అపహాస్యం చేశారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
# వార్త
బుధవారం, 8 నవంబర్, 2023



# పురందేశ్వరి చేసిందేమీ లేదు

- తండ్రికి తిండి పెట్టని ఘనత ఆమెది -స్వార్థ ప్రయోజనాల కోసమే తాపత్రయం

- ట్విట్టర్ వేదికగా ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి

డబ్బు వ్యామోహమే తప్పా .. ఎనిమిదేళ్లు కేంద్రమంత్రిగా పనిచేసిన బీజేపీ నేత పురందేశ్వరి దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీ లేదని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ట్విట్టర్ వేదికగా పురందేశ్వరి తీరున తప్పుబట్టారు. మానవ వనరుల శాఖ, వాణిజ్య శాఖల సహాయ మంత్రిగా పని చేసినప్పుడు ప్రజలకు పనికొచ్చే ఏ చిన్న పని కూడా ఆమె చేయ లేదన్నారు. ఫలానా స్కీం తెచ్చారు, ఒక యూనివర్శిటీని ఏర్పాటు చేయించారని చెప్పుకోలేని -మిగతా 11లో

# దేశ సమగ్రతకు దిక్సూచి యూత్ హాస్టల్

- బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ వెల్లడి


11లో

# జగనన్న పాలనలో రైతేరాజు : ముత్తంశెట్టి


11లో



# సామాజిక సాధికార యాత్రకు ముమ్మర ఏర్పాట్లు

- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రి అమర్‌నాథ్


11లో

## బాలికపై లైంగిక దాడి కేసులో
# నిందితుడికి 20 ఏళ్లు జైలు




విశాఖ క్రైం - ప్రభాతవార్త

విశాఖ నగరంలో 2012వ సం.లో ఒక బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్ష రూ.5 వేలు జరిమానా బాధితురాలికి రూ.5 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది తీర్పునిచ్చారు. మల్కాపురం బర్మా కాలనీలో నివాసం ఉండే ఓ బాలికపై నదరం సాయి కుమార్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై 2012లో మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షను విధించారు. నిందితుడిని శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అభినందించారు.

# నేషనల్ ఫ్లాగ్ పోల్‌ను ఆవిష్కరించిన ఐటీ మంత్రి, ఎంపీ సత్యవతి


11లో

# వైసిపి నియోజకవర్గ స్థాయి సమీక్ష


11లో

# అక్రమంగా బాణసంచా విక్రయిస్తే చర్యలే

-లైసెన్సులు కలిగి ఉండి... ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరి - జనావాసాలు, విద్యాసంస్థలు, హాస్పిటల్స్‌కు దూరంగా అమ్మాలి - శాంతి భద్రతల డిసిపిలు శ్రీనివాసరావు, ఆనందరెడ్డి


11లో



# ఘనంగా ఉత్తరాంధ్ర హేచరీస్ చైర్మన్ దాసరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు


9లో

# విశాఖలో సిజిహెచ్‌ఎస్ స్టేట్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

-తక్షణమే సమీక్షించి పరిశీలించాలని కేంద్ర ఆరోగ్య కార్యదర్శికి ఆదేశం

-ఎంపీ జీవీఎల్ నరసింహారావు



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

బిజెపి రాజ్యసభ సభ్యుడు ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి సుధాంష్ పంత్‌ను కలుసుకుని విశాఖలో ప్రధాన కార్యాలయంతో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సిజిహెచ్ఎస్ స్టేట్ డైరెక్టరేట్ ఏర్పాటు కోసం జోక్యం చేసుకోవాలని కోరారు. విశాఖపట్నం ప్రస్తుతం ఉన్న సిజిహెచ్ఎస్ సౌకర్యాలు సరిపోవని, కొత్త వెల్‌నెస్ సెంటర్లు మంజూరు చేయాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత కూడా హైదరా బాద్‌లో సిజిహెచ్ఎస్ కార్యాలయం కొనసాగుతున్న కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యంగా విశాఖపట్నంలో సిజిహెచ్ఎస్ కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ జీవీఎల్ నరసింహారావు తెలియజేశారు. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక సీజీహెచ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ఏపీకి తరలించాల్సిన అవసరం ఉందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు లేఖలో పేర్కొన్నారు. విశాఖ నగరంలో కనీసం మరో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు తక్షణమే అనుమతి ఇవ్వాలని, సీజీహెచ్ఎస్ కార్యాకలాపాలకు తగిన సిబ్బందిని నియమించాలని -మిగతా 11లో

# ఆ కార్పొరేటర్ .. తీరే సేపరేటు!

-ప్రజలు తీవ్ర అసంతృప్తి


11లో

# రూ.70.76 కోట్ల రైతుభరోసా సాయం జమ

-అల్లూరి జిల్లాలో 1.70.835 మంది రైతులకు లబ్ది

-చెక్కులు అందజేసిన కలెక్టర్ సుమిత్ కుమార్


12లో

# మానవత్వం చాటుకున్న దామా

- యాక్సిడెంట్‌లో గాయపడి దుర్మరణం చెందిన సచివాలయ వాలంటీర్ - తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే, ఇన్చార్జి, దామా





విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

వడ్లపూడి దగ్గర జరిగిన ఆక్సిడెంట్‌లో డాక్‌యార్డ్ సచివాలయం వాలంటీర్ కె దుర్గా భవానీ తీవ్రంగా గాయపడి దుర్మరణం పొందారు తదుపరి ఏర్పాట్లు తక్షణ ఫైర్, పోస్టుమార్టం, ఇతర విషయాలను చూసుకోవడానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వైసీపీ ఇన్చార్జి ఎమ్మెల్యే తనయుడు తిప్పల దేవన్‌రెడ్డి దగ్గరుండి చూసుకోవడం జరిగింది. అలాగే 86వ వార్డు ఇంచార్జి విశాఖపట్నం వైఎస్ఆర్‌సీపీ అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు వెంటనే స్పందించి కె.దుర్గాభవానీ కుటుంబ -మిగతా 11లో

# నేడు మహారాణిపేట మండల స్థాయి జగనన్నకు చెబుదాం

-ఉన్నతాధికారులందరూ తప్పక హాజరుకావాలి - కలెక్టర్ డా. మల్లికార్జున



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం మహారాణిపేట మండలంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా ఎ మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మహారాణిపేట తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న టర్నర్ చౌల్ట్రి కళ్యాణ మంటపం నందు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్ర మాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని -మిగతా 11లో

## 56వ గ్రంధాలయవారోత్సవాలు



నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త

నవంబర్ 14నుండి 20వరకూ 56వ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్న సంధర్భంగా చినదొడ్డిగల్లు జెడ్పీహెచ్‌స్కూలు విద్యార్ధినీ విద్యార్ధులకు వారోత్సవంలో నిర్వహిస్తున్న పోటీలు గురించి పిల్లలకు వివరించారు. పోటీలు వ్యాసరచన డ్రాయింగ్, క్విజ్ దేశభక్తి గీతాలు మ్యూజికల్ చైర్సు డిబేట్ చదరంగం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## అదృశ్యమైన విద్యార్థి 'ఆచూకి'లభ్యం!

### కుటుంబీకులకు అప్పగింత-కొయ్యూరు ఎస్ఐ రాజారావు



కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త

గత నాలుగైదురోజులుగా అదృశ్యమైన విద్యార్ధి ఆచూకిని కొయ్యూరు పోలీసులు ఎట్టకేలకు కనుగొన్నా రు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పెదమాకవరం గ్రామానికి చెందిన కొండకించంగి గిరీష్(12) గొలుగొండ మండలం, కృష్ణదేవిపేటలో ఎనిమిదోతరగతి చదువుతున్నాడు. అయితే దసరాశెలవులు అనంతరం పాఠశాలకు వెళ్లని కుమారుడు గిరీష్‌ను తల్లి మంగలక్ష్మి మందలించడంతో విద్యార్ధి నాలుగు రోజులుగా అదృశ్య మవడం, ఈ విషయమై కుటుంబీకులు కొయ్యూరు పోలీసులను ఆశ్రయించిన విషయం విధితమే. ఈ మేరకు కొయ్యూరు ఎస్ఐ రాజారావు నేతృత్వంలో విచారణ చేపట్టిన కొయ్యూరు పోలీసులు ఎట్టకేలకు విద్యార్ధి గిరీష్ తప స్నేహితులతో కలిసి నర్సీపట్నంవెళ్లినట్లు గుర్తించారు. కాగా విద్యార్ధిని కుటుంబీకులకు అప్పగించినట్లు కొయ్యూరు ఎస్ఐ రాజారావు మంగళవారం సాయంత్రం తెలిపారు.

## 'సంక్షేమం'తోనే అభివృద్ధి,అమలులో చిత్తశుద్ధి!

### 'గడపగడప'లో పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి



కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త

సంక్షేమపథకాలతోనే నిరుపేదల అభివృద్ధి జరుగుతుందని, అందుకే సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభు త్వం చిత్తశుద్ధితో సంక్షేమపథకాలను అమలు చేస్తోందని పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళ వారం మండలంలోని కిత్తాబుగ్రామంలో నిర్వహించిన 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో ముక్యఅతిధిగాపాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పుమారు 60గడపలను సందర్శించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వంద్వారా అందుతున్న సంక్షేమపథకాల వలన కలుగుతున్న ఆర్ధికలబ్ధిని వివరించారు. 2024లో మరలా సిఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మికి గ్రామస్థులనుండి సాదరస్వాగతం లభించింది. స్వయానా ఒక ఎమ్మెల్యే తమ గడపలకు రావడంచ సమస్యలను అడిగితెలుసుకుకోవడం ఇదే తొలిసారి అంటూ గ్రామస్థులు సంతోషం వ్యక్తంచేసారు. స్థానికులు తెలిపిన కొన్ని సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగానే ఈ నాగున్నరేళ్ల నవరత్నాలపేరిట వివిధ సంక్షేమపథ కాలను అమలుచేయడం జరిగిందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం అబ్ధిదారులకు ఇంతమొత్తంలో ఆర్ధికలబ్ధి చేకూర్చిన సంధర్భాలు లేవన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.1లక్ష నుండి రూ.3లక్షలవరకు ఆర్ధికలబ్ధి చేకూర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అప్పుడే పుట్టిన పసిబిడ్డనుండి పండుము సలి వరకు అన్నివర్గాలవారికి ప్రభుత్వం నుండి ఆర్ధికసహకారం అందుతుం దన్నారు. పేదలకళ్లల్లో ఇప్పుడు కనిపిస్తున్న వెలుగులు భవిష్యత్‌లో అలాగే ఉండాలంటే 2024 ఎన్నికల్లో మరలా సిఎంగా జగన్‌నే గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇరువాడరత్నకుమారి, సాంథనిక ఎంపిటిసి లోకులసోమగాంధీ, ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, మండలసచివాలయ కన్వీనర్ బండిసు ధాకర్, జిల్లాగ్రీవెన్‌సెల్ అధ్యక్షులు గొడ్డేటిమహేష్, జిల్లాప్రచారకమిటి అధ్యక్షులు ధోనిబాబ్జీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు రీమెలగంగాధర్, పిఎసిఎస్ మాజీచైర్మన్ అప్పనగజ్జయదొర, సర్పంచులు రాజేశ్వరి, పొట్టికశ్రీను, కొడారాజుబాబు, ఎంపిటిసి మల్లేశ్వరి, మండలమహిళా అధ్యక్షులు సడ్డాసావిత్రి, వైసిపినేత లు ఇరువాడసత్యనారాయణ, గాడిసత్యనారాయణ, తిరుపతి, పాటిశేఖర్, రామరాజు, నానాజి, గాడి అచ్చిరాజు, వనంబాబు, మండలస్థాయి అధికారులు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆశా,సిహెచ్‌డబ్ల్యుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు మండలనాయకులు వై.అప్పలనాయుడు



కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త

ఆశావర్కర్లు, సిహెచ్‌డబ్ల్యుల సమస్యలను ప్రభుత్వం వెంట నే పరిష్కరించాలని సిఐటియు మండలనాయకులు వై. అప్పలనాయుడు డిమాండ్ చేసారు. మంగళవారం మం డలం లోని కంఠారం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఆశావర్కర్లు, సిహెచ్‌డబ్ల్యు లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ- సిహెచ్‌డబ్ల్యులను ఆశావర్క ర్లుగా ప్రమోట్ చేయాలన్నారు. అలాగే రూ.10వేలు వేతనం ఇవ్వాలని, యూనిఫారం, సెల్‌ఫోన్, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్‌చేసారు. నవంబర్24న చేపట్టిన ఛలో పాడేరు కార్య య క్రమాన్ని సిహెచ్‌డబ్ల్యులు అంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సంధ ర్భంగా రాజేంద్రపాలెం, డౌనూరు, కంఠారం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారు లకు సిహెచ్ డబ్ల్యుల సమస్యలతో కూడిన మెమోరాండాలని ఇచ్చినట్లు ఆయన వివరించారు. కార్యక్రమం లో బి. అచ్చి య మ్మ, బి.లక్ష్మి, జి.లక్ష్మి, త్రివేణి, మండలనాయకులు ఎస్.సూరిబాబు, రత్నకుమారి,దేవుడమ్మ పాల్గొన్నారు.

## గిరిజనవిద్యార్ధులకు వాలీబాల్‌కిట్లు పంపిణీ

### అరకుఎంపి గొడ్డేటిమాధవి,శివప్రసాద్ సాయంతో



కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త

అరకుఎంపి గొడ్డేటిమాధవి సూచనమేరకు, ఆమె భర్త నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు సాయంతో మంగళవారం నర్సీపట్నంలోని మథర్‌థెరీస్సా ఒకేషనల్ జూనియర్‌కళాశాలలోని గిరిజన విద్యార్ధులకు వాలీబాల్‌కిట్లు పంపిణీ చేసారు. ఈ సంధ ర్భంగా నేనుసైతం' వ్యవస్థాపకులు శివప్రసాద్ మాట్లాడుతూ-గిరిజన విద్యార్ధులు ఎటువంటి చెడువ్య సనాలకు లోనుకాకుండా, భవిష్యత్ లో క్రీడల్లో ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆశిస్తూ, తమవంతు సహకారంగా, ఎంపి గొడ్డేటిమాధవి సారధ్యంలో ఈ వాలీబాల్‌కిట్లు పంపిణీ చేపట్టినట్టు వివరించారు. కార్యక్రమంలో నేనుసైతం ఫౌండేషన్ డైరెక్టర్ కొరుప్రోలు ఫృధ్వీరాజ్, సలువురు విద్యార్ధులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపినేత,వర్తకసంఘఅధ్యక్షుడు వితరణ

## గురుకులపాఠశాలకు రూ.10వేల టైల్స్ అందజేత



కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త

టిడిపినాయకుడు, మండలకేంద్ర వర్తకసంఘం అధ్యక్షుడు మేడిబోయిన చక్రరావు(చిన్నా) కొయ్యూరు గురుకుల పాఠశాలకు రూ.10వేల విలువగల టైల్స్‌ను మంగళవారం అందించారు. పాఠశాలలోని విద్యార్ధులకు అందిస్తున్న చక్కని విద్యాబోధనతీరు, పాఠశాలలోగల ప్రశాంతవాతావరణానికి ఆకర్షితుడునైన తాను పాఠశాలకు ఏదోరూపంలో సాయంచేయాలన్న తపనతో టైల్సును వితరణగా అందించినట్టు దాత మేడిబోయినచిన్నా తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయుడు శేఖర్, సిబ్బంది, అలాగే గ్రామస్థుడు వజ్రపురాము పాల్గొన్నారు.

## కోసూరివారివీధిలో దేవాలయ కమిటీ సమావేశం



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారి వీధి గ్రామం లో మంగళ వారం సమరసత పౌండేషన్ ఆద్వర్యంలో కొనసాగుతున్న దేవాల య కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సమరసత పౌండే షన్ సబ్ డివిజన్ కన్వీనర్ చలుమర్తి విశ్వనా ధ్‌రెడ్డి మాట్లాడుతూ సామూహిక హారతులు, వారం వారం భజనలు,గ్రామసంకీర్తనలు, కార్తీక పౌర్ణమి దీపాల అలంకరణ వంటి పలు అంశాలుపై చర్చించారు. మండల కేంద్రంలో ఈనెల 25 తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి తరలి రావాలని విశ్వనాద్‌రెడ్డి తెలిపారు. సమరసత మండల కన్వీనరు చోడి శివకృష్ణ, కోసూరివారి వీధి గ్రామస్థులు పాల్గొన్నారు.

## 34 గ్రామాల్లో జగన్నన శాశ్వత భూహక్కు భూరక్ష సర్వే పూర్తి

### తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో 62 రెవిన్యూ గ్రామాలు పరిధిలో 34 గ్రామాలు సర్వే పూర్తి అయ్యిందని రాజవొమ్మంగి మండల తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. 34 గ్రామాల్లో 1000 మంది రైతులకు చెందిన 12 వేల ఎకరాల సర్వే చేసారన్నారు. 17 గ్రామాలకు సంబందించి భూనిర్ధారణ పూర్తి కాగా కొత్తపట్టాలు ఇవ్వడానికి ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. ఈ గ్రామాల్లో వారికి ఇక పాత పట్టాలు ఉండవన్నారు. ఈభూములను 20 సం.తరువాత అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. కాని అప్పటి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అనుమతి తప్పకుండా పొందాలన్నారు.

## వాల్తేరు డివిజన్‌లో ప్రత్యేక తనిఖీలు



విశాఖసిటీ నవంబర్ 7, ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్ రైళ్లలో డ్రైవ్ ఫర్ ఫైర్ సేఫ్టీని ప్రారంభించారు. విశాఖపట్నం , విజయనగరం , శ్రీకాకుళం తదితర ప్రాంతాలలో రైల్వే అధికారులు, సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు, ఆపిఎఫ్‌లు మండే పదార్ధల రవాణాను నిరోధించడానికి ప్రత్యేక తనిఖీలను ప్రారంభించారు. దీపావళి సమీపిస్తున్నందున రైళ్లలో మందుగుండ్లు సామాన్లు తీసుకెళ్లకుండా ఉండేందుకు డివిజన్ ప్రత్యేక స్క్వాడ్‌లను ఏర్పాటు చేసింది. రైళ్లలో మండే పదార్ధాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేదించబడింది. ప్రత్యేక స్క్వాడ్‌లు ప్రయాణికుల భద్రత కోసం కట్టుదిట్టమైన నిఘా ఉంచుతారు. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్‌ప్రసా మాట్లాడుతూ రైల్వే పోలీసులు స్టేషన్లలో ఆకస్మిక బ్యాగ్ తనిఖీలు వంటి భద్రతా చర్యలు చేపడుతున్నారని ఎవరూ పటాకులు తీసుకెళ్లవద్దని ప్రజలకు తెలియజేడానికి ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే తెలిపారు, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన శిక్షించాలన్నారు.

## పాము కాటుకు గురై మహిళ మృతి



పాయకరావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త

పొలంపనికి వెళ్ళిన మహిళా రైతు చందక సూర్యకాంతం (58) పాటు కాటుకు గురై మృతిచెందిన సంఘటన మండలంలోని నామవరంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అందించిన వివరాలిలా ఉన్నాయి. మవరం గ్రామానికి చెందిన మృతురాలు సూర్యకాంతం సోమవారం మధ్యాహ్నం పొలం పనినిమిత్తం తమ పొలంలోకి వెళ్ళగా అక్కడ ఏదో గుర్తుతెలియని విష సర్పం కాలుపై కుట్టినటు , అతట ఆమెఏదో ముళ్ళుగుచ్చుకుందన్న ఉద్దేశ్యంతో పొలంలోనే పనిచేసుకుంటు అదే రోజు సాయంత్రం ఇంటికి తిరిగిరాగా నోటి నుంచి నురగలతో కింద పడిపోయింది. ఈ విషయం తెల్సిన వెంటనే ఆమె బంధువులు , భాధితురాలు సూర్యాకాంతాన్ని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోగల తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే అపస్మారక స్తితిలోఉన్న ఆమెచికిత్స పొందుతూ సాయంత్రం మరణించినట్టు ఎస్ఐ తెలిపారు. మృతురాలి కుమా రుడు చందక భాష్కరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. శవపరీక్ష అనంతరం మృతురాలు సూర్యకాంతంను కుటుంబ సభ్యులకు అప్పటించినట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## వహీదా రెహమాన్ విశాఖ విద్యార్థి

విశాఖసిటీ నవంబర్ 7, ప్రభాతవార్త

దాదా సాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న విశాఖ మూలాలు కలిగి ఉన్న ప్రముఖ చలన చిత్ర నటి మహీదా రెహ్మాన్‌కు అభినందనలు తెలిపెందుకు మంగళవారం వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ద్వారకానగర్ దరి రాజేంద్ర నగర్ లో గల విశాఖ పౌర గ్రంధాలయం హాలు లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సంస్థ కార్యదర్శి నరవప్రకాశరావు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దక్షనాది నుంచి బాలీవుడ్ కి వెళ్లి అందం కంటే అభినయంతో నాటితరం ప్రేక్షకుల్లో గుర్తింపు పొందిన వాహీదాకు విశాఖతో అనుబంధం ఉందని చెప్పారు, ఆమె తండ్రి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారని అప్పుడు వహీదా జ్రాపురం సెయింట్ జోసెఫ్ కానె వ్వెంట్ లో చదువుకున్నారని గుర్తు చేశారు. ఆవిధంగా ఆమె నటనకు మూలాలు విశాఖ లో నే ఎర్పండయాని అన్నారు. తెలుగు లో నటించిన తరువాత బాలీవుడ్ లో ప్యాసా హిందీ చిత్రము ద్వారా తిరుగులేని నటిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఆమె ఇప్పఇ కే కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ పద్మ భూషణ పురస్కారాలు అందుకున్న వహిదా 2006 లో ఎన్టీఆర్ పురస్కారం అందుకున్నారని తాజాగా ఫాల్కే అవార్డుతో నటిగా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరిందని కొయాడారు. ఈ సందర్భంగా ఆమె పై రూపొందించిన డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిన్నారావు, డాక్టర్ బాబ్జీ, శ్రీమన్నారాయణ, హుస్సేన్, మూర్తి, పాటు ఎన్ఏడిపాల్, గాయత్రి ,ప్రభు, చాట్లా బాబురావు, డాక్టర్ సుధకర్, రజనీకాంత్ పాల్గోన్నారు.

## అమేజాన్ జిఐఎఫలో ఫ్యాషన్ 'ఫినాలే డేస్'

జగదాంబ, నవంబర్ 7, ప్రభాతవార్త

అమేజాన్ జిఐఎఫ్‌లో ఫ్యాషన్ 'ఫినాలే డేస్' రానున్న ధనత్రయోదశి, దీపావళిలు ప్రత్యేకంగా యడానికి అమేజ్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ పినాలేడేస్‌తో ఉత్తేజభరితమైన చివరిక్షణంలోని ఆఫర్స్ డీల్సఅందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. అమేజాన్ ఫాగిషన్, బ్యూటీ ఉతాశీహంగా ఉన్నాయన్నారు.న 1200కిపైగా ప్రసిద్ధిచెందిన ఫ్యాన్ సౌందర్య జనస్య, ఇబా, మేబిలైన్, మైఖేల్ కోర్స్, సీఓఎస్‌తేఎక్స్, కాడాలి, లినోపెట్రన్, ఉగర్‌కస్మెటిక్‌స, ఇంకా ఎన్నో వాటి నుండి 40 లక్షలకు స్టైల్స్ నుండి అమెజాన్‌గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో షాపింగ్ చేయవచ్చునని తెలిపారు.

## ప్రేక్షకులను మెప్పించిన హుషారైన సినీ గీతాలు




జగదాంబ, నవంబర్ 7, ప్రభాతవార్త

నటరత్న కల్చరల్ అసోసియేషన్, శారదా స్వర సంగమం సంయుక్త నిర్వహణలో మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన తెలుగు, హిందీ గీతాల సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది. సంస్థల వ్యవస్థాపకులు,గాయకుడు భయ్యాశ్రీని వాస్, గాయకుడు లోకేష్ నిర్వహణలో నగరానికిచెందిన పలువురు గాయనీ గాయకులు హుషారైన సినీ గీతాలను మధురంగా ఆలపించారు. కార్యక్రాన్ని సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి, ఫణిస్వామి,గాయకులు ఆంజనేయరెడ్డి తదితరులు కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాధురి, గీతా, పద్మిని, కవిత, క్షిస్వరూప, శ్రీదేవి, లక్ష్మీ సాత్విక,అమ్మాజీ, నాగు, నివాసరావు,రమణమూర్తి దంపతులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగు, హిందీ చిత్ర గీతాలు పాడి ప్రేక్షకులను మెప్పించారు.

## సిఎం జగన్మోహనరెడ్డిని తిరిగి సిఎంను చేయాలి



జగదాంబ, నవంబర్ 7, ప్రభాతవార్త

స్థానిక లలితానగర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ కార్యాలయంలో రెండోసారి చైర్మన్‌గా ఎన్నికైన డా.బొల్లవరపు జాన్‌వెస్లీని దేవుడు ఇంకా అత్యున్నత స్థానా లకు ఆశీర్వదించాలని కోరుకుంటు కడప జీసస్ బ్లెస్సింగ్ చర్చెస్ డైరెక్టర్, ఐసిసియాక్షన్ కమిటి ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.విజయ్‌కిషోర్ కాకినాడా జిల్లా ప్రత్తిపా డు మండలం కూసి కొండబాబు (సీయోను) ఎస్సీ నాయకులు, సస్ బ్లెస్సింగ్ చర్చెస్ మధురవాడ (విశాఖపట్నం) యూత్ కమిటి వారు మంగళవారం ఉదయం కలిసి శుభా క్షాంక్షలు తెలిపి శాలువ, బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ మరల రాబోయే రెండేళ్ళు సిఎం జగన్మోహా నరెడ్డి క్రైస్తవులకు ఇప్పటి లాగే మరింత మేలుచేసి ముఖ్య మంత్రిగా తిరిగి పదవి అధిరోహిం చేవిధంగా అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## హిందూ సమ్మేళన కార్యక్రమాలు

### సమరసత పౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనరు చలుమర్తి విశ్వనాథ్‌రెడ్డి



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో గల ఏడు మండలాల్లో ఈనెల 25 తేదీ నుండి వచ్చే నెల 23 తేదీ వరకూ ఆరు మండల కేంద్రాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందని సబ్ డివిజన్ కన్వీనరు చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈనెల 25 తేదీన రాజవొమ్మంగి, డిసెంబరు మూడో తేదీన వై.రామవరం, 10 న అడ్డతీగల, 17న రంపచోడవరం, 20న మారేడు మిల్లి, 23న గంగవరం మండల కేంద్రాలోన్ల జరిగే ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్క హిందు వు తరలిరా వాలని విశ్వనాద్‌రెడ్డి కోరు తున్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనరు చోడి శివకృష్ణ పాల్గొన్నారు.

## 90 పాఠశాలల్లో మరుగుదొడ్ల శుభ్రతకు సామాగ్రి

### యంఇఓ కె.తాతబ్బాయిదొర



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 90 పాఠశాలల్లో మరుగుదొడ్ల శుభ్రతకు మూడు రకాల సామాగ్రి మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిందని యంఇఓ కె.తాతబ్బాయిదొర తెలిపారు. బాత్‌రూమ్స్‌క్లీనర్లు 504, బౌల్ క్లీనింగ్ 672, ఎయిర్‌ప్రెస్‌నర్‌లు 392 వస్తువులు వచ్చాయని అన్నారు. సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు ఈవస్తువులను అందించడం జరుగుతుందన్నారు. టాయిలెట్ మెయింటినెన్స్ ఫండ్స్ నుండి ఈసామాగ్రి వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణువర్ధన్, సతీష్, ఆదినారాయణరెడ్డి, మంగరాజు, శ్రీనివాస్, సిబ్బంది సుజాత, ఉష పాల్గొన్నారు.

## డూప్లికేట్ ఓట్ల తొలగింపులో జాగ్రత్త వహించాలి

### సమీక్షలో జేసీ కె.ఎస్.విశ్వనాథన్

విశాఖసిటీ నవంబర్ 7, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో జాగురూకత వహించాలని ఒకటికి రెండు సార్లు పరిశీలించుకో వాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ సూచించారు. ఒకే డోర్ నెంబర్లో అధిక ఓట్లు ఉన్నా ఒకరి పేరు మీద రెండు ఓట్లు ఉన్నా బిఎల్వోలు స్వయంగా ఆయా ఇళ్లకు వెళ్లి పరిశీలించాలని చెప్పారు. అన్ని వివరాలు సరిపోయాయి అనుకున్నాకే ఓట్లను తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓట్లు తొలగింపులో సంబంధిత ఓటరు నుంచి సమ్మితి తీసుకోవాలని స్పష్టం చేసారు. చిరునామా మారినా లేదా వలస వెళ్లిపోయినా వారి వివరాలను కచ్చితంగా తెలుసుకోవాలని అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. ఉత్తర,దక్షిణ నియోజకవర్గాల పరిధిలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీల్వోలు, సూపర్ వైజర్లతో స్థానిక వీఎంఆర్డిఏ ఎరీనాలో జాయింట్ కలెక్టర్ మంగళవారం ప్రత్యేక సమీక్షా సమా వేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ ప్రకారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై ఆరా తీసీ ఓటర్ల జాబితా సవరణలో , డూప్లికేట్ ఓట్ల తొలగింపులో అనుసరించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అందరూ తప్పకుండా జాబితా రూపకల్పనలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. చిన్న తప్పు కూడా లేకుండా అత్యంత పారదర్శకతతో కూడిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు అందరూ కృషి చేయాలని జేసి పిలుపు నిచ్చారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో మనసు పెట్టి పని చేయాలని ప్రతి అంశంలపై సంపూర్ణ అవగా హన కలిగి ఉండాలని మంచి ప్రగతి కనబరచాలని హితవు పలికారు. సమావేశంలో డిఆర్వో కె.మోహా న్‌కుమార్, ప్రత్యేక ఉపకలెక్టర్లు ,తహాశీల్దార్లు ,బీఎల్వోలు , సూపర్ వైజర్లు తదితరులు పాల్గోన్నారు.

## గ్రామవాలంటీర్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

### మండలపరిషత్ అభివృద్ధిఅధికారి లాలంసీతయ్య

కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త

మండలంలోని రాజేంద్రపాలెం, కేవళ్లు, మూలపేట పంచాయితీల్లో ఖాళీగా ఉన్న గ్రామవాలంటీర్ పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్ధులనుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. రాజేంద్రపాలెం పంచాయితీలోని 11,13 క్లస్టర్‌లకుగానూ, రేవళ్ల పంచాయితీలో 10వ క్లస్టర్‌కుగానూ, అలాగూ మూలపేట పంచాయితీలో 14వ క్లస్టర్‌కు గానూ ధరఖాస్తులు కోరుతున్నట్టు వివరించారు. ఈనెల8నుండి 10వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవచ్చునని, 13న పరిశీలనలు జరిపి, 14న ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ వివరించారు. అర్హులైన అభ్యర్ధులు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## శ్రీప్రకాష్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా జరుగుతున్న రిమ్‌జిమ్ పోటీలు



పాయకరావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త

శ్రీప్రకాష్‌విద్యాసంస్థలలో గత రెండురోజులుగా జరుగుతున్న రిమ్‌జిమ్ పోటీల్లో భాగంగా ఆ విద్యాసంస్థల విద్యార్థులు నిర్వహించిన ఉల్లాసంగా ఉత్సాహంగా కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను అలరించాయి. ఆ విద్యాసంస్థల ఆవరణలో రెండోరోజు మంగళవారం జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు లలితకళల విభాగంలో మట్టితో బొమ్మలు తయారు, సామాజికంగా ఉపయోగకరమైన ఉత్పాదక ప్ర క్రియతో పాటు పోస్టర్ మేకింగ్, థియేటర్ ఆర్ట్స్ భాగంలో యోగా, ఏకపాత్రాభినయం, బృందగాన పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇంకా విద్యార్థులు సాహిత్య విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో కధలు చెప్పటం, ధలురాయటం, బొమ్మను చూసిన మీదట దాని గురించి విశ్లేషించటం,స్పెల్‌బి, ఖోఖో వాలీబాల్ వంటి వివిధ రకాల పోటీలను నిర్వహించారు. శ్రీప్ర కాష్ విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యారు ్ధలు పలువురు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణికి ఘనసన్మానం

### -సేవలు ప్రశంసనీయం - మండల వైసిపి కన్వీనర్ ఎస్.రామకృష్ణ, - యంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.సుజి సేవలు ప్రశంసనీయమని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పిహెచ్‌సిల కమిటీ చైర్మన్, యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణిగా మూడేళ్ళపాటు విశిష్ట సేవలను అందించి పిజి చదువుల నిమిత్తం వెళ్తున్న సందర్భంగా మంగళవారం పిహెచ్‌సి వద్ద డా.సుజికి ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాత్రి పగలు సేవలను అందించడంలో డా.సుజి చాలా మంది ప్రాణాలను కాపాడారన్నారు. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ మాట్లాడుతూ స్థానికంగా నివాసం ఉండి రోగులకు అత్యవసర వైద్యసేవలను డా.సుజి అందించారని, మరింత ఉన్నతస్థాయిలో ఈప్రాంతానికి వచ్చి వైద్యసేవలను అందించడానికి కృషి చేయాలన్నారు. వైసిపి జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు మాట్లాడుతూ పోన్ చేస్తే వెంటనే వైద్యసేవలకు అందించే వైద్యాధికారిగా ప్రజల మన్ననలను పొందారన్నారు. వైద్యసిబ్బంది సమస్యల పట్ల డా.సుజి వెంటనే స్పందించడం జరిగిందని హెల్త్‌అసిస్టెంట్ కంచెం శ్యామూల్ అన్నారు. డా.సుజిని యంపిపి వెంకటలక్ష్మి, రామకృష్ణ, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్ మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైసిపి నేత శింగిరెడ్డి రవిలు శాలువాలను కప్పి పూలమాలలను వేసి సన్మానించారు. రాజవొమ్మంగి, లాగరాయి పిహెచ్‌సిల వైద్యులు డా.ఉషశ్రీ, డా.రవీంద్ర, డా.సుష్మ, వైద్యసిబ్బందిలు డా.సుజిని సన్మానించి జ్ఞాపికలను అందించారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్ అడిసినల్ ఎస్ఐ యం.యస్. యన్.రాజు, కిషోర్, గంగాధర్‌లు డా.సుజిని సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైసిపి నేత శింగిరెడ్డి రవి, డా.యామిని ప్రియ, డా.ఉషశ్రీ, డా.రవీంద్ర, డా.సుష్మ, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, సిహెచ్‌ఓ పద్మావతి, యంపిహెచ్‌ఇఓ లక్ష్మణరావు, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి, హెచ్‌విలు చిన్నయ్యమ్మ, లక్ష్మమ్మ, రమాబాయి, స్టాఫ్‌నర్స్‌లు శిరీష, నాగలక్ష్మి, సత్యవేణి, ఫార్మాసిస్టులు దుర్గ, అర్జున్, జూనియ ర్ అసిస్టెంట్ సుకుమార్, మణిదీప్, ఎల్‌టిలు సత్యనారాయణ, విశ్వారెడ్డి, నాగేశ్వరరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, సాగిన లక్ష్మయ్య, పద్ధరాజు, ఆరోగ్యమిత్ర రాజబాబు, యం.యల్‌హెచ్‌పి లు రమ్య, కుమారి, మురళి, లక్ష్మి, భవాని, సరస్వతి అటెండర్ పి.రమణ, ఎఫ్ఎన్ఓ కాకర భవాని, ఏఎన్ఎమ్‌లు, ఆశలు, పీడర్ అంబులెన్స్‌సిబ్బంది పాల్గొన్నారు.


వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

### అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## యనమల దివ్యకు ఘన స్వాగతం



అన్నవరం, నవంబర్ 7, ప్రభాతవార్త

తొండంగి యండలం సీతారామపురం లో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. న తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి యనమల దివ్య షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నినాదంతో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన సునామీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొట్టుకొని పోతుందన్నారు. ఈకార్యక్రమంలో పోల్నాటి శేషగిరిరావు ఎస్ఎల్ రాజు మోతు కూరి వెంకటేష్ యనమల శివరామకృష్ణ యనమల నాగేశ్వరరావు తొండంగి మండల టిడిపి చొక్కా అప్పారావు పేకే టి హరికృష్ణ కోడా రమణ జనసేన నాయకులు బెండ పూడి నాయుడు తేనే నాగ శేషమురాలశెట్టి సత్తిబాబు కొయ్యా కేశవ్ బంటుపల్లి అన్వేష్ సారిపిల్లి బాబు రావు పెండ్యాల సూరిబాబు, పెండ్యాల శ్రీను సారిపల్లి సూర్యారావు బుద్దాల ఏతిమాని వుంగా బాబు రావు లోవరాజు నాగ సత్తిబాబు శ్రీను, ప్రసాద్ టిడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై జరుగుతున్న దాడులను అరికట్టండి

### -అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

పాలస్టీనా పై ఇజ్రాయిల్ చేసు_్తన్న దాడులను ఆపాలని దీనికి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం కృషి చేయాలని అలాగే భారత ప్రభుత్వం యొక్క వైఖరి పాస్టీనా పై ఇది వరకు ప్రభుత్వాలు చెప్పట్టిన వైఖరి పునరుద్ధరించాలని కోరుతూ విశాఖ ముస్లిం కమ్యూనిటీ లు పౌర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విశాఖ నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈసందర్భంగా సీనియర్ పాత్రికేయులు షేక్ జుబెర్ ప్రగతిశీల మహిళ సంఘం కార్యదర్శి లక్ష్మీ మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి నిర్ణయాలకు అనుగుణంగా పాలస్తీనా బుబగల నుంచి ఇజ్రాయిల్ పూర్తిగా వైదొలగాలని భారత్ ప్రభుత్వం తన తటస్థ వైఖరి ని విడనాడి పాలస్తీనా ప్రజలకు సంపూర్ణ మాద్దతు ప్రనకటించి అనిరకల సమాయ సహకారాలు అందించాలని కోరారు. ఆమెరికా మద్దతుతో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ అత్యంత భయానకమైన దాడులకు పాల్పడుతూ నరమేధం సాగిస్తూ పసి పిల్లలను వృద్ధులను మహిళలను చంపుతుంది అని వివరించారు. పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టల్సిన బాధ్యత ప్రతిఒకరిపై వుందని ప్రతి ఒక్కరూ సామాజిక బాద్యతగా భావించి పాలస్తీనాలో శాంతి కోసం ప్రతి ఒక్కరూ తమ మద్దతు తెలిపాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నేతలు పాత్రికేయులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి

### -ప్రజాపార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాజు గౌడ్ యాత



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయకూడదని జరుగుతున్న ఉద్యమానికి నేటి తో వంద రోజులు అయిన సందర్భంగా నవంబర్ 8న జరగబోవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల బందుకు ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ తన సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాజుగౌడ్యాత పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలియజేశారు. కేం ద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోగల ఏకైక స్టీల్ ప్లాంట్ పబ్లిక్ రంగ సంస్థ గానే ఉంచాలని ప్రాంతంలో గల నిరు ద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని బుధవారం జరగబోవు విద్యాసంస్థల బందుకు విద్యార్థి సంఘాలతో పాటు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మరియు ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ పూర్తిగా పాల్గొంటారని ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాయమని తెలియజేశారు. ఉదయం జీవీంఎసీ గాంధీ విగ్రహం దగ్గర 10గంటలకు నల్లజెండాలతో తమ నిరసన తెలియజేస్తామని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ నాయకురాలు ప్రధాన కార్యదర్శి ఎద్దు శ్రీలక్ష్మి తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశంలో పార్టీ నాయకులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు , అధ్యక్షులు కర్రి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు,

## గొబ్బిలమడుగు అసంపూర్తి రహదారిపై సర్పంచ్ పిఓకు అర్జీ



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం..గొబ్బిలమడుగు గ్రామాలు మద్య కొండప్రాంతంలో 1100 మీటర్లు రహదారి అసంపూ ర్తిగా ఏడేళ్ళపై వదిలివేసారు. ఈవిషయంపై ఇటీవల రూ.1కోటి ఉపాధిహామీ నిధులుతో పనులు ప్రారంభం జరిగింది. అటవీశాఖ అధికారులు అభ్యం తరాలతో ఈరహదారి ఆగిపోయింది. ఈసమస్యపై 6తేదీన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్కు సర్పంచ్ సవిరాల చంద్రుడు అర్జీని ఇచ్చారు. మంగళవారం రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో పిఓ సూరజ్గనోరేకి సర్పంచ్ సవిరాల చంద్రుడు అర్జీని ఇవ్వడం జరిగింది. ఈ రహదారి సమస్య తీరితే రాజవొమ్మంగి.. అడ్డతీగల మండలాల మద్య రాకపోకలకు సులువుగా ఉంటుందని సర్పంచ్ చంద్రుడు పిఓకు వివరించారు. సమస్యను పరిష్కరించగడం జరుగుతుందని పిఓ హామీ ఇచ్చారన్నారు.

## ఆంజనేయస్వామికి వెండి హస్తం బహూకరణ



అగనంపూడి, నవంబర్ 7, ప్రభాతవార్త

లంకెలపాలెం జంక్షన్ లోని 79వ వార్డు ఆభయాంజనేయ స్వామి వారికి లంకెలపాలెం గ్రామానికి చెందిన పూసరపు కాశీ విశ్వనాథ్ దంపతులు వారి కుమార్డు సాయి ఆవినాష్ 20వేల రూపాయలు ఖర్చుతో వెండి హస్తం చేయంచి మంగళవారం బహుకరించారు. ఈసందర్భంగా కమిటీ వారికి స్వాగ తం పలికారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు మాట్లాడుతూ వార్షికోత్సవ సమయంలో మాట్లాడుతూ వార్షికోత్సవ సమయంలో స్వామి వారికి ఈ ఆభరణం చేయించడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు సూరపనేని శ్రీనివాసరావు, రాఘువాపురపు శ్రీనివాస్కుమార్, తురషాల నరసింహారావు, బలివాడ మహేశ్వరరావు, కామిశెట్టి సాంబశివరావు, స్థానిక జనసేన నాయ కులు, సుందరపు శ్రీనివాసరావు ఎలమంచి రమణబాబు తణుకు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.









**ప్రముఖ వ్యాపారవేత్త, ఉత్తరాంధ్ర హేచరీస్ చైర్మన్ దాసరి శ్రీనివాస్ జన్మదినోత్సవ వేడుకలు ప్రముఖ వైద్యులు, రొయ్యపిల్లలు ఉత్పత్తి కేంద్రాల ప్రతినిధులు, వ్యాపార వేత్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ గొర్లె మహేష్, వైయస్ఆర్సిపి నాయకులు రామారావు, లంకవాని పాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, నాయుడు బాబు, సూర్యనారాయణ, రాజేష్, వాల్తేరు క్లబ్ మెంబర్స్, బోట్ ఓనర్స్ ప్రతినిధులు, హరిబాబు సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.**

## 'సీఖోపైసోకి భాషా' నిర్వహించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

జగదాంబ, నవంబర్ 7, ప్రభాతవార్త

కోటక్ మ్యూచువల్ ఫండ్, రంగల్లోని సెంట్రల్బోర్డు ఆఫ సెకండరీ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో తన న్వెస్టర్ ఎడ్యుకేషన్ అవగాహన క్యాక్రమం 'సీఖోపైసోకి భాషని నిర్వహిస్తుంది. ఉపాధ్యాయుల ఆర్థిక అవగాహన వృద్ధిని పెంపొందించే లక్ష్యంతో విస్తృతమైన విద్య మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆర్థిక అక్షరాస్యతకు మార్గం సుగమం చేయడానికి ఈ కార్యక్రమం నిర్దేశించబడింది. ఏపిలోని 1050 మందికిపైగా సిబిఎస్సీ ఉపాధ్యాయులు విశాఖపట్నంలోని 525 మందికి పైగా ఉపాధ్యాయులకు ఆర్థిక అక్షరాస్యత గురించి అవగాహన కల్పించడం విద్యావంతులను చేయడం ఈ కార్యక్రమం లక్ష్య ం. వీరిలో, 50 శాతం స్త్రీలు ఉండవచ్చని అంచనా వేయబడింది. ఇది సమానమైన వృద్ధి అభివృద్ధిని ప్రోత్ సహిస్తుంది. ఈ కార యక్రమంలో భాగంగా , సెంటర్ ఫర్ ఇన్వెస్టమెంట్ ఎడ్యుకేషన్ అండ్ లెర్నింగ్ నుండి 500 మందికి పైగానిష్ణాతులైన శిక్షకులను కోటక్ మ్యుచువల్ ఫండ్ తీసుకువచ్చింది.

## కార్పొరేటర్ తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి

విశాఖసిటీ నవంబర్ 7, ప్రభాతవార్త




ఆయనొక కార్పొరేటర్. వార్డు ప్రజలు సమస్యలు పరిష్కరించాలి. వార్డు సమస్యలను, ప్రజాసంక్షేమ కార్య క్రమా లను పట్టించుకోరు. కేవలం వ్యవహారాలు తోనే నిత్యం బిజీబిజీగా ఉంటారని జీవిఎంసీ 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పై ఆరోపణలు , విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన వ్యవహరిస్తున్న తీరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు . మంత్రులుగాని విఐపీలు వస్తే వారి కాన్వాయిలో అతని కారు ఉండాల్సిందే తన కారు ప్రోటోకాల్ కార ని ఎమ్మెల్యే చెప్పారని పోలీసులను సైతం ప్రక్కకు తప్పుకొనే విధంగా ఉంటుంది ఆయన ప్రవర్తన. తన వ్యాపారాలు చేస్తూ రాజకీయాలలో కి వచ్చారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్నా తరువాత వాసుపల్లి టీడీపీ నుండి వైసీపీ కి వెళ్ళిపోవడంతో భాస్కరరావు కూడా వైసీపీ తీర్థ ం పుచ్చుకున్నాడు. వైసీపీ దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్కి అంతా తానై నడిపిస్తూన్నాట్లు వ్యవహరించడం తో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు కొంత దూరంగా నే ఉంటూన్నారు. 35 వ వార్డులో ఎవరైనా ఇళ్లకట్టుకోవాలనుకుంటే సార్ అనుగ్రహం ఉండాల్సిందే లేదనంటే వాళ్ళ ఇంటి ప్లాన్కూడా తీసుకోలేరని వార్డులో ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. ఈ మద్యకాలంలో సీపీఎం బస్సు యాత్రలో కూడా సీపిఎం మాజీ కార్యదర్శి మధు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, తెలుగురాష్ట్రాల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రకటించకపోవడం, టిక్కో ఇళ్ళ ఇవ్వడం లేదని ఎమ్మెల్యేకి ప్రశ్నిస్తే కార్పొరేటర్ ఒంటి కాళ్ళపై లేస్తు ఈ బాధలు పడలేకపోతున్నామని అన్నట్లు మధుతెలిపారు. వారు పార్టీ లోనే వ్యతిరేకత చూస్తే ఆసీలు కూడా అడ్డగోలుగా వసూలు చేస్తూ కార్పొరేషన్ యొక్క ఆదాయానికి గండి కొడుతున్నారని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోజు మధు ఎద్దేవా చేసారు. తన వార్డులో జీవిఎంసీ అధికారులు సైతం అయ్యగారి ఆదర్లును బరించలేకపోతున్నామని అనుకుంటున్నాట్లు గుసగుసలు వినిపిస్తూన్నాయి.

## చంద్రబాబుతోనే అభివృద్ధి

### భైరెడ్డి పోతన్న రెడ్డి




విశాఖసిటీ నవంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో 20 వార్డు చిన్నవాల్తేరు రజక వీధి అప్పలమ్మగుడి వద్ద నుండి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటి కార్యక్రమం భైరెడ్డి పోతన రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఇవ్వబోయే పధకాలను ప్రజలకు వివరించారు. పోతన్న రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం సమానంగా ఇవ్వడం తెలుసు అని ఆయన తప్ప ఇంక ఎవరు ఈ రాష్ట్రాన్ని బాగుచేయ్యలేరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు జి.వి.రామచంద్రరావు, మురళి, దేము దుబాబు, గోపి, అప్పలనరసయ్య, శ్రీను, హరి, రాజు, వెంకటరావు తదితరులు పాల్గోన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

### -జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ ట్రెన్ ప్రమాదంలో మృతి చెందిన ఎన్ గౌరీశంకర్ హెచ్ జి నెం 96, తల్లి అప్పలకొండకు ఉమ్మడి విశాకపట్నం జిల్లా లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు వేతనం రూ. 3,87,660 నగదు చెక్ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్సను ఆర్థిక సహాయంగా అందజేస్తారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనధికారి బి శారద, సీనియర్ అసిస్టెంట్ డి భవానీ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలందరినీ ఏకం చేద్దాం

### -బీసీ ద్రోహి జగన్రెడ్డిని- బంగాళాఖాతంలో కలుపుదాం
### - జగన్రెడ్డి బీసీ ద్రోహాన్ని ఎదుర్కోవడమే లక్ష్యంగా టీడీపీ బీసీ నేతల సమావేశం

విశాఖసిటీ నవంబర్ 7, ప్రభాతవార్త

నాలుగున్నరేళ్ల జగన్రెడ్డి పాలనలో బడుగుబహీన వర్గాలు ఘోరాతి ఘోరంగా అణిచివేయబడ్డాయని వారి నిధులు లాక్కుని ఉద్యోగాలు లాక్కుని ఉపాధి అవకాశాలు దూరం చేసి వారిని ఉద్ధరించారని జగన్రెడ్డి చెప్పుకోవడం అత్యంత దుర్మార్గమని టీడీపీ నాయకులు దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన బీసీనేతల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో బీసీల చదువులను జగన్మోహన్రెడ్డి దూరం చేసి వారిని అణచివేసేందుకు ప్రయత్నిస్తుడన్నారు.

ఈ మేరకు అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే విశాఖ జిల్లా వ్యాప్తంగా ఉండే అఖిలపక్షాలు, కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావే శాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బుద్దానాగ జగదీశ్వరరావు, శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు (గణబాబు) శాసనమండలి సభ్యులు దువ్వారపు రామా రావు, మాజీ ఎమ్మె ల్యే పీలా గోవింద సత్యన్నా రాయణ, భీమిలి నియోజ కవర్గ ఇంచార్జీ కోరాడ రాజబాబు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇంఛార్జి గండిబాబ్జి పాల్గో న్నారు. త్వరలో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశాలను పుత్తి కోటేశ్వర రావు, బీసీ సెల్ విశాఖ జిల్లా అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్ సమ న్వయం చేసు కోవాలని సూచించారు. బీసీ సెల్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి అనసూరి మధు సూదన్, తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE XIV ADDL CHIEF JUDGE, CITY CIVILC OURT AT: HYDERABAD**
**O.S.NO: 505/2023**

BETWEEN
1) Sri. Ratan Chand Potluri
2) Mr. Ravi Chand Potluri ...Plaintiffs

AND
1) The Greater Hyderabad Municipal Corporation
Rep by its Commissioner
Lower tank bund, Hyderabad
2) The Tahsildar,
Ranasthalam Mandal,
Srikakulam dist, Andhra Pradesh
3) All concerned ...Defendants

Please take notice that the above named Plaintiffs have filed the above said OS to declare them as legal heirs of the Deceased Sri. Prem Chand Potluri and Smt. Tanya who are died on 18.04.2019 and 15.09.2020 respectively and if anybody has got any objection for the same, they may file their objections on 13.12.2023 before the above mentioned Hon'ble Court at 10.30 AM and if no objection is received on that day, then the Hon'ble Court will decide / adjudicate the matter on merits.

// By Order of the Hon'ble Court //

M/s. V.S.R.M.V.PRASAD SANAKA
Pesara Narsi Reddy
Muddam Vishal Reddy
Advocates
FLAT NO.206, Anuradha Apartments,
H.NO.8-3-982/5, Srinagar Colony
Yellareddyguda, Hyderabad-73.
Phone: 9951097468
(COUNSEL FOR THE PLAINTIFFS)


## నికాన్ జెడ్ ఎఫ్ కెమెరా పోర్ట్ఫోలియో పటిష్టం

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఇమేజింగ్ టెక్నాలజీ లీడర్ అయిన నికాన్ కార్పొరేషన్ 100శాతం అనుబంధ సంస్థ నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ ఎంతో ఆసక్తిగా ఎదురుచుస్తూన్న నికాన్ జెడ్ ఎఫ్ ని విశాఖపట్నంలో ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్యలో జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. నికాన్ ఇండియా తన మిర్రర్లెస్ కెమెరా లైనఫ్ని ఈ హైబ్రిడ కెమెరాను విడుదల చేయడంతో పటిష్టం చేసింది. ఇది మీడియాగ్రఫీ ఫోటోగ్రఫీ కళనున పునర్నిర్వచించటానికి నిర్దేశించబడింద. ఇమేజింగ్ ల్యాండ్ స్కేప్ ను విప్లవాత్మకంగా మార్చడా నికి నికాన్ జెడ్ ఎఫ్ పూర్తి ఫ్రేమ్ సెన్సార్ ఎక్స్పీడ్ 7 ఇమేజ్ ప్రాసెసింగ ఇంజిన్ నికాన్ మిర్రర్లెస్ ఫ్లాగ్షిప్ ఉత్పత్తులు నికాన్ జెడ్ 9, జెడ్ 8 తో సమానంగా ఉండే అత్యున్నత ప్రమాణాలను కలిగి ఉంది. నికాన్ ఇండియ ఇప్పుడు దీపావళి సందర్భంగా లీనమయ్యే పండుగ ప్రచారాన్ని కూడా ప్రారంభించింది.


**వార్త రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993



## ప్రచారం చేస్తున్న వార్డు మహిళా అధ్యక్షురాలు



అగనంపూడి, నవంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం 79వ వార్డు కుమ్మరి వీధిలో ఇంటింటి ప్రచారం చేసిన 79వ వార్డు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భావని, 79వ వార్డు మహిళా కమిటీసభ్యురాలు దేవి, పార్వతి పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత ్వం చేస్తున్న సామాజిక సాధికారత యాత్ర గురించి ఎస్సీ ఎస్టీ సప్లైను బీసీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ ఎస్టీ లకు బీసీలకు ఖర్చు పెట్టకుండా వేరే సంక్షేమ కార్యక్రమాలకు బదులు ఇస్తూ ఎస్సీ ఎస్టీలపై బీసీలపై వైసీపీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది. ఈ వైసీపీ ప్రభుత్వానికి ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర చేసే అర్హత లేదంటూ అధ్యక్షురాలు కనకభవానీ డిమాండ్ చేశారు.

## మండలంలో 7,059 ఆయుష్మాన్ భారత్... .డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ సంరక్షణ కార్డులు



### : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 16సచివాలయాల పరిధిలో గల 19 పంచాయతీల ప్రజ లకు ఆయుష్మాన్ భారత్. డా.వైయస్ ఆర్ ఆరోగ్య సంరక్షణ పథకంలో 7059 కార్డులు వచ్చాయని యంపి డిఓ యల్ .యా దగిరేశ్వరరావు తెలిపారు. సచివాలయాల వారీగా ఇలా ఉన్నాయి. వాతంగి.487 కార్డులు, లోదొడ్డి 192, బడదనాంపల్లి 432, చికిలింత 560, వం చంగి. 238, జడ్డంగి 488, రాజవొమ్మంగి.1 పరిధిలో 991కార్డు లు, రాజవొమ్మంగి.2 పరి ధిలో 441 కార్డులు, అమీనాబాద్ 332 కార్డులు, చెరుకుంపాలెం 309 కార్డులు, శరబవరం 392, గడుఒకుర్తి 336, లబ్బర్తి 638, తంటి కొండ 351, కింద్ర 468కార్డులు, దూస రపాము.. 404 కార్డులు వచ్చాయన్నారు,. పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ ఎంలు పర్యవేక్షణ లో వలంటీర్లు ఇంటింటా ఈ ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తారన్నారు. రూ.5లక్షలు లోపు వైద్యసేవలను పొందవచ్చునని యంపిడిఓ వెల్లడించారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
అనకాపల్లి బ్రాంచ్, డి.నెం.14-9-1, సాగి సుబ్బరాజు వీధి, అనకాపల్లి-531001.

**ఋణగ్రహీత కొరకు నోటీసు**
(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీమతి నల్లాల హారిక, భర్త. నల్లాల సత్తిబాబు, ఫ్లాట్ నెం.బి3, సాయి పద్మాలయ టవర్స్, ఉడ్పేట, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531001.
సహ-ఋణగ్రహీత : శ్రీమతి పాలరాటు జ్యోతి, భర్త. కర్రి నాగ శేఖర్, ఇంటి నెం.12-4-90/1, పుడిమడక రోడ్డు, సెల్ టవర్ దగ్గర, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531001.
హామీదారు : శ్రీ నల్లాల సత్తిబాబు, తండ్రి. లేటు అప్పారావు, ఫ్లాట్ నెం.బి3, సాయి పద్మాలయ టవర్స్, ఉడ్పేట, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531001.

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, అనకాపల్లి బ్రాంచ్, అనకాపల్లి జిల్లా నుండి మంజూరు చేయబడిన ఖాతా నెం.39080600008634 శ్రీమతి నల్లాల హరిక గారి పేరున కలదు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.19.10.2023** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.11.10.2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.11,05,506/- ప్లస్ జమకూడని వడ్డీ రూ.32,238.11 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.11,832.14 పై ప్లస్ తేది.14.10.2023** నుండి వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

ఇప్పుడు అనకాపల్లి జిల్లా-531001, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్, అనకాపల్లి జోన్, ఇప్పుడు జివిఎమ్సి యొక్క పరిధిలోని, అనకాపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అనకాపల్లి వద్ద గల జి ఎమ్ వార్డు, యేటి అవతల ఖండం, సర్వే నెం. 27/1 ప్రకారం 220.05 చ॥గ॥లు / 184.366 చ॥మీ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. **హద్దులు : తూర్పు** : నల్లాల సత్తిబాబు మరియు ఇతరులు (ధరఖాస్తుదారులు) గార్లకు చెందిన స్థలం, **ఉత్తరం** : 20 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : పలక రమణమూర్తి, తండ్రి. లేటు సింహాచలం గారికి చెందిన స్థలం, **దక్షిణం** : పలక సూరిబాబు గారికి చెందిన స్థలం. **కొలతలు : తూర్పు నుండి పడమర** : 27 అ॥లు / 8.22 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం** : 73.6 అ॥లు / 22.40 మీ॥లు,

MOD దస్తావేజు నెం.4363/2018 తేది.09.08.2018 ప్రకారం

తేది : 07.11.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : అనకాపల్లి బ్యాంక్ ఆఫ్ బరోడా

## డాక్టర్స్‌కు శిశు సంరక్షణ దినోత్సవ సమావేశం



పీఎం పాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయ సమావేశ మందిరంనందు డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట శేషమ్మ వారి అధ్యక్షతన డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమక్షంలో జిల్లాలో గల గవర్నమెంట్ ఆసుపత్రులు కెజిహెచ్, విజిహెచ్ ప్రైవేటు ఆసుపత్రుల గైనకాలజిస్టు, పిడియాట్రిక్స్ స్పెషలిస్ట్ డాక్టర్స్‌కు శిశు సంరక్షణ దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ శిశు సంరక్షణ దినోత్సవం యూరోప్‌లో 1990 మొదట్లో శిశు మరణాల రేటు తగ్గించటానికి చర్యలు తీసుకోవడంలో, అవగాహన కల్పించేందుకు నవంబర్ 07వ తేదిన శిశు సంరక్షణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు. తర్వాత అమెరికా, మిగతా దేశాలు కూడా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. నవజాత శిశువులలో రోగ నిరోధక శక్తిని పెంపొందించటానికి, శిశు మరణాల రేటు తగ్గించటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించటమే దీని ముఖ్యోద్దేశ్యం అని తెలిపారు. తదుపరి డా.ఎం.ఎస్.రాజు, హెచ్ఓడి పిడియాట్రిక్స్, కెజిహెచ్ వారు మాట్లాడుతూ చిన్నారులలో కలిగే చిన్న చిన్న వ్యాధులను తల్లి గుర్తించి వైద్యం చేయించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించాలని తెలిపారు. తదుపరి డా.షర్మిల, గైనకాలజిస్ట్, కెజిహెచ్ వారు మాట్లాడుతూ శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని తల్లి గర్భిణీగా ఉన్నప్పుడే బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని బర్త్ ప్లానింగ్ గురించి ముందుగానే ప్రిపేర్ అవ్వాలని తెలిపారు. పి.వెంకటేశ్వరి, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐసిడిఎస్ వారు మాట్లాడుతూ శిశు సంరక్షణ అనేది తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటుందని, శిశువుకు తల్లిపాలే కాకుండా వీనింగ్ ఫుడ్ కూడా అందించడం ద్వారా శిశువు ఎదుగుదల ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. డా.ఎస్.జీవనరాణి మాట్లాడుతూ చంటిపిల్లలలో సమయానుకూలం బట్టి వ్యాధిది నిరోధక టీకాలు వేయించాలని, ప్రస్తుతం ఐఎంఆర్ రేట్ (శిశు మరణాల రేటు) మనజిల్లాలో అక్టోబర్ నాటికి 4.98 ఉందని రాష్ట్రంతో పోల్చుకుంటే ఆంధ్ర రాష్ట్రానికి 10 గా ఉందని, ఎంఎంఆర్ రేట్ (మాతృ మరణాల రేటు) జిల్లాలో అక్టోబర్ నాటికి 78.7 ఉందని, ఇది తగ్గించుకొనుట వలన శిశు రక్షణ పెరుగుతుందని, అనేక అవగాహన సమావేశాల ద్వారా తెలియచేస్తున్నామని తెలిపారు. తదుపరి డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట శేషమ్మ వారు మాట్లాడుతూ శిశు సంరక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 7న జరుపుకుంటున్నామని తెలియచేశారు. పేషెంట్స్ రక్షణ చట్టాలు కోసం, పిసి, పిఎన్‌డిటి యాక్ట్ గురించి, కన్స్యూమర్ ప్రొటెక్షన్ చట్టం గురించి, లేబర్ రూమ్ లో బయో మెడికల్ వేస్ట్ గురించి ఆసుపత్రుల వారందరికి అవగాహన కల్పించారు. పేషెంట్ రిపోర్ట్స్, స్టోరేజ్ గురించి, మెడికల్ నెగ్లిజెన్స్ గురించి చట్టంలో గల విషయాలను, సీసీటీవీ ఫుటేజ్, బర్నింగ్ ఇంజురీస్, ఆర్ఎంఓ నిధులు, ఎంఎల్‌సి కేసులు గురించి పలు చట్టాలు గురించి డాక్టర్స్ అందరికి వివరించి అవగాహన కలుగచేసారు. ఈ సమావేశంలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, బి.నాగేశ్వర రావు డెమో, డా.పి.చక్రవర్తి, పిడియాట్రిక్స్ ప్రొఫెసర్, డా.శరణ్య, గైనకాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐ.మనోరమ, డిపిహెచ్ఎన్ఓ, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓలు ప్రైవేటు ఆసుపత్రుల గైనకాలజిస్టు, పిడియాట్రిక్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ రెండు రోజులు ఏజెన్సీ పర్యటన



పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.డి.వి.జి. శంకరరావు ఈనెల 8,9 తేదీలలో పాడేరు అరకువ్యాలీ మండలాలలో పర్యటిస్తున్నారని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మంగళవారం వెల్లడించారు. 8న ఉదయం 10 గంటలకు మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం పాడేరు మండలం లింగాపుట్టు గ్రామాన్ని సందర్శించి అక్కడ గిరిజనులతో ముచ్చటిస్తారు. మ.12 గంటలకు లింగాపుట్టులో బయలు దేరి పి.ఎం.ఆర్.సి. అతిథి గృహానికి చేరుకుంటారు. మ.2 గంటలకు ఐటిడిఏ కార్యాలయపు సమావేశ మందిరంలో అధికారులతో అట్రాసిటీ కేసులు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తారు. సా.5 గంటలకు పాడేరులో బయలుదేరి అరకువ్యాలి ఎపిటిడిసి అతిథిగృ హానికి చేరుకుంటారు. సాయం త్రం 5.30 గంటలకు స్థానిక గిరిజన నేతలు, గిరిజన సంఘాల నేతలతో ముచ్చటిస్తారు. 9వ తేదీ ఉదయం 9 గంటలకు మండలంలోని ఒక గిరిజన గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో సమావేశ మవు తారు. అనంతరం 11 గంటలకు గిరిజన మ్యూజియంను సందర్శిస్తారు. తిరిగి మ.12.30 గంటలకు అతిథి గృహానికి చేరుకుని భోజనం అనంతరం విజయనగరం బయలుదేరి వెళతారు.

## జాతీయ రహదారి గ్రీన్‌ఫీల్డ్ హైవే.. బాధిత ఆదివాసీలకు నష్టపరిహారం ఇప్పించాలి

### హైవేకు అనుకోని ఉన్న ఆదివాసీ గ్రామ ప్రజల కోసం సర్వీస్ రోడ్ నిర్మించాలి: ఐ.టి.డి.ఏ పి.ఓ వి.అభిషేక్‌కు వినతిపత్రాన్ని అందజేసిన పి.అప్పలనర్స



పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

జాతీయ రహదారి బాధిత నిర్వాసితులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని, జాతీయ రహదారి భూసేకరణ అధికారి, పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్‌కు సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స వినతిపత్రాన్ని అందజేశారు. విజయనగరం నుండి రాజమండ్రి వరకు జాతీయ రహదారి (ఎన్హెచ్ 156ఇ) గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల, జికెవీధి, కొయ్యూరు, రాజవొమ్మంగి 11 మండలాల్లో రహదారి నిర్మాణ పనులను గుత్తేదారులు ప్రారంభించి 30% పనులు పూర్తి చేశారు. ముఖ్యంగా జిరాయితీ పట్టా భూమి, అటవీ పోడు భూములు కలిపి సుమారు 50 ఎకరాలు రహదారికి ఇరువైపులా ధ్వంసం చేశారు. ఆదివాసీలకు అటవీ పోడు భూములే ప్రధానమైన జీవనాధారం. కాఫీ తోటలు, వరి, రాజ్మా చిక్కుడు, పసుపు పంట సుమారు 1500 మంది సాగుచేస్తున్నారు. 2005 సంవత్సరాని కన్నా ముందు అటవీ ప్రాంతంలో జీవిస్తున్న, సాగుచేస్తున్న ఆదివాసీలకు వ్యక్తిగత, ఉమ్మడి అటవీ యాజమాన్యపు హక్కును కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. 10 ఎకరాలకు తక్కువ లేకుండా వ్యక్తిగత అటవీహక్కు పత్రాలు జారీ చేయవలసిన అధికారులు హక్కు పత్రాలు లేవని మాయమాటలు చెప్పి బలవంతంగా లాక్కొన్నారు. త్రాగునీరు పైపు, గ్రామ దేవాలయాన్ని కూడా ధ్వంసం చేశారు. జి.కె.వీధి మండలం, పెదవలస పంచాయితీ (4), సంకడ పంచాయితీ (6), రింతాడ పంచాయితీ (4), జి.మాడుగుల మండలం, ముల్మట్టు గ్రామం, వంజరి పంచాయితీ, చిన్నకాండ్రగడ్డ గ్రామం కొయ్యూరు మండలాల గ్రామాల్లో వున్న స్థానిక ఆదివాసులు సుమారు 70 మందికి జాతీయ రహదారి నిర్మాణంలో సాగు భూమి కోల్పోయిన వారికి నేటికి నష్టపరిహారం చెల్లించలేదని, గ్రామ ప్రజల కోసం సర్వీస్ రోడ్ కూడా నిర్మించా లేదని సిపిఐ(ఎం) ప్రజారక్షణ భేరి బృందానికి వినపత్రాలు సమర్పించారు. 5వ షెడ్యూల్డ్ ఏరియాలో భూసేకరించేందుకు కనీసం ఆదివాసీ గ్రామసభ (పీసా) అభిప్రాయం, ఆమోదం కూడా తీసుకోలేదన్నారు. అటవీ హక్కుల కమిటీ (ఎఫ్ఆర్సి) తీర్మానం కూడా లేకుండా వందలాది ఎకరాల కాఫీ తోటలు, పచ్చన చెట్లను కూడా తొలగిస్తున్నారు. కనీసం రహదారి నిర్మాణ బాధితుల జాబితా వివరాలను కూడా పంచాయితీ, సచివాలయం కేంద్రంలో ప్రదర్శించలేదు. అమాయకమైన ఆదివాసీలపై దౌర్జన్యానికి పాల్పడిన ఎన్హెచ్516ఇ అధికారులపై చర్యలు తీసుకోవాలి. బాధితులకు అటవీహక్కుల చట్టం ప్రకారంగా పోడు వ్యవసాయానికి భూమి కేటాయించాలి. తక్షణమే గ్రామసభ నిర్వహించి బాధితుల జాబితాను ప్రకటించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారాన్ని మంజూరు చేయాలి. సర్వీస్ రోడ్ నిర్మించాలి.మీరు జోక్యం చేసుకొని బాధిత ఆదివాసీలకు న్యాయం జరిగేట్లు చూడాలని అప్పలనర్స కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దాస్, నిరుద్యోగులు ఎల్.లింగమూర్తి, మాణిక్యం, దుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఆర్.టి.సి అధికార్ల అక్రమ టెండర్ రద్దు చేయాలి

### ఆదివాసీ మాతృ భాష నేటివ్ స్పీకర్స్‌కు జీతాలు పెంచాలి

పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త

ఆదివాసీ ప్రాంతాలలో 2004 నుండి విధులు నిర్వర్తించే 721 మంది ఆదివాసీ మాతృ భాష నేటివ్ స్పీకర్స్‌కు రూ.5వేల నుండి కనీసం రూ.26వేలకు పెంచాలని, పెండింగ్ జీతాలు చెల్లించాలని, మార్చి, ఏప్రిల్ నెలలో రెన్యువల్ చేయాలని సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స పాడేరు ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని పిఓ హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆర్.టి.సి టెండర్ రద్దు చేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా ఆర్.టి.సి. అధికార్లు టెండర్ నిర్వహించారని, నూతన జిల్లా ఏర్పాటుతో ప్రయాణికులకు వసతి కల్పించే అవకాశం ఉన్న అడ్డగోలుగా షాపింగ్ మాల్స్ నిర్మాణానికి పాడేరు ఆర్.టి.సి కాంప్లెక్స్ అవరణల్లో టెండర్ నిర్వహించారని దీన్ని రద్దు చేయాలని పి.ఓకి సి.పి.ఎం పార్టీ ప్రతినిధి బృందం కోరింది. పి.ఓ స్పందించి ఆర్.టి.సి కాంప్లెక్స్‌లో జరుగుతున్న పనులు నిలుపు దలకు ఆదేశాలు జారిచేస్తామని పీఓ అభిషేక్ స్పష్టం చేశారన్నారు. పి.ఓను కలిసిన వారిలో పార్టీ జిల్లా నాయకులు దాస్, నిరుద్యోగులు ఎల్.లింగమూర్తి, మాణిక్యం, దుమన్ పాల్గొన్నారు.

## 15వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 15వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ముంబైలో పాడేరు డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ నెహ్రూ యువకేంద్ర సంఘటన విశాఖఆధ్వర్యంలో గత నెల 27తేదీ నుండి ఈ నెల 2వ తేదీ వకు నిర్వహించిన 15వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ముంబై పరిసర ప్రాంతాలను సందర్శించారు. వీరు అక్కడ ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను అభ్యసించి మన తెలుగు యొక్క జానపద నృత్యాలను జ్ఞానపద గేయాలను ప్రదర్శించి ప్రథమ స్థానం సాధించారు. అలాగే అనువాదంలో కూడా ప్రథమ స్థానాన్ని సంపాదించారు. గ్రూప్ డాన్స్‌లో బి పవన్ కుమార్ రాజ్ బీకాం పి శ్యామ్ థర్డ్ ఎంపీసీ ఎస్ మత్యరాజు బి కళావతి ఎస్ శాంతి ఎస్ దివ్య ఎస్ సుమిత్ర ఈ గ్రూప్ సభ్యులందరికీ మహారాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 15,వేల ప్రైజ్‌మనీ తీసుకున్నారు. అలాగే క్రమశిక్షణ రంగంలో కూడా ప్రథమ స్థానాన్ని కవచం చేసుకున్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎన్ రసూల్ సీనియర్ అధ్యాపకులు ఐక్యూఎసీ కోఆర్డినేటర్ సిపి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి రమేష్ బాబు పి రమేష్ కుమార్ సిహెచ్ అనిత, జి గౌరీ శంకర్రావు, పిడి ప్రసాద్ నాయుడు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## గడ్డికాలనీలో టిడిపి భవిష్యత్తు గ్యారంటీ



పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త

పాడేరు మేజర్ పంచాయతీ గడ్డి కాలనీలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ కొట్టగుల్లి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటా బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ (బుజ్జి) ఐటీడీపీ ఇన్చార్జి ఇంచార్జి బుద్ధ జ్యోతి కిరణ్ పాల్గొన్నారు.

## ఎస్‌జిటిలకు పాఠశాల సహాయకులుగా పదోన్నతి : ఉత్తర్వులు అందజేసిన పీఓ



పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటిడిఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎస్‌జిటిలుగా పనిచేయుచున్న 28 మందికి మంగళవారం పాఠశాల సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్, డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు చేతుల మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందిజేశారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం, జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్తాడి రామారావు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాల పరిశీలన లోపభూయిష్టంగా ఉంది.... పరిశీలించండి : ఆర్వోకు అనిత ఫిర్యాదు



నక్కపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉన్న నాలుగు మండలాల్లో ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియంతా లోపభూయిష్టంగా జరిగిందని, చాలా మంది బీఎల్వోలకు అవగాహన లేకపోవడం వల్ల పాత ఓటర్ల జాబితాలను జెరాక్సు తీసేశారని మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆరోపించారు. మంగళవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గం ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారిణి కేవీ రామలక్ష్మిని కలిసి ఫిర్యాదు చేశారు. ఒక కుటుంబానికి చెందిన వారి ఓట్లనీ ఒకే బూత్లో లేవని, ఎవరి ఓట్లు ఏ బూత్లో వున్నాయో తెలియడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. చాలా చోట్ల మరణించిన వారి ఓట్లను తొలగించలేదని, టీడీపీ నాయకుల ఓట్లను తొలగించారని ఫిర్యాదుల పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియను మరలా చేపట్టాలని, లేని పక్షంలో ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తానని అనిత హెచ్చరించారు. స్పందించిన పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట నియోజకవర్గం టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, కొప్పిశెట్టి కొండబాబు, సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పింకుల్ రాజు) పెద్దిరెడ్డి చిట్టిబాబు, నానేపల్లి రాఘవులు, వెలగా శ్రీనివాసరావు, పిక్కి గంగరాజు, మీసాల బాబులు, అల్లాడ తాతారావు, రాము తదితరులు ఉన్నారు.

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీ



ఎస్.రాయవరం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్ఎస్‌వి శక్తి ప్రియ మాట్లాడుతూ ప్రసవించిన ప్రతి స్త్రీ బిడ్డకు తల్లిపాలు అందించాలని తద్వారా రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉండొచ్చునని, పొగాకు ఉత్పత్తులు వాడటం వలన నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్ బారిన పడవచ్చునని, మద్యపానం సేవించడం వలన లివర్ క్యాన్సర్, ప్రేగు క్యాన్సర్ బారిన పడి ప్రాణాపాయం పొందే ఆస్కారం ఉందని కావున ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా, దురాలవాట్లకు దూరంగా ఉండటం వలన, మంచి ఆరోగ్యపు అలవాట్లు అలవర్చుకోవటం వలన క్యాన్సర్ అనే మహమ్మారి బారిన పడకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్.ఎం. రత్నాసఖి,హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాష్, హెల్త్ విజిటర్.ఎస్.సూర్యకుమారి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, అన్ని గ్రామ సచివాలయంల హెల్త్ సెక్రెటరీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్లు నెలకొల్పే ప్రదేశాన్ని పరిశీలించిన ఆర్డిఓ జయరాం



నక్కపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట సమీపంలో ఉన్న హెటెరో ఔషధ పరిశ్రమ రాజయ్యపేట-దొండవాక తీరంలోకి కొత్తగా ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్లకు సంబంధించిన భూములను నర్సీపట్నం ఆర్డీవో జయరాం మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. హెటెరో యాజమాన్యం అటవీ భూములతో పాటు, ప్రభుత్వ భూముల్లో కూడా పైప్ లైన్లు వేస్తున్నట్టు పలువురు ఆరోపణలు రావడంతో స్పందించిన ఆర్డీవో ఈ పైప్‌లైన్ వేసే ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు పైపులైన్లు పనులు జరుగుతున్న ప్రాంతాన్ని, అక్కడ భూములను నర్సీపట్నం ఆర్డీవో పరిశీలించి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు అందుకు సంబంధించిన. రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ మేరకు పైప్‌లైన్ వేసే స్థలానికి సంబంధించి ప్రభుత్వ భూ ముల్లో నుంచి పైప్ లైన్లు వేయడం లేదని ప్రాథమికంగా నిర్ధారించినట్టు తహశీల్దార్ అంబేద్కర్ చెప్పారు.

## మత్స్యకారులకు అన్యాయం జరిగితే తీవ్ర పరిణామాలు తప్పవు ...

### దోబూచులాట మానండి....రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



నక్కపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో మత్స్యకారులకు అన్యాయం జరిగే ఎటువంటి పని అయినా దానిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత హెచ్చరించారు. మంగళవారం నక్కపల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఉన్న హెట్టిరో పరిశ్రమ వ్యర్థ జలాలను విడిచి పెట్టేందుకు నెలకొల్పే పైప్ లైన్ విషయమై రెండు సంవత్సరాలుగా మత్స్యకారులు వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తే ఆ పోరాటాలను పట్టించుకోలేని అధికార యంత్రాంగం దొడ్డిదారిన పర్మిషన్లు ఉన్నాయంటూ నూతనంగా నెలకొల్పే పైపులైన్లు పనులు ఎలా మొదలు పెడతారని, ఇది దారుణం అని ఈ దోబూచులాట మానుకోవాలని యాజమాన్యానికి అధికారులకు ఆమె ప్రశ్నించారు. పైప్‌లైన్లు నిర్మించుకునేందుకు పర్మిషన్లు ఉన్నాయంటూ పనులు మొదలు పెట్టిన యాజమాన్యం అనుమతులు ఉంటే పోలీసులు ఎందుకని సుమారు 300 మందిని మోహరించి భయభ్రాంతులకు గురిచేసి ఈ పైప్ లైన్‌లో తవ్వుకోవడం దారుణం అన్నారు. మత్స్యకారులను మభ్యపెట్టి గ్రామాల అభివృద్ధి చేస్తామని చెప్పడం ఎంతవరకు ఇది అని ప్రశ్నించారు. ఈ పైపు లైన్లో విషయమై నక్కపల్లి తహశీల్దార్ నిడగ్గా తనకు తెలియదంటారు పోలీసులను అడిగితే సరైన సమాధానం దొరకడం లేదు ఇటువంటి దోబూచులాట మధ్య ఎవరిని బలి చేద్దాం అనుకుంటున్నారని అని అన్నారు. కేంద్ర అనుమతులు ఉంటే రాష్ట్రస్థాయిలో అనుమతులు ఉండాలని ,అటువంటి అనుమతులు లేకుండా ఏ విధంగా పనులు చేపడతారని, ఎకరం నర భూమి ఫారెస్ట్ భూమిని అందుకు సంబంధించి పర్మిషన్ లేదని, ఇవన్నీ పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వం వారికి అనుకూలంగా ఉందని చెప్పి అడ్డగోలుగా పోలీసులను అడ్డుపెట్టుకొని మత్స్యకారులు ఉపాధి కోల్పోయే విధంగా ఈ పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం అన్యాయమన్నారు. ఈ మందుల పరిశ్రమ వల్ల అనేకమందికి అంటు వ్యాధులు వస్తున్నాయని 14 సంవత్సరాలు పిల్లలకు కిడ్నీలు పాడవుతున్నాయని అది నిజమా కాదనేది వైద్యుల్ని అడిగితే తెలుస్తదని ఆమె అన్నారు. ఈ విషయంలో ఏ ఒక్కరు కూడా బాధ్యతా యుతంగా పనిచేయడం లేదని అడ్డగోలుగా పైప్ లైన్లు వేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఇబ్బందులు గురి చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు తప్పు అని అనిత హెచ్చరించారు. ఆమెతోపాటు ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ నాయకులు సిహెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు) నానేపల్లి రాఘవులు, పిక్కి గంగరాజు, కోదండరావ్, సత్తయ్య, పెదకాపు, మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు, రాము ఉన్నారు.

## 59వ వార్డులో తెదేపా రచ్చబండ



గాజువాక, నవంబర్ 7,ప్రభాతవార్త

జీవీఎంసీ 59వ వార్డులో గణపతి నగరలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖపశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు పాల్గొని ఆయన చేతుల మీదుగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ బాండ్‌ను పంపిణీ చేయడం జరిగినది. తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు మండలంలోని వేంపాడులో ఇంటింటికి పెద్దఎత్తున ప్రసారం చేపట్టిన దృశ్యం....ఆయనంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, పల్లా నాగరాజు, కమిడి బాబురావు, కాండ్రకోట చిన్ని, పల్లా నానాజీ, బొట్టా అప్పారావు, చొప్ప రమణలో ఉన్నారు (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఓటర్ల జాబితాల పరిశీలనపై సమావేశం



నక్కపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త

రాజకీయ పక్షాలతో సమావేశమైన ఆర్ఓ రామలక్ష్మి నక్కపల్లి ప్రభాతవార్త పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న వివిధ రాజకీయ పక్షాలతో ఓటర్ల జాబితాల పరిశీలన విషయమై ఆర్వో రామలక్ష్మి మంగళవారం సమావేశం అయ్యారు. తహశీల్దార్ అంబేద్కర్ అధ్యక్షతన నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో హాజరైన వైయస్సార్ పార్టీ టిడిపి, వివిధ రాజకీయ పార్టీలతో ఆమె మాట్లాడారు, ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు చేసిందని అందుకు అనుగుణంగా జాబితాలను పరిశీలిస్తున్నామని సమావేశానికి హాజరైన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పాట మిగతా రాజకీయ పక్షాలకు వివరించారు. నాలుగు మండలాలు తాసిల్దారులు ఎన్నికల డిటి తాతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బీహార్ గవర్నర్ అర్లేకర్‌ని కలసిన కెఎన్ఆర్



గాజువాక, నవంబర్ 7, ప్రభాతవార్త

బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ను విశాఖ దసపల్లా హోటల్‌లో మంగళవారం గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఆర్.ఎస్.ఎస్ నుంచి ఎంపికైన గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ తానే స్వయంగా నరసింగరావుని బాగున్నారా అని పలకరించారని నరసింగరావు తెలిపారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్‌కి వివరించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ హాస్టల్స్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సాయిరామరాజు, నాయకులు పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత కెఎన్ఆర్‌కు ఘన సత్కారం



గాజువాక, నవంబర్ 7,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం కేఎన్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో గాజువాక శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెర్రిపోతుల ముత్యాలు ఆధ్వర్యంలో నరసింగరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా నరసింగ రావు క్రీడాకారులకు కళాకారులకు పేదలకు విశేష సేవలంది స్తున్నారని అన్నారు. నరసింగరావుకి ఢిల్లీలో శ్రీ రాజమాతా భారత్ గౌరవ్ పురస్కార్ అవార్డు రావడం గాజువాక ప్రాంతవాసులకు గర్వకారణమని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ఉక్కు శాఖా మంత్రి జ్యోతిరాదిత్య సిందియా పూర్వీకులు రాజవంశీయులని, భారతీయ జన్ సంఘ్ పార్టీ నుంచి, నేటి వరకు లక్షలాది పేదలకు చేయూతనిస్తున్న గొప్ప సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తలారి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కర్ణం బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మమ్మన అప్పారావు (ఉపాధ్యక్షులు) గోపి శెట్టి సత్యారావు (ఉపాధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



యలమంచిలి, నవంబర్ 7, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ ఒకటవవార్డ్ సోమలింగపాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరావు, తెలుగు రైతు అధ్యక్షులు కొటారు సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ పండూరిశ్రీను, గొర్లి బాబురావు ఎల్లపు శ్రీను, కర్రి స్వామి, ఎల్లపు రాజు, పి విశ్వేశ్వరరావు, పెంటకోట రామారావు, పి నూక సూరి, దొడ్డి రమణ, పిల్ల శ్రీనివాస్, బొడ్డేటి లక్ష్మణ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డాక్టర్ సౌమ్యా ఆధ్వర్యంలో గృహ ప్రసవాలను అరికట్టవచ్చు



మోతుగూడెం (సీలేరు) నవంబరు 7 ప్రభాతవార్త

సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా.కే.సౌమ్య అధ్యక్షత ఆశా సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ ప్రసవలను అరికట్టే దిశగా జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ వారి ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య అవగాహనను కల్పించాలని ఇందులో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది గ్రామ వాలంటరీ, ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ గ్రామ వార్డ్ మెంబరు మహిళా పోలీస్ అందరూ సమిష్టిగా పనిచేస్తే గృహ ప్రసవాలను అరికట్టవచ్చు నని సమావేశంలో తెలిపారు. ఆశా కార్యకర్తలకు ప్రతిరోజు చేసే దినచర్యలో భాగంగా ఈనెల అదనపు లక్ష్యాలను అధిగమించే దిశగా శ్వాస కోస వ్యాధుల నియంత్రణ, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాలను అధిగమించే దిశగా ప్రతి ఆశా కార్యకర్త బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని పియమ్ యమ్ వివై సాఫ్ట్ మిస్ పోర్టల్‌లో మహిళా సాధికారత గర్భిణీ స్త్రీలకు సాంఘిక సాంస్కృతిక, ఆర్థిక అంశాలపై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు అందవలసిన ఆర్థిక సహాయంపై పూర్తిస్థాయి అవగాహన అవసరమనియు తెలిపారు. గర్భిణులు తదుపరి రిజిస్ట్రేషన్ చేసే భాగంగా ఆరోగ్య కార్యకర్తలు విధిగా నిర్వహించవలసిన నిచ్చయ్ కిట్లు (గర్భ నిర్ధారణ పరీక్ష చేసే కిట్లు) విధిగా నిర్వహించి గర్భిణీలని నిర్ధారించి నమోదు చేయించాలని, ఈ-ఆశా యాప్‌పై పట్టు సాధించాలని అర్హులైన దంపతులను ఐరన్ ఫ్లోరిక్ యాసిడ్ మాత్రలు మాత్రలు, విటమిన్ ఏ పంపిణీ, హెచ్‌బిఎన్ సీహెచ్‌బివైసి, సందర్శనలు గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పౌష్టికాహార రోజు, గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పౌష్టిక సిబ్బంది కమిటీ పూర్తిస్థాయిలో నిర్వహించవలసిన విధులను తెలిపారు. సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎంపిహెచ్ఓ కె.జోజిబాబు హెల్త్ సూపర్‌వైజర్ ఎన్.త్రినాథ్, బాలమణి హెచ్‌వి డి.వరలక్ష్మీ హెల్త్ అసిస్టెంట్ ఎస్.కుపేంద్ర, ఏఎన్ఎమ్‌లు బి.దేవి, ఎం.అరుణ కుమారి కెవిఎన్ కుమారి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక నేత రమేష్ 6వ వర్ధంతి



నర్సీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక నేత ఎస్.రమేష్ 6వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు కె.ప్రసన్న, ఎస్ఎఫ్ఎస్ఐ డివిజన్ కార్యదర్శి జి.గీతాకృష్ణ, ఆశా పిహెచ్సి అమ్మాజీలు రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కె.ప్రసన్న మాట్లాడుతూ రమేష్ జీవితమంతా ప్రజల కోసం పోరాడారన్నారు. ఆశ అంగన్వాడి, మిడ్ డే మీల్స్, ఐకెపి, ఆటో, ముఠా, భవన నిర్మాణ కార్మికులుకు కనీసం వేతనాలు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని అలుపెరగని పోరాటం చేశారన్నారు. అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి కల్పించాలని ఉమ్మడి జిల్లాలో జరిగిన అన్ని పోరాటాల్లో ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో ప్రవేశ దరఖాస్తులకు గడువు పెంపు : ప్రిన్సిపాల్ కే.సంజయ్

పీఎం పాలెం, నవంబర్ 7 ప్రభాతవార్త

కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయలో రానున్న విద్యాసంవత్సరం (2024-29లో, 9, 4వ తరగతులలో ప్రవేశాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని నవంబరు 15 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలిపారు. విశాఖ జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థులు 3 వతరగతిలోనికి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 1వతరగతి లో మిగులు సీట్లను భర్తీ చేసేందుకు నిర్వహించే ప్రవేశపరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆన్‌లైన్ పద్ధతిలో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ. జివోవి.ఇన్ వెబ్సైట్ సందర్శించి అందుబాటులో ఉన్న లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హతలకు సంబంధించిన ఇతరవివరాలు కూడా అదే లింకులో లభ్యమవుతాయని ఈ గడువు తేదీని మరోసారి పొడిగించడం జరగదని, ఇంతకు ముందు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలు సరి చేసుకునేందుకు నవంబరు 16, 17 తేదీలలో అవకాశం ఉంటుంది అని ప్రిన్సిపాల్ సంజయ్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరాడు.

## సమన్వయంతో పని చేయండి



చోడవరం, నవంబర్ 7, ప్రభాతవార్త

చోడవరం గౌరీపట్నం నాయకులతో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం మార్నింగ్ వాక్‌లో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరిస్తూ గౌరీపట్నం గ్రామంలో నాయకులను పెద్దలను సమన్వయం చేశారు. చోడవరం నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా గెలిచి మన అన్న జగనన్న ముఖ్యమంత్రి అయితేనే గ్రామంలో మీకు గౌరవం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా గౌరీపట్నం నాయకులు పెద్దలు మాట్లాడుతూ గత ఎన్నికలలో తమ గ్రామం నుండి 750 ఓట్లు మెజార్టీ ఇచ్చామని వచ్చే ఎన్నికల్లో రెట్టింపు మెజార్టీ ఇస్తామని ముక్తకంఠంతో హామీ ఇచ్చారు. సమన్వయంతో అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.

emtpy file:Layout 1 1/1/02 7:18 AM Page 1



# పురందేశ్వరి చేసిందేమీ లేదు

7వ పేజీ తరువాయి..

పరిస్థితి ఆమెదని, ఆమె దృష్టంతా ఫైరవీలు, సంపాదనపైనే పెట్టారన్నారు. పురందేశ్వరి ఎన్టీఆర్ ఇంటికి పదడుగుల దూరంలో ఉండి కూడా ఆయనకు ఒక్క ముద్ద కూడా పెట్టలేదు కదా చెల్లెమ్మా అని ప్రశ్నించారు. వయసులో ఆయన అనారోగ్యంతో బాధపడుతూ కూడా కష్టపడి సాధించుకున్న అధికారాన్ని ఎనిమిది నెలలు కూడా తిరక్కుండానే మీరు, మీ భర్త, మీ బావతో చేతులు కలిపి 73 ఏళ్ల వయసులో ఆ పెద్దాయనను నిర్దాక్షిణ్యంగా కిందికి లాగిపడేశారని ఆయన దుయ్యబట్టారు. ఏ కూతురివమ్మా నీవు ? శత్రువుకి కూడా ఇలాంటి కూతుళ్లు పుట్టాలని ఎవరూ కోరుకోరమ్మా! అంటూ వ్యాఖ్యానించారు. పురందేశ్వరి ఎప్పుడూ కులం, కుటుంబం చుట్టే రాజీయాలు చేస్తార న్నారు. నదులన్నీ సముద్రంలో కలిసినట్లు మీ ప్రతి కదలిక, ఆలోచన అంతా స్వార్థ ప్రయోజన లేనన్నారు. మీ అంతిమ లక్ష్యంకుల ఉద్ధరణే మీకు సిద్ధాంతం , విధానం, ప్రవర్తన , వ్యక్తిత్వం, సమాజహితం, మంచి, స్నేహం, ధర్మం, న్యాయం ఏమీ లేవని మండిపడ్డారు. పురందేశ్వరి స్వార్థంతో కూడిన అవకాశవాదం ఎలా ఉంటుందనే ఒకసారి పోటీ చేసిన ఎంపీ సీటు నుంచి మళ్లీ బరిలో దిగారని చెప్పారు. ప్రజల మనోభావాలను పట్టించుకోరని, కాబట్టి రెండోసారి గెలిచే సీన్ లేదన్నారు. కాంగ్రెస్ టికెట్‌పై బాపట్ల, విశాఖలో వైఎస్సార్ హవాలో బయట పడ్డారని, బిజెపిలో చేరాక రాజంపేట నుంచి పోటీ చేసి లక్షా 75 వేల ఓట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయారని ఆయన గుర్తు చేశారు.

# జగనన్న పాలనలో రైతేరాజు : ముత్తంశెట్టి

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న 5వ సంవత్సరంలో 2వ విడత జిల్లా స్థాయి రైతు భరోసా పంపిణీ కార్యక్రమం మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపుతో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ కోలాటం, ఆట, పాటలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి బోని అప్పలనాయుడు ఘనమైన సాదర స్వాగతం పలికారు. విద్యార్థినులు జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్, ఆర్డీవో భాస్కర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక బ్యాంక్ రుణాలు కట్టలేక అప్పులు బాదలతో రైతన్నలు హత్మహత్యలు చేసుకొనే పరిస్థితి చూసాం వ్యవసాయ సాగులో పంట పండించే విషయంలో వారు పడే కష్టాలు నష్టాలు నేరుగా తెలుసుకొని రైతే దేశానికి వెన్నెముక రైతే అనే మంచి ఆలోచన తో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తే ఆయన కుమారుడైన జగనన్న ఈరోజుల్లో వ్యవసాయం దండుగ అనే దానిని వ్యవసాయం పండుగ లా చేసుకునేలా ప్రతీ రైతన్న జీవితంలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి కల్తీ లేని విత్తనాలు ఎరువులు అందించడంతో పాటు ఏదైనా ఆకాల వర్షాల వల్ల రైతన్న పంట నష్టపోతే నష్టపరిహారం అందివ్వడంతో పాటు పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే నేరుగా రైతన్నలు పండించిన పంటను కొనుగోలు చేయడంలో గతంలో ఎప్పుడూ జరగని విధంగా దేశంలో ఎక్కడ చూడని విధంగా రైతన్న విత్తనం విత్తి పంట అమ్మేవరకూ రైతన్నలకు తోడుగా ఉండాలన్నదే జగనన్న పాలన లక్ష్యం అని పగటిపూట రైతన్న లకు ఉచిత విదు్యత్ ఇస్తుంది వైసీపీ ప్రభుత్వం నఅఇ నేటి వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో రైతే రాజు అన్నట్లు సాగుతుంది అని మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన అని ఇలాంటి పాలన కావాలంటే మళ్లీ జగనన్నే రావాలి ఆయన రావాలి అంటే భీమిలి లో ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలవాలి రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంచనా విలువ రూ. 1.50లక్షలు ఎంజిఎన్ఆర్‌జిఎస్ నిధులతో నూతనంగా నిరి ్మంచిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని అంచనా విలువ రూ. 21.85లోలు నిధులతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంని ముత్తంశెట్టి , జాయింట కలెక్టర్ విశ్వనాథ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధులు చేతుల మీదుగా రైతులకు 11కోట్ల 82లోలు రూపాయల చెక్కును అందించి నియోజకవర్గంలో ఉత్తమ రైతులను ఘనంగా సన్మానించారు. అతిధులు చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ అధికారులు, విశాఖ జాయింట కలెక్టర్ విశ్వనాథ్ విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, విశాఖ అగ్రి అడ్వైజరీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెదబాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, బోని పంచాయతీ సర్పంచ్ బోని అప్పలకొండ, ఎంపిటిసి బోని పార్వతి, మూడు మండలాల ఎంపిపిలు జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో సిజిహెచ్ఎస్ స్టేట్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

7వ పేజీ తరువాయి..

ఎంపీ జీవీఎల్ కోరారు. విశాఖలో చాలా కాలంగా సీజీహెచ్ఎస్ భవన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి 30సెంట్ల స్థలాన్ని సేకరించేందుకు రూ.2.9 కోట్లు విడుదల చేయాలని ఎంపీ జివి ఎల్ కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిని కోరారు. అన్ని అభ్యర్థనలపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి చాలా సానుకూలంగా స్పందించారని వెంటనే అన్ని ప్రతిపాదనలను అనుకూలంగా పరిశీలించాలని మంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించడంపై సమావేశం అనంతరం ఎంపీ జీవీఎల్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# దేశ సమగ్రతకు దిక్సూచి యూత్ హాస్టల్

విశాఖపట్నం నవంబర్ 7, ప్రభాతవార్త

భిన్నత్వంలో ఏకత్వ భావన కల్పించడంలో యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వ్యూ. హెచ్.ఎ.ఐ) ముందంజలో ఉందని ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు బీహార్ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అన్నారు. దేశం నలుమూలల విభిన్న సాహస క్రీడల నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకురావడంలో వై హెచ్ఎఐ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. యూత్ అస్సోసియేషన్ ఆఫ్ ఇండియా ప్లాటినం జూబ్లీ వేడుకలను మంగళవారం విశాఖలో ప్రముఖ హోటల్ ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వర్లేకర్ మాట్లాడుతూ సమాజంలో మనం ఒక భాగం అనే విషయాన్ని యువత మర్చిపోరాదని అన్నారు. ఉత్తమ వ్యక్తిత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం సాధించగలమని ఆయన చెప్పారు. పాశాలలో చదువుకునేటప్పుడు భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరలు అంటూ ప్రతిజ్ఞ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భారతదేశము దేశ ప్రజలందరికీ తల్లి వంటిదని అందుకునే ఈ దేశంలో నివాసించే వారందరూ అన్నదమ్ములుగా పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ భారత్ శ్రేష్ట భారత్ నినాదాలు ఇచ్చారని ఎక్కడైతే ఐక్యమత్యం ఉంటుందో అక్కడ స్పష్టత అభివృద్ధి ఉంటుందని పేర్కొన్నారు. నేటి యువత ఉత్తమ పౌరులుగా ఎందుకు బాల్య దశ నుంచే కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశ నవనిర్మాణంలో యూత్ హాస్టల్స్ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు యువత సేవ వినియోగించుకోవాలని బీహార్ గవర్నర్ అర్లేకర్ పిలుపు నిచ్చారు. వై హెచ్ ఎ ఐ నేషనల్ చైర్మన్ ఎస్ వెంకట్ నారాయణన్ యూత్ సేవ వినియోగించుకోవాలని బీహార్ గవర్నర్ అర్లేకర్ పిలుపునిచ్చారు. వైహెచ్ఎఐ నేషనల్ చైర్మన్ ఎస్ వెంకట్ నారాయణన్ యూత్ హాస్టల్ కార్యాకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభకు వివరించారు. హెచ్ఎఐసిహెచ్ రవిపాల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సోమరాజు పూర్వ చైర్మన్ డి ఉమామహేశ్వరరావు, అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గవర్నర్ కు రాష్ట్ర చైర్మన్ రవిపాల్ బొబ్బిలి వీణ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ జాతీయ ప్రతినిధులు హాజరయ్యారు నెహ్రూ యువ కేంద్ర (ఎన్ వై కే) నిర్వహిస్తున్న 15వ నేషనల్ ట్రైబుల్ యువ సమ్మేళనంలో పాల్గొన్న 200మంది యువ ప్రతినిధులు, బీహార్ , జార్ఖండ్ మాహారాష్ట్ర ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఆదివాసి యువతను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు.

# నేషనల్ ఫ్లాగ్ పోల్‌ను ఆవిష్కరించిన ఐటీ మంత్రి, ఎంపీ సత్యవతి

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో స్థానిక బైపాస్ వై జంక్షన్ వద్ద సుమారు రూ. 6.50 లక్షలతో ఎన్టిపిసి ఆధ్వర్యంలో సీఎస్సార్ నిధులతో నిర్మించిన నేషనల్ ఫ్లాగ్ పోల్‌ను మంగళవారం సాయంత్రం ఐటీ మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి జిల్లా కలెక్టర్ రవిపఠాన్‌శెట్టి , జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణలు చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఈ నేషనల్ ఫ్లాగ్ ను అనకాపల్లి బై జంక్షన్‌లో ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకం ఉందన్నారు. ఈజాతీయ జెండా చూసినప్పుడల్లా ప్రజల్లో దేశభక్తి జాతి భావం మహాత్ముని అడుగులు అన్ని గుర్తుకొస్తాయని అన్నారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఎంపీ సత్యవతి నేతృత్వంలో ఎన్టీపీసీ సహకారం తో ఈ నేషనల్ ఫ్లాగ పోల్ ఏర్పాటు చేయడంతో మంత్రి అమర్నాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి జిల్లా ముఖ ద్వారమైన బైపాస్ వై జంక్షన్‌లో ఈ పోల్ నిర్మించడం సంతోషించి దగ్గ విషయమని అన్నారు. దేశ భక్తి, జాతీయ భావానికి గుర్తు గా ఈ చిహ్నం నిలుస్తుందని కొనియాడారు. అనకాపల్లి ముఖ చిత్రంలో ఈనేషనల్ ఫ్లాగ్ పోల్ ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఈ వై జంక్షన్ ను మరింత అభివృద్ధి చెందేలా చూసామని అన్నారు. ఈనేపధ్యంలో జిల్లా కేంద్రమైన అనకాపల్లి పట్టనాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి రోడ్ల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యుఎస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి ఎంపీపీ గొర్లి సూరిబాబు వైసీపీ పట్టణ అధ్యక్షులు డి పరమేశ్వరరావు ఎన్టీ పీఎస్ అధికారులు సిబ్బంది, ఆర్మీ అధికారులు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న దామా

7వ పేజీ తరువాయి..

సభ్యులతో మాట్లాడటం జరిగింది. వారిని ఓదార్చి వారికి భరోసా కల్పించడం జరిగింది. అలాగే డాక్‌యార్డ్ సచివాలయం వాలంటీర్లు సచివాలయ సిబ్బందితో మీటింగ్ పెట్టి మరలా ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూసుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఆమె కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. అలాగే దుర్గాభవాని పార్థివ దేహాన్ని వారి సొంత ఊరిలో ఖననానికి తీసుకువెళ్లే మార్గంలో కలిసి పూలతో నివాళ్లు అర్పించారు ఆమె భర్త కె ఏసుబాబుకి మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. వాలంటీర్‌కి ఇలా యాక్సిడెంట్ జరిగిన వెంటనే ఆగమేఘాల మీద స్పందించిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు సిరితల శ్రీనివాసు, బొద్ద జగన్ కి చేగొండి శ్రీనివాసుకి సదా కృతజ్ఞం అని అన్నారు.

# అక్రమంగా బాణసంచా విక్రయిస్తే చర్యలే

విశాఖ క్రైం - ప్రభాతవార్త

నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ -1 శ్రీనివాసరావు, డీసీపీ-2 కె.ఆనందరెడ్డిలు నిర్వాహకులను హెచ్చరించారు. ఈ నెల నవంబర్ 12వ తేదిన జరగనున్న దీపావళి పండుగ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు బాణాసంచా తయారు చేయు, విక్రయించే దుకాణాల నిర్వాహకులతో మంగళవారం డీసీపీలు పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచా, టపాసులను ఇళ్లల్లో షాపులలో జనసముదాయాల మధ్య గోడౌన్‌లలో స్టాకు అనుమత లేకుండా నిల్వలు కలిగి ఉన్న లేదా లైసెన్సు లేకుండ విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనంతరం నిబంధనలను తెలియజేశారు. బాణాసంచా నిల్వచేసే కేంద్రాల నిర్వాహకులు, తయారు చేసేవారు విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. బాణాసంచా సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు ప్రజల నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలన్నారు. బాణా సంచాకు సంబంధించిన వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాలను అధికారులు సూచించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. జనావాసాలకు, విద్యా సంస్థలకు, హాస్పిటల్స్‌కు దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య కనీస నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలెండర్లు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైనర్లను బాణాసంచా నిల్వ చేసే కేంద్రాల వద్ద, తయారీ లేదా విక్రయపనుల్లో వారిని వినియోగించరాదన్నారు. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్సు దారులదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. లైసెన్స్ కలిగిన విక్రయదారులు తమ లైసెన్స్‌ను దుకాణం వద్ద తప్పనిసరిగా అందరికీ కనిపించే విధంగా ఉంచాలన్నారు. అనుమతి పొందిన దుకాణదారులు రాత్రి 9 గం. వరకు దుకాణాలను తెరిచిఉంచాలని, అదే విధంగా దీపావళి రోజున సాయంత్రం 5గం. తరువాత ఎటువంటి అమ్మకాలను జరుపరాదని తెలిపారు. గత సంవత్సరం జోన్ -1 పరిధిలో 120 దుకాణాలకు, జోన్-2 పరిధిలో 120 దుకాణాలకు అనుమతి ఇవ్వగా ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగలేదు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా అనుమతి కావాల్సిన వారు అన్ని నియమాలు పాటిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమతి లేకుండా బాణా సంచా అమ్మిన, కలిగి ఉన్నా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని విజ్ఞప్తి చేశారు. విశాఖ ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనధికార బాణాసంచా నిల్వ చేస్తున్నారనే అనుమానం ఉంటే నేరుగా డయల్ 100/112కు గాని, వాట్సప్ నెం.9493336633,కు గాని, పోలీస్ కంట్రోల్ రూం నెం.0891-2565454కు గాని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని సూచించారు. అలా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

# నేడు మహారాణిపేట మండల స్థాయి జగనన్నకు చెబుదాం

7వ పేజీ తరువాయి..

ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా హెచ్ఓడి లు జీవీఎంసీ అధికారులు, మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మహారాణిపేట మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు.

# సామాజిక సాధికార యాత్రకు ముమ్మర ఏర్పాట్లు

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ప్రారంభమైన సామాజిక సాధికార యాత్ర విజయవంతంగా సాగుతోంది. ఇప్పటివరకు జరిగిన వివిధ సభలకు ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. ఈనెల 9వ తేదీతో తొలి విడత బస్సు యాత్ర కార్యక్రమం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో తొమ్మిదవ తేదీన అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర సభ జరగబోతోంది. ఇప్పటివరకు జరిగిన సభలన్నిటికన్నా అనకాపల్లి సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిరవ్వహించేందుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమ్మర్నాథ్ చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం సాయంత్రం మూడు గంటలకు ప్రారంభం కానున్న ఈ సభా కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, పార్టీ అభిమానులు తరలిరానున్నారు. ఈ సభకు వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డితో సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కాబోతున్నారు. ఈ సభకు పరిశీలకులుగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఇప్పటికే అనకాపల్లి చేరుకున్నారు. ఆయన మంత్రి అమర్నాథ్‌తో కలిసి స్థానక పార్టీ కార్యాలయంలో సమావేశమై అనకాపల్లి అర్బన్, రూరల్ ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న సభ ఏర్పాట్లును వీరు మంగళవారం పరిశీలించారు. సభకు పెద్ద ఎత్తున జనం తరలివస్తున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని మంత్రి అమర్నాథ్ కోరారు. అలాగే సభకు హాజరవుతున్న ముఖ్య నేతలకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 9వ తేదీన అనకాపల్లిలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్ర సభను విజయవంతం చేయాలిని విజ్ఞప్తి చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ సథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవంతంగా చేస్తున్నారని చేప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలను ప్రజలకు తెలియచెప్పడంతోపాటు, వచ్చే ఎన్నికలకు పార్టీ శేణులను సంసిద్ధులను చేసేందుకు ఈ బస్సు యాత్ర ఎంతగానో ఉపకరిస్తుందని అమర్నాథ్ అన్నారు.



అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అదీప్‌రాజు ఆధ్వర్యంలో మంగళవారం వైసిపి నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర సమన్వయకర్త డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి హాజరయ్యారు.



# రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ 26 జిల్లాలకు ఇంచార్జీల నియామకం

పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఆధ్వర్యంలో విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన, డిమాండ్ల సాధన కొరకు గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని ఈ సమావేశం తీర్మానించారు. ఉద్యమాన్ని ముందుండి నడిపించడానికి రాత్రంలో ఉన్న 26 జిల్లాలకు 26 ఇన్చార్జిలను ఎంపిక చేస్తూ ఇంచార్జీల పేర్లను ఖరారు చేసారు. రాష్ట్రంలో ఉన్న జిల్లాల పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటించి రాజకీయాలకతీతంగా సర్పంచులతో సమావేశాలు ఏర్పాటు చేసి అసెంబ్లీ నియోజకవర్గ కమిటీలను ఈ నెల 12వ తేదీలోగా ఏర్పాటు చేయాలని జిల్లా ఇంఛార్జిలకు బాధ్యతలు అప్పగించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన జిల్లా ఇంఛార్జిల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లురిశీతారామరాజు జిల్లా ఇంఛార్జిగా బొర్రా నాగరాజు, పార్వతీపురం మన్యం జిల్లా ఇంఛార్జిగా ఆనెపు రామకృష్ణ, శ్రీకాకుళం జిల్లా ఇంఛార్జిగా గుండుశం కర్రావు, విజయనగరం జిల్లా ఇంఛార్జిగా గేదెల రాజారావు, విశాఖ జిల్లా ఇంఛార్జిగా వానపల్లి ముత్యాలరావు, అనకాపల్లి జిల్లా ఇంఛార్జిగా దాడిఎరుకనాయుడు, కాకినాడ జిల్లా ఇంఛార్జిగా రంబాల రామారావు (రమేష్), కోనసీమ జిల్లా ఇంచార్జిగా చెల్లుబోయిన హేలీన, తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జిగా లక్ష్మణరావ్‌లతో పాటు రాష్ట్రంలో ఉన్న మిగిలిన అన్ని జిల్లాల్లో జిల్లా ఇంఛార్జిలను నియమించినట్టు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ పేర్కొన్నారు.

# చోడవరం నియోజవర్గంలో సమన్వయ కమిటీలు ఏర్పాటు

చోడవరం, నవంబర్ 7, ప్రభాతవార్త



చోడవరం నియోజవర్గంలో గల నాలుగు మండలాలకు పార్టీ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం తెలిపారు. దీనిలో భాగంగా బుచ్చయ్యపేట మండలం సమన్వయ కమిటీ సభ్యులుగా ఎంపీపీ నాగరాజు, జడ్పిటిసి దొండ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు, బుచ్చయ్యపేట కోఆర్డినేటర్ జి శేషు, కోవెల జనార్దన్, గేదెల సత్యనారాయణ, కోరుకొండ అప్పలనాయుడు, ఆర్ శివరాంపురం అప్పలరాజులను నియమించారు. రావికమతం మండలానికి ఎంపీపీ జడ్పిటిసితో పాటు ముక్కా మహాలక్ష్మి నాయుడు, కంచిపాటి జగన్నాధరావు, గుమ్మడి సత్యదేవ్, అసరి గోవిందులను నియమించారు. ఇక చోడవరం మండలానికి పార్టీ అధ్యక్షుడు దొడ్డి వెంకటేష్, ఎంపీపీ గాడి కాసులమ్మ, జడ్పిటిసి, సచివాలయ కన్వీనర్ ప్రతివాడ అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, బొడ్డేటి సూర్యనారాయణ, దన్నిన వెంకట్రావు, న్యాయవాది కాంద్రేగుల దేవిడ్లను నియమించారు. ఇక రోలుగుంట మండలానికి వెంకటరావు, పార్టీ అధ్యక్షుడు బుజ్జి, ఎంపీపీ జడ్పిటిసి, మొడ్డు అప్పలనాయుడు, తమరాన రమణ, ఉలబాల రాము, రత్నం సత్తిబాబు,బగుడు రమణ లను నియమించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. వీరందరూ ఆయా మండలాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులను సమన్వయపరుస్తూ ప్రాణం ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తారని చెప్పారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం విశేష కృషి : ఎమ్మెల్యే ధర్మశ్రీ

## దివ్యాంగులకు సుమారు 50 లక్షలు విలువ చేసే ట్యాబ్‌లు అందజేత

చోడవరం, నవంబర్ 7, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దృష్టిలోపం, వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు మంగళవారం జరిగిన డిజిటల్ టాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో చోడవరం నియోజక వర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని దివ్యాంగులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా అనకాపల్లి జిల్లాలో 24 మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు సుమారు రూ.50 లక్షల విలువచేసే 165 సామ్‌సంగ్, లెనోవా ట్యాబులను పంపిణీ చేయడం జరిగిందని, ఇది చాలా అద్భుతమైన కార్యక్రమము అని అన్నారు. దీనివలన దివ్యాంగ విద్యార్థులు కూడా సాధారణ విద్యార్థులతో పాటు డిజిటల్ విద్యను సులభంగా నేర్చుకోవడానికి వీలవుతుందని అన్నారు. ఈ టాబ్‌లలో 33 రకాల యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం జరిగిందని, వాటి ద్వారా దృష్టిలోపం, వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులు సులభంగా విద్యను నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసులమ్మ, వైస్ ఎంపీపీ, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ మండల విద్యాశాఖ అధికారి జయలక్ష్మి, అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయ అధికారిని బి. శకుంతల, 24 మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు, రేపు అందుబాటులో ఉండని డిప్యూటీ సిఎం

మాడుగుల నవంబర్ 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు బుధ, గురువారాలలో అందుబాటులో ఉండరు. సామాజిక సాధికార యాత్ర సందర్భంగా బుధవారం విజయనగరం జిల్లా సాలూరులో, గురువారం అనకాపల్లి కార్యక్రమంలో పాల్గొంటారు. కాబట్టి నవంబర్ 8, 9 తారీఖు వరకు ప్రజలకు తారువ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండరు. కావున మాడుగుల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు గమనించాలని తారువ క్యాంప్ కార్యాలయం తెలిపింది.

# డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా

## ముగ్గురికి 7 రోజులు జైలు శిక్ష -66 మందికి రూ.3,04,500 ల జరిమానా

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝులిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఈ మేరకు పోలీసులకు చిక్కిన వారిలో ముగ్గురికి 7 రోజుల జైలు శిక్ష, 66 మందికి రూ. 3,04,500ల జరిమానా విధిస్తు న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసుల సమాచారం మేరకు నగర పోలీసు కమిషనర్ ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్. అదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు మంగళవారం వన్ టౌన్, ఫోర్త్ టౌన్, పీఎం పాలెం, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టు వారి ఎదుట హాజరుపరిచారు. ఈ నేపద్యంలో సంబంధిత మేజిస్ట్రేట్ 66 మందికి రూ. 3,04,500 ల జరిమానా, వన్ టౌన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు ముద్దాయిలకు 7 రోజులు జైలు శిక్ష విధిం చారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనములు నడుపునప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు, పాదచారుల భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలుశిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేసారు.

# కేజీహెచ్ సెక్యూరిటీ గార్డులకు ప్రశంసలు

## గంజాయి తరలిస్తున్న మహిళలను పట్టుకొన్న వైనం -రివార్డులను అందజేసిన పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



నగరంలో గల కేజీహెచ్ వద్ద అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు మహిళలను చాకచక్యంగా పట్టుకున్న సెక్యూరిటీ గార్డులను పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్ అభినందించి, రివార్డులు అందజేసారు. నగర పోలీసు కమిషనర్ డా.ఏ.రవి శంకర్, జీ.హెచ్ వద్ద గత కొంత కాలముగా పసికందుల దొంగతనాలు, ఇతర అనైతిక చర్యలు పూర్తిగా అడ్డుకోవడంలో భాగంగా కేజీహెచ్ అధికారులు ప్రైవేటుగా సాయి సెక్యూరిటీ సర్వీసెస్ నుండి సెక్యూరిటీ గార్డులను నియమించు కున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సెక్యూరిటీ గార్డులు, అక్కడ అనుమానాస్పదంగా ముగ్గురు మహిళలు కనిపించడంతో వారిని ప్రశ్నించగా, వారు పొంతన లేని సమాధానాలు చెబుతూ బ్యాగులు విడిచి పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అందులో ఒకరిని పట్టుకుని వారి బ్యాగులు తనిఖీ చేసి, గంజాయి పాకెట్లను గుర్తించారు. మిగిలిన ఇద్దరు మహిళలనూ పట్టుకొని, ఒకటవ పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు కేజీహెచ్ కు చేరుకొని, కేసు నమోదు చేసి, మహిళలు తరలిస్తున్న 22 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీసు కమిషనర్ విధులలో చాకచక్యంగా వ్యవహరించిన ఇద్దరు సెక్యూరిటీ గార్డులైన అల్లు కుమార స్వామి, రంగాల వినోద్ కుమార్‌లను తమ కార్యాలయానికి పిలిచి ప్రత్యేకంగా అభినందించి, రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీ.పీ, మాట్లాడుతూ నగరంలో ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే నేరుగా డయల్-100/112కు గాని, వాట్సాప్ నెంబర్ 9493336633కు గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, చట్ట వ్యతరేక కార్యకలాపాలు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు

## నేడు విద్యాసంస్థలకు బంద్

పెదబయలు, నవంబర్ 7, ప్రభాతవార్త

నేడు విద్యాసంస్థలకు బందు ఎస్ఎఫ్ఐ పిలుపు, ఆదివాసీ గిరిజనుల ఆయువుపట్టు జిఒ ఎంఎస్ నెం.3 రద్దు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణకు వ్యతిరేఖంగా నేడు (బుధవారం) డివిజన్ స్థానిక బందుకు పిలుపునిస్తున్నట్లు అల్లూరి జిల్లా ఎస్ఐ డివిజన్ నాయకులు స్థానిక విద్యాలయాలందు యాజమాన్యులకు బందుకు స్వచ్చందంగా మద్దతు ఇవ్వాలని నోటీసులు ఇచ్చారు. డిని మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేఖ విధానాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసనగా ఈ బందు పాటిస్తున్నట్లు సుప్రీం కోర్టు ధ్వరగా జిఒ నెం.3 రద్దు చేయడం రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయకపోవడంతో నిరుద్యోగ యువతను మేల్కొల్పడం వంటి అనేక విద్యార్థుల సమస్యల పట్ల బందు పాటిస్తున్నట్లు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్చందంగా బంధుపాటించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా కంభంపాటి పార్వతీ కుమార్ జన్మదిన వేడుకలు

మాధవధార, నవంబర్ 7, ప్రభాతవార్త



మాస్టర్ కంభంపాటి పార్వతీ కుమార్ 79వ జన్మదిన వేడుకలు బాలభాను విద్యాలయంలో జరిగినవి. మాస్టర్ మంచి విద్యావేత్త ఆర్థిక వేత్త సంస్కర్త అని బాలభాను విద్యాలయంలో విద్యార్థిని విద్యార్థులు కూడా ఆ విధంగా నడుచుకోవాలని సందేశించారు. ప్రిన్సిపాల్ ఎస్వి శుభశ్రీ ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు పూలతో మాస్టర్‌ని పూజించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ టి.మనోరమణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్వతీకుమార్ సేవలు నిరుపమానం

మాధవధార, నవంబరు 7, ప్రభాతవార్త



లోకహితం జీవించే మహాత్ముల బోధనలు మానవాళికి అనుసరణీయమని, వారి జీవన విధానంలో నిస్వార్థ సేవ, దయ, దాక్షిణ్యాది గుణాలు భాసిస్తుంటాయని జన శిక్షణ సంస్థాన్ ఛైర్మన్ సి.అచ్యుత రామరాజు ప్రబోధించారు. మంగళవారం తాటిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ ప్రాంగణంలో ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ నిర్వహించిన మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ 79వ జయంతి ఉత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పార్వతీకుమార్ దేశ, విదేశాలలో అందించిన సేవలు నిరుపమానమైనవని ప్రస్తుతించారు. మాస్టర్ పార్వతీకుమార్ ఆశయ సాధనలో భాగంగా సంస్కృతి సదన్‌లో ట్రస్ట్ గత 12సం.లుగా నిర్వహిస్తున్న వృత్తి విద్యల శిక్షణా విధానాన్ని ఆయన ప్రశంసించారు. సభకు అధ్యక్షత వహించిన ట్రస్ట్ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ పార్వతీకుమార్ రచనలు,ప్రబోధాలు నేడు భౌగోళికంగా వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ఈ సదన్‌లో నిస్వార్థంగా జరుగుతున్న హెూమియో వైద్యం, నిరుద్యోగ యువతకు వృత్తి విద్యలలో క్రమశిక్షణతో కూడిన శిక్షణ, సంగీత జనకులం నిర్వహణాదులన్నీ పార్వతీకుమార్ ధృఢ సంకల్పం కారణంగానే ప్రయోజనాత్మకంగా జరుగుతున్నాయన్నారు. ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కె.గురుప్రసాద్ ప్రసంగిస్తూ పవిత్రమైన సంకల్పంతో చేసే సేవ వలన చేసేవారికి సంతృప్తి లభిస్తుందన్నారు. పార్వతీ కుమార్ మార్గదర్శకత్వంలో దేశ, విదేశాల్లో పలు విధాల ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు క్రమబద్ధంగా జరుగుతున్నాయన్నారు. ఈ జయంతి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 30 మంది అభ్యర్థులకు సర్టిఫికేట్లను, కొంతమందికి కుట్టు మిషన్లను అతిథులు అందజేసారు. సదన్‌లో సేవల నందిస్తున్న కార్యకర్తలకు వస్త్ర బహూకరణ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఎస్.బి.ఐ, పూర్వ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.సాయినాధరావు, ట్రస్ట్ నిర్వాహక సభ్యులు బి.ఉషారాణి, పి.రవిశంకర్, డా.ఎ.కృష్ణ ప్రసన్న, మహాత్మా గాంధీ మహిళా కేంద్ర నిర్వాహకరాలు దాట్ల రాధ సహకరించారు.

## ఆరవ జాతీయ చిత్రకళా పోటీలలో ఉద్దండపురం విద్యార్థులకు స్థానం : హెచ్.ఎం. డి.సత్యారావు

నక్కపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



ఇటీవల నిర్వహించిన ఆరవ జాతీయ చిత్రకళా పోటీలలో ఉద్దండపురం హైస్కూలు విద్యార్థులు నలుగురు ఎంపికయినట్లు హెచ్.ఎమ్. డి.సత్యారావు తెలిపారు. విజేతలకు మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రశంసాపత్రములు, గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్ మెడల్స్ జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలలో పోటీలను నిర్వహించి జాతీయ స్థాయి పోటీలకు పంపగా నలుగురు విద్యార్థులను ఎంపికచేసినట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు పోటీలలో పాల్గొన్న పది మందికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్ లు అందజేశారు. దీనిలో భాగంగా శనివారం చోడవరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యారావుకు ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో మంగళవారం జరిగిన సమావేశంలో సమాజాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే అద్భుతమైన చిత్రకళానైపుణ్యంలో ఉద్దండపురం హైస్కూలు నుండి నలుగురు ఎంపిక కావడంతో పాఠశాల చైర్మన్ వెలమశెట్టి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అందరూ చదువుతోపాటు కళలను కూడా నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వారు పేర్కొన్నారు. చిన్నారులలో నిగూఢంగా దాగివున్న ప్రతిభను బయటకు వెలికితీయాలంటే ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు.

## గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందజేసిన వైసీపీ పార్టీ

మాడుగుల, నవంబర్ 7, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఘాట్ రోడ్డులో ఈ నెల 2న జరిగిన సామాజిక సాధికార యాత్ర భారీ బహిరంగ సభ అనంతరం ఇంటికి వెళ్తున్న వాహన డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అపురూపాడ గ్రామ శివారు పెద గొర్రిగడ్డకు చెందిన కొప్పాల దేముడమ్మ, కిలంబోయిన రాజులమ్మ, బిడిజన లక్ష్మి పాక్షికంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి ముత్యాలనాయుడు స్పందించి హుటాహుటిన వైజాగ్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఘటన సంబంధించిన వివరాలు ముఖ్యమంత్రి జగన్ కి డిప్యూటీ సీఎం తెలుపగా ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున ప్రమాద పరిహారాన్ని మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వైసీపీ పార్టీ స్పందించి పార్టీ తరఫున ఒక్కొకరికీ లక్ష రూపాయల నగదును మాడుగులలో మంత్రి చేతుల మీదుగా సదరు బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. వైసీపీ పార్టీ, ప్రభుత్వం కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుంటుందని ముత్యాలనాయుడు తెలిపారు. ఎంపీపీ రామధర్మజ, మండల వైసిపి అధ్యక్షులు రాజారాం, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దేవరాపల్లి జెడ్పీటీసి కర్రి సత్యం, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి వెంకట్రావు పాల్గొన్నారు.

## మంత్రిని సత్కరించిన మాడుగుల పాత్రికేయులు

మాడుగుల, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును మంగళవారం మాడుగుల పత్రికా విలేకరులు సత్కరించారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి ముత్యాల నాయుడుని సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాత్రికేయులకు కూడా న్యాయం చేకూరిన త్వరలో ప్రభుత్వ జీవో విడుదలై విధివిధానాలు ఖరారు చేస్తారని చెప్పారు. ఎంపీపీ వి రామధర్మజ, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్ బి శ్రీనివాసరావు స్థానిక పత్రికేయులు పాల్గొన్నారు.

## మధ్యవలసలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

హుకుంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్ తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడుకి సాధ్యపడుతుందని తెలుసుకొని వైసిపి సర్పంచ్, పలువురు కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అరకు నియోజకవర్గ ఎడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలం బూర్జ పంచాయితీ మధ్య వలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చట్ట సుధీర్ కుమారీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందర్శించిన తెలుగుదేశం బృందానికి పూలమాలలు వేసి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైసీపీ సర్పంచి పాంగి బొంజు బాబు దంపతులకు మాజీ సర్పంచ్ రాజు దంపతులు, వార్డు మెంబర్లతో పాటు సుమారు 152 కుటుంబాలు తెలుగుదేశం అరకు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ సమక్షంలో టిడిపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వైసీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన నుండి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని వారికి ప్రజల బతుకులకి ఇచ్చే నాయకుడు ఒక చంద్రబాబు నాయుడుకే సాధ్యపడుతుందని ప్రజలకు అర్థమైందని ఆయన తెలిపారు. ఉద్యోగులు ప్రజలకు అందరిని కంటిలో నిద్ర లేకుండ చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ఇప్పుడు సాధనంపుదామని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతి వారిని అక్రమ కేసులతో వారు చిత్రవధ చేస్తూ శునకానందం పొందుతున్నారని అది ఎన్నాళ్లు నిలవదని ప్రజలు తిరగబడే రోజుల దగ్గర పడ్డాయని హెచ్చరించారు. గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో నెం.3 రద్దుచేసి గిరిజన నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడంలో మోసపూరిత వాక్యాలు చేస్తూ మభ్యపెడుతుందని కావున తెలుగుదేశం అధికారంలోకి వస్తే అందరి కష్టాలు తీరుతాయని నిరుద్యోగులంతా ఆలోచిస్తున్నారని రాబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కృష్ణంరాజు, పరుశురాం, విజయ్ కుమార్, బాకూరు వెంకటరమణ, అరకువలి మాజీ ఎస్ఎంపిపి పొద్దు, అమ్మన్న, మాజీ ఎమ్మెల్యే చేవేరి సోమ సతీమణి సిద్దేరిచ్చావతి, అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ఎల్బి కళావతి, టిడిపి మహిళలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారక్షణ భేరీని జయప్రదం చేయండి

మాడుగుల, నవంబర్ 7, ప్రభాతవార్త



అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 15న విజయవాడలో సిపిఎం అద్వర్యంలో జరుగనున్న ప్రజా రక్షణ బేరి కార్యక్రమం జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని పిలుపునిచ్చారు. మంగళవారం మాడుగుల మండలం శంకరం పంచాయితీలో పోస్టర్ ఆవిష్కరణ చేసి ప్రచారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి ప్రజా రక్షణ బేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అపాలని, విశాఖకు రైల్వే జోన్ వెంటనే ప్రారంబించాలని అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఉపాధి కూలిలకు రెండు వందలు రోజులు పని 600 కూలి ఇవ్వాలని,జీడీ రైతులకు బోర్డు ఏర్పాటు చేయాలని నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలాను ఐదవ షెడ్యూల్డ్‌లో చేర్చాలని, ప్రభుత్వ రంగసంస్థలు పబ్లిక్ సెక్టార్లు ప్రవేటీకరణ అపాలని యువతి యువకులను ఉపాధి అవకాశాలు కల్పించాలని పేదలకు మెరుగైన విద్యా వైద్యం అందించాలని అదిక దరల తగ్గించాలని, సుజల స్రవంతిని పూర్తి చేయాలని అనకాపల్లి జిల్లాలో అన్ని ప్రాజెక్టులు అబివృద్ధి చేయాలని షుగర్ ప్యాక్టరిలను ఆధునీకరించాలని అనేక డిమాండ్లు కూడా ఈ సభలో చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెమ్మిల ఈశ్వర రావు, ఆగరి లక్ష్మీనారాయణ మడగల శివకుమార్ లోత ఈశ్వరరావు, ముర్ల సోములు, అగరి పైడితల్లమ్మ అగరి దేముడమ్మ లోత మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విధానంలో బ్రహ్మాస్త్రంతో పురుగులు నివారణ

చోడవరం నవంబర్ 7, ప్రభాతవార్త



చోడవరం మండలం లక్ష్మీపురం, చాకపల్లి గ్రామాలలో పలువురు రైతులు డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ విధానంలో బ్రహ్మాస్త్రం తయారు చేశారు. దీని ద్వారా వరిలో వచ్చే ఆకుముడత, వివిధ పురుగులను బ్రహ్మాస్త్రంతో పూర్తిగా నివారించవచ్చునని రైతులందరూ ఈ విధంగా కషాయాలు తయారు చేసుకుని ఖర్చులు తగ్గించుకొని ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించాలని ఏపీ సీఎం అఫ్ మండల ఇంచార్జ్ ఎల్ సన్నిబాబు చెప్పారు. దీని ద్వారా ప్రకృతికి పర్యావరణానికి హాని జరగదన్నారు. ప్రకృతి వ్యవసాయ గ్రామాలలో ఎన్పిఎం షాపుల ద్వారా తక్కువ ధరలకే, కషాయాలు దొరకడం జరుగుతుంది కనుక ప్రతి ఒక్కరు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. ఎల్1 గౌరీ శంకరీ, ఎల్3లు జగదీశ్వరరావు, వి కుమార్, కే లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి అంటే చంద్రబాబు సీఎం కావాలి

### బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ప్రగడ

మునగపాక, నవంబర్ 7, ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా ఎదగాలి అంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని యలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మండలంలో గొల్లలపాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రజలకు మరింత సంక్షేమ ఫలాలు అందుతాయని, మహిళలకు ఈ పథకాల ఎంతో ఉపయోగపడతాయని 18సం.ల నిండినా ప్రతి మహిళకు నెలకు రూ.1500ల చొప్పున ఇస్తారని అన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని, జిల్లా పరిధిలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తారని అన్నారు. బీసీలందరికీ రక్షణ చట్టం తెచ్చి, బీసీ సాధికారతను కాపాడుతారని అన్నారు. ప్రతి అన్నదాతకు సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ మొల్లి వెంకటలక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జ్ మొల్లి వెంకు నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు మొల్లి అప్పలరాజు, ఐటీడీపీ జగదీష్, సూరిశెట్టి రాము, కాండ్రేగుల నూక అప్పారావు, తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం ముందడుగు

### అనకాపల్లి ఎంపీ డా.భీశెట్టి వెంకట సత్యవతి

మునగపాక నవంబర్ 7, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా జగన్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. మండలంలోని నాగవరం, గణపర్తి గ్రామాల్లో ఎంపీ నిధులతో పూర్తి అయిన సిసి రోడ్లకు ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు ఒకవైపు అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను కూడా పెద్దఎత్తున నిధులు మంజూరు చేసి గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఏ రాష్ట్రంలోనూ కూడా ఎంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరగలేదని, ప్రజలంతా గమనించి మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆమె అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ, వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, కోనపల్లి రామ్మోహన్రావు, పిల్లి అప్పారావు, వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, గణపర్తి గ్రామ సర్పంచ్ చదరం గణేష్ నాయుడు, చూచుకొండ గ్రామ సర్పంచ్ దొడ్డి సూరి అప్పారావు, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్,వైసీపీ కార్యకర్తలు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## లోతేరులో జగనన్న ఆరోగ్య సురక్ష

అరకులోయ, నవంబర్ 7, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని లోతేరు పంచాయతీ కేంద్రంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు లోతేర్ గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసిపి నాయకులు మండల వైస్ఎంపీపీ కె రామన్న, కళావతి, కె రాములమ్మ, పిఏసి హెచ్ చైర్మన్ హస్తిన కుమార్, రామారావు. నర్సింహా మూర్తి, గురు, శ్రీరాములు, రామారావు, సోమేశ్ తదితరులు పాల్గొని కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ రామన్న మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు మెరుగైన వైద్య సేవలు పొందవచ్చునని చెప్పారు.

## నాంది ఆధ్వర్యంలో విద్యార్థిలకు బ్యాగులు, కిట్లు పంపిణీ

ముంచంగిపుట్టు, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలో ఏనుగురాయి పంచాయతీ జంగంసరియా గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 1 నుండి 5వ తరగతి విద్యార్థినిలకు నాంది ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ప్రధాన హెచ్.ఎం కె.సుశీల చేతుల మీదుగా బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. నాంది సంస్థ ద్వారా విద్యార్థినిలకు బ్యాగులు అందించడం మంచి పరిణామమని, పిల్లలందరూ వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని హెచ్ఎం. సుశీల తెలిపారు. ప్రతిరోజు బడికి వెళ్లాలని, యూనిఫారం రోజు వేసుకొని బడికిరావలని విద్యార్థినిలకు ఆయన సూచించారు. అలాగే తల్లితండ్రులు సైతం పిల్లలకు ప్రతిరోజు బడికి పంపాలన్నారు. ప్రభుత్వం నుంచే కాకుండా గిరిజనుల కోసం ప్రత్యకమైన దృష్టి సారించి నాంది సంస్థ ద్వారా పంపిణి చేస్తుందన్నారు. నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో మా విద్యార్థులకు నన్హికలీ కిట్స్ ఇవ్వడం అభినందనీయ మని ఆమె అన్నారు. ఆడపిల్లల చదువుపై ప్రోత్సహిస్తున్న నాంది ఫౌండేషన్ వారికి ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. ఉపాధ్యాయుడు సిహెచ్ శివశంకర్ పడాల్, నాన్హికలి సిఏ ఎం.రాణి, విద్యా కమిటీ చైర్మన్ కె.హరిబాబు, గ్రామ వాలంటీర్ సోమేశ్, మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.3లక్షల సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నర్సీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డు అయ్యన్నకోలనికి చెందిన కొమ్మోజు వీరబాబు, లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడైన కొమ్మోజు రేవంత్ స్థానిక తురకబడిలో పదో తరగతి చదువుతూ జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడలో రాణిస్తున్నాడు. జాతీయ స్థాయి కబడ్డీ క్రీడలో రాణిస్తున్న సమయంలో ఈ ఏడాది జనవరి 29న రేవుపోలవరం బీచ్‌లో స్నానానికి వెళ్లి గల్లంతై జనవరి 30వ తేదీన తూర్పుగోదావరి జిల్లా తొండంగి వద్ద నిర్జీవమై కనిపించాడు. ఎదుగుతున్న కుమారుడు. చనిపోవడం ఆ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్కి విన్నవించగా ఎమ్మెల్యే చొరవతో సీఎం సమాయనిధి కింద రూ. 3లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తల్లిదండ్రులకు అందజేశారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్‌కు, ఎమ్మెల్యే గణేష్‌కు రుణ పడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు ఏకా శివ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపారులు వ్యాపార లైసెన్సులు తప్పక చెల్లించాలి

### వ్యాపారులకు ఎంపీడీవో కిరణ్ కుమార్ సూచన -వర్తక సంఘం నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు

ముంచింగిపుట్టు, నవంబర్ 7, ప్రభాతవార్త



జీవనోపాధి కోసం మండల కేంద్రంలోని వివిధ వ్యాపారాలు సాగిస్తున్న వ్యాపారులందరూ వ్యాపార లైసెన్సులు విధిగా చెల్లించాలని స్థానిక ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ స్థానిక వ్యాపారులను సూచించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సర్పంచ్ సీసా సుభాష్ చంద్ర అధ్యక్షతన వర్తక సంఘం ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు, వ్యాపార లైసెన్స్, లేబర్ సర్టిఫికెట్, దుకాణాల ఎదుట ట్రాఫిక్, కాలం చెల్లిన వస్తువుల విక్రయాలు తదితర వాటిపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు కచ్చితంగా పంచాయతీ అనుమతి ఉండాలని, వ్యాపారులందరూ స్థానిక గ్రామ సచివాలయం నందు సంప్రదించి తమ ఆధార్ కార్డు, జిఎస్టి సర్టిఫికెట్ లను అందజేసి విధిగా లైసెన్స్ ఫీజులు చెల్లించాలన్నారు. అలాగే వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరి దగ్గర లేబర్ సర్టిఫికెట్లు ఉండాలన్నారు. అలాగే నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదని, విక్రయించిన పక్షంలో జరిమానతో పాటు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే దుకాణాల ఎదుట చెత్తకుండీలను ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్యన్ని మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. అలాగే కాలం చెల్లిన సరుకులు, శీతల పానీయాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓపిఈఆర్డి వి.చిన్నాన, పంచాయతీ కార్యదర్శి గోపి, స్థానిక వర్తకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో క్షేత్రస్థాయి లోపాలు అధిగమించాలి : ఆర్.డి.ఓ జయరామ్

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎం.ఆర్.ఓ. అన్నాజి

నర్సీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త




పరిశ్రమల భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని నర్సీపట్నం ఆర్.డి.ఓ జయరామ్ సూచించారు. నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం కర్మాగారాల తనిఖీ శాఖ ఆధ్వర్యంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జయరాం పాల్గొని ప్రసంగించారు. పరిశ్రమల్లో క్షేత్ర స్థాయి లోపాలు అధిగమించాలని సూచించారు. భద్రతా చర్యలు తీసుకొనే ప్రగతిపథంలో పయనించాలని కోరారు. పరిశ్రమలను ప్రజలతో అనుసంధానం చేసి ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మాక్ డ్రిల్ తరచూ నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. తమ పరిధిలోని పరిశ్రమల నిర్వాహకులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తనకు నివేదిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిస్కార మార్గాలు చూపుతామన్నారు. అనకాపల్లి జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు ఐతే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. పరిశ్రమల నిర్వాహకులు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలన్నారు. ఇన్‌స్పెక్టర్ ఫ్యాక్టరీ పైడి చిన్నారావు మాట్లాడుతూ లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించడం ద్వారా స్థానిక పరిశ్రమలను, వాటిలో అమలవుతున్న. భద్రతా చర్యలు చర్చించడం ద్వారా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ మార్గాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు చర్చించామన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఈ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రమాదాలు నివారణకు గాను పరిశ్రమల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. హాఫ్ సైట్, ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌లు ఆయా పరిశ్రమల్లో పటిష్టంగా అమలు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డెక్కన్ ఫైన్ కెమికల్స్.. హెట్రో, హెచ్.పి.సి.ఎల్, వి.వి ఎస్.పి.ఎల్ శ్రీ సాయి మెరైన్ ఎక్స్‌పర్ట్స్ నీర్ అల్యూమినియం, కోస్టల్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిశ్రమల అధికారులు తమ పరిశ్రమల్లో తీసుకుంటున్న భద్రతా చర్యలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేసారు. ఈ సమావేశంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు, నర్సీపట్నం ఎం.ఆర్.ఓ అన్నాజి, ఫైర్, పోలీసు సిబ్బంది, కేశవరం సర్పంచ్ ఎం.గోవింద్ పరిశ్రమల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన భవన యాజమానులు

నర్సీపట్నం, నవంబర్ 7 ప్రభాతవార్త



నర్సీపట్నం వెంకటేశ్వర స్వామి గుడి నుంచి కొత్తవీధి మీదుగా పెదబొడ్డేపల్లి రోడ్డు విస్తరణ 30 అడుగులు చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నిర్ణయం తీసుకోవడం పట్ల భవన యజమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు ముందుకు వచ్చిన భవన యజమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## కెఎస్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా అల్లాడ సురేష్

నర్సీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త




మాజీ హెూంమంత్రి చేగుండి హరిరామజోగయ్య వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న కాపు సంక్షేమ సేన అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా నర్సీపట్నంకు చెందిన అల్లాడ సురేషన్ను నియమిం చారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నగిశెట్టి గంగబాబు సురేష్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను అహర్నిశలు శ్రమిస్తూ నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలతో పాటుగా టౌన్‌లో ఉన్న నాయకులతో కలిసి కాపు సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. తనకు ఈ బాధ్యతు అప్పగించిన ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ గుర్రాల శ్రీనివాసకి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నగిశెట్టి గంగబాబుకి ధన్యవాదాలు. తెలియజేస్తున్నానన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పూడి చక్రవర్తి, విప్పల కాళీవరప్రసాద్, మట్టా సూర్యనారాయణ, బంటు ప్రసాద్, అప్పన రాజేష్ పాల్గొన్నారు.

## కాఫీని దళారులకు విక్రయించి మోసపోవద్దు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

గిరిజన కాఫీ రైతులు కాఫీ ఫలసాయాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. కాఫీ కొనుగోళ్లు, విక్రయాలపై మంగళవారం తెలిపారు. కాఫీకి డిసెంబరు, జనవరి నెలలో మంచి ధర పలుకుతుందని అంతవరకు రైతులు వేచి ఉండాలని సూచించారు. కిలో రూ.150లు, రూ.155లకు విక్రయించడం వలన రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. రూ.300 ధర వచ్చినపుడు విక్రయించాలని చెప్పారు. ఐటిడిఏ ఈ ఏడాది కాఫీ పండ్లకు రూ.43ను ప్రకటించిందన్నారు. కాఫీ పళ్లును సరఫరా చేసిన వారం రోజుల్లో రైతులకు డబ్బులు చెల్లిస్తారని చెప్పారు. పల్పింగ్ చేసి విక్రయించగా వచ్చిన లాభాన్ని తిరిగి రైతులకు బోనస్‌గా పంపిణీ చేస్తామన్నారు. గత ఏడాది కాఫీ పళ్లను రూ.36లకు కొనుగోలు చేసి అనంతరం ఎనిమిది రూపాయలను బోనస్‌గా రైతులకు చెల్లించారని చెప్పారు. షావుకారులకు కాఫీ ఫలసాయాన్ని విక్రయిస్తే తూకంలో మోసం చేస్తారని స్పష్టం చేసారు. అదేవిధంగా షావుకారులు నాణ్యమైన కాఫీ పళ్లను కొనుగోలు చేసి కొంత మేరకు తరుగుని తీసేస్తారని చెప్పారు. మాక్స్ సంస్థ అన్నిరకాల కాఫీ పండ్లను కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు అప్రమత్తంగా ఉండి మంచి ధర వచ్చే వరకు వేచి ఉండి కాఫీని విక్రయించాలని సూచించారు.

## రూ.70.76 కోట్ల రైతు భరోసా సాయం జమ

### జిల్లాలో 1,70, 835 మంది రైతులకు లబ్ధి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,నవంబర్ 7, ప్రభాతవార్త

రైతులు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సాయాన్ని సక్రమంగా వ్యవసాయ పెట్టుబడులకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పుట్టపర్తి నుండి ఐదవ ఏడాది, రెండవ విడత రైతు భరోసా పంపిణీ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని మంగళవారం స్థానికి కాఫీ హౌస్ నుండి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష 70 వేల 835 మంది రైతులకు రూ. 70.76 కోట్ల రైతు భరోసాను నేరుగా రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. అటవీ హక్కుపత్రాలు కలిగిన రైతులకు రైతు భరోసా వస్తున్నది లేనిది రైతులను అడిగి తెలుసుకున్నారు. కాఫీ రైతులతో మాట్లాడి ఈ ఏడాది కాఫీని ఎంతకు విక్రయిస్తున్నారని ప్రశ్నించారు. దళారులకు విక్రయించ కూడదని జి.సి.సి., చింతపల్లి మాక్స్ సొసైటీకి కాఫీని విక్రయించాలని సూచించారు.

### రాగులు కిలో రూ.38.40 పైసలు మద్దతు ధర....

రాగులకు కిలోకు రూ.38.40 పైసలు మద్దతు ధరను ప్రభుత్వ ప్రకటించిందని చెప్పారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. రైతులు రాగులను పౌర సరఫరాల శాఖకు విక్రయించాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ తూకంలో కచ్చితత్వం ఉంటుందని చెప్పారు. దళారులకు విక్రయిస్తే మోసగిస్తారని చెప్పారు. షావుకారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు రైతు భరోసా నమూనా చెక్కును పంపిణీ చేసారు. ఆ తరువాత పట్టు పరిశ్రమ శాఖ, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్సును సందర్శించారు. పట్టు పురుగులు పెంపకం ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తున్నాయని చెప్పారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గిరిజన రైతులకు అందిస్తున్న సేవలకు అడిగి తెలుసుకున్నారు. పశు సంవర్ధక సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకలు నరసింహం, జిల్లా సెరికల్చర్ అధికారి అప్పారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు మినుముల సరస్వతి, పాడేరు ఎంపిపి ఎస్. రత్నకుమారి, వ్యవ సాయ సలహా మండలి సభ్యులు కన్నాపాత్రుడు, మాజీ ఎంపిపి మంగ్లన్న దొర, సర్పంచుల పోరం అధ్యక్షలు చిట్టబాబు మార్కెట్ కమిటీ అధ్యక్షులు పి. సూరిబాబు, పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 7:13 AM Page 1



పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త



విజయనగరం కరువుతో అల్లాడుతున్న రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన నేత గురాన అయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో రైతుగర్జన కార్యక్రమం నిర్వహించి ఎండిన పంట పొలాలను పరిశీలించామన్నారు. జిల్లావ్యాప్తంగా పచ్చని పైరుతో కళకళలాడాల్సిన వరి పంట ఎండిపోతోందని అంతలా కరువు ఛాయలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావంతో ఈ ఏడాదిలో పంటను నష్టపోగా పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో జిల్లాలో ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం 40 వేల ఎకరాల వరి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలుస్తోందన్నారు. ఈ ఏడాది ప్రాజెక్టులు నీరు శివారు గ్రామాల వరకు చేరే పరిస్థితే లేకపోయిందని అటు వర్షాలు లేక ఇటు కాలువల నీరందక ఎకరాకు 30 నుంచి 35 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతు చివరకు పంటలను పశుగ్రాసం కోసం వాడే దుస్థితి నెలకొంటుందన్నారు. పంటనష్టానికి వర్షాభావ పరిస్థితులే కారణమన్నది వాస్తవమైనప్పటికీ కష్టకాలంలో రైతులకు ధైర్యం చెప్పాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందన్నారు. రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్న వైనాన్ని గుర్తించి వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని అంచనా వేసే రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి వాస్తవపరిస్థితులను నివేదికగా అందించాలని, నష్టాలబారిన పడిన పంట కోసం పెట్టిన పెట్టుబడి ఇచ్చేలా ఎకరాకు రూ.30 వేలు చొప్పున పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తీవ్ర కరువు పరిస్థితుల్లో రైతాంగం ఉంటే వారి సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో కనీసం చర్చించకపోవడం జగన్ ప్రభుత్వానికి అన్నదాతల సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కరువు కోరల్లో చిక్కి రైతాంగం విలవిల్లాడుతున్న ఈ కష్టకాలంలో నిబంధనలను సడలించి అయినా యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సిస్టమాటిక్ ఓటర్స్ విధానంపై అవగాహన

భోగాపురం,, నవంబర్ 7, ప్రభాతవార్త




సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టరల్ పార్టిసిఫేషన్ (సీప్)2023 కార్యక్రమాన్ని డెంకాడ మండలంలో ఎంవిజిఆర్ కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్‌లో తహాశీల్దార్ ఆదిలక్ష్మి, డిప్యూటీ తహాశీల్దార్ క్రాంతి డెంకాడ మండలంలో ఎలక్టోరల్ ఎన్‌రోల్‌మెంటు చేయడానికి, నమోదు ప్ర క్రియపై అవగాహన కల్పించడానికి నిర్వహించారు. ఈ సందర్భం గా తహాశీల్దార్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ కాబోయే ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఎన్నికల ప్రక్రియను తెలుసుకుని ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. యువత ఎన్నికల ప్రక్రియపై సరైన అవగాహన కలిగి ఉండి, తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో చురుకుగా పాల్గొన్నప్పుడు, వారు ప్రజాస్వామ్యంలో బాగమై, తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషిస్తారన్నారు. డిప్యుటీ తహాశీల్దార్ క్రాంతి ఎన్నికల నమోదు ప్రక్రియలో వాటి ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎస్.మోహన్‌కుమార్, విఆర్ఓ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ వై.సుభాషిణితో పాటు ఎంవిజిఆర్ సంస్థ ప్రతినిధులు విద్యార్థి సమన్వయ కమిటీ సభ్యుడు బి.హరికుమార్ పాల్గొన్నారు.

## రచ్చబండలో వైసీపీ పాలనను ఎండగట్టాలి : సంధ్యారాణి

సాలూరు, నవంబర్ 7, ప్రభాతవార్త



ఓటరు వెరిఫికేషన , కుటుంబ సాధికార సారధుల నియామకాలు, టెలిగ్రాం బాట్ లాగిన్‌లపై అందరికీ తెలియజేయాలని ఇంకా టెలిగ్రాంచాట్‌లో భవిష్యత్‌కు గ్యారంటీ రిజిస్ట్రేషన్లు నమోదు చేయాలని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం ఉదయం క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా నియోజవర్గంలో ఇంటింటికి ప్రచారానికి వెళ్ళినప్పుడు నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమ్యలను ప్రజలు తెలియజేస్తున్నారని కాబట్టి గ్రామాల్లో వార్డుల్లో రచ్చబండ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వైసిపి అవినీతిపై ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానోఫెస్టోను ఇంటింటికి వెళ్ళి వివరించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్‌కు గ్యారంటీ బాండ్లు ప్రతి ఇంటికి అందించాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని పలు సూచనలిచ్చారు. నిమ్మాది చిట్టి, లక్ష్మజి, చంద్ర, శోభారాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువులను సంరక్షించండి...

విజయనగరం అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త




నవజాత శిశువులను సంరక్షించాలని వారిపట్ల తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది జాగ్రత్త వహించాలని మంగళవారం ప్రపంచ నవజాత శిశువు సంరక్షణ దినోత్సవం సందర్భంగా నవంబర్ 7 (వరల్డ్ ఇన్‌ఫ్రంట్ ప్రొటెక్షన్ డే) సందర్భంగా పూల్‌బాగ్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రంలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి పాల్గొని ప్రసంగించారు. నవజాత శిశువుల ఆరోగ్యంపై డాక్టర్లు సూచించిన జాగ్రత్తలను పాటించాలని, స్కానింగ్ ద్వారా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసి ఆడపిల్ల అయితే గర్భంలోనే తుంచడం చట్టరీత్య నేరమని దీనికి బాద్యులైన వారికి శిక్ష, జరిమానా విదించిబడునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర అచ్యుతకుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.పల్లవి, టూటౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పొడుగు రామారావు, సీనియర్ అడ్వకేట్స్ మీసాల తాడిరాజు, డాక్టర పైలకుమార్, హాస్పిటల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, ఆశ, అంగన్వాడీ వర్కర్స్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి నోరు అదుపులో ఉంచుకోవాలి

విజయనగరం అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి చేస్తున్న దోపిడీ, అవినీతి, అసమర్థ పరిపాలనను అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు దశలవారీగా మద్యపాన నిషేదాన్ని అమలు చేస్తామన్న మీ వాగ్దానాలు ఏమయ్యాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు నడికుదుటి ఈశ్వరరావు అన్నారు. మంగళవారం విజయనగరం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పే దమ్ము ధైర్యం లేక రాష్ట్ర వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణరెడ్డి, అంబటి రాంబాబుల, ఎ2 ముద్దాయి అయినటువంటి విజయసాయిరెడ్డి లేని పోని నిందలు వేసి ఒక మహిళా అధ్యక్షురాలిని అవహేళనగా మాట్లాడటం వైసిపి నాయకులు దురా మ్రగపు చేష్టని ఖండిస్తున్నామని తెలియజేసూ మీ బెదిరింపులకు బిజెపి పార్టీ భయపడదని హెచ్చరిస్తున్నామన్నారు. మీరు విప్పితే ఒక్కటి కూడా నిజం మాట్లాడరని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలుసునని కాబట్టి విజయ్‌సాయి రెడ్డి మీరు మీ ముఖ్యమంత్రి ముఖ్యంగా గుర్తించుకోవాల్సిన విషయం గత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో హయాంలో మీరు చేసిన దోపిడీలు, దొంగతనాలు కుంభకోణాలు అవినీతి పరిపాలనలో మీకు సిబిఐ కోర్టు 16 నెలలు జైలు శిక్ష అనుభవించారు మరచిపోతున్నారన్నారు. మా రాష్ట్ర అధ్యక్షురాలుపై ఇకపై ఎటువంటి అవాకులు, చవాకులు పేలిన మీరు కూడా కటకటకాలు లెక్కపెట్టాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శులు బొబ్బిలి శ్రీను, ఉప్పలపాటి రాజేష్‌వర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు, భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, సంబరల లక్ష్మి నరసింహ, మహిళామోర్చా అధ్యక్షురాలు గండికోట శాంతి, ఇమంది సుదీర్, గోపాలకృష్ణ, కంది సీతారాం, కొండల శ్రీనివాస్, మజ్జి శ్రీనివాస్, నీలాపు దేవి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజలకు అండగా వైసీపీ ప్రభుత్వం : ఎమ్మెల్యే

రామభద్రాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



గిరిజన ప్రజలకు వైసిసి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. సోమవారం ఉదయం రామభద్రపురం మండలం రావివలస పంచాయతీ పరిధిలో గల మల్లు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజన ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందజేస్తున్న సంక్షమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు నీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. దానికి ఆయన స్పందిస్తూ తప్పకుండా సమ్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కావు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, సర్పంచ్ కుమారి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం వైసిసి నాయకులు, పాల్గొన్నారు.

## గుర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

గుర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



స్థానిక పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించిన ఆమె స్టేషన్ ప్రాంగణం, ప్రాపర్టీ గది, రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీసు సిబ్బంది ఎం.ఎస్. పిలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నూతన వస్త్రాలు వితరణ చేశారు. అలాగే పోలీసు అమరవీరులు దినోత్సవం నాడు స్థానిక ఎస్.ఐ విద్యార్థులకు ఎస్.ఎ రైటింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్పీ వెంట చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, చీపురుపల్లి సి.ఐ హెచ్.ఉపేంద్ర, గుర్ల ఎస్.ఐ శ్రీహరిబాబునాయుడు, తదితర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం హెల్త్ సర్వేను నిర్వహించాలి : డా.హేమా నాయక్

పార్వతీపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్ముమూ, మాజీ అడిషనల చీఫ్ సెక్రటరీ ఆఫ్ వెస్ట్‌బెంగాల్ మదన్‌లాల్ మీనాను సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సాలూరు దగ్గర ఉన్న ట్రైబల్ యూనివర్సిటీకీ చాన్సలర్‌గా నియమించినందుకు అరుకు పార్లమెంటరీ ప్రొగ్రెసిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ హేమానాయక్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ట్రైబల్ ఏరియాలలో హెల్త్ సర్వేను నిర్వహించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోనూ,అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్నటువంటి ట్రైబల్ ఏరియాలో కొండ ప్రాంతాల్లో ప్రజలు క్యాన్సర్, మలేరియా, కొన్ని ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. పార్వతీపురం జిల్లాలోని కురుపాం, గుమ్మలక్ష్మీపురం కొండ శిఖరాల్లో నివసిస్తున్న ఆదివాసీ ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందక వారు ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడుతుండటం దురదృష్టకరమన్నారు. డాక్టర్ నాయక్ నిర్వహించిన మెడికల్ క్యాంపుల్లో ఆయన గమనించి విషయాలలో అత్యధికంగా అక్కడి ప్రజలు క్యాన్సర్, మలేరియా వంటి రోగాల బారిన ఎక్కువగా పడుతున్నట్లు తేలిందన్నారు. ఈ సందర్భంగా తాను ప్రభుత్వం ఇటువంటి షెడ్యూల్ ట్రైబల్ ఏరియాలలో మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి హెల్త్ సర్వేని నిర్వహించాలని అభ్యర్థిస్తున్నానన్నారు.

## పోలమాంబ ఆలయానికి కొత్త ఈవో

మక్కువ, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని శంబర గ్రామంలో వేంచేసియున్న ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి ఆలయానికి నూతన కార్యనిర్వాహణాధికారిగా వి.వి. సూర్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈవో సూర్యనారాయణ టెక్కలి మండలం రావివలస గ్రామంలో ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో కార్యనిర్వాహణ అధికారిగా పని చేశారు. మునపటి ఈవో వాకచర్ల రాదాకృష్ణ సూర్యనారాయణకు బాధ్యతలు అప్పగించారు.

## ప్రకృతి వ్యవసాయం బాగుంది : ఫ్రాన్స్ యువత కితాబు

వేపాడ, నవంబర్ 7, ప్రభాతవార్త



వేపాడ మండలంలోని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు బాగున్నాయంటూ ఫ్రాన్స్ దేశానికి చెందిన యువత శలిస్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మండలం లోని ప్రకృతి వ్యవసాయపై తెలుసుకోవడా నికి కుమ్మపల్లి, వీలువర్తి గ్రామాల్లో డిపిఎం, రీజనల్ అధికారుల సమక్షంలో అమె పరిశీలన జరిపారు. ప్రకృతి వ్యవసాయ వివిధ ఏటీఎం మోడల్స్ ఏ గ్రేట్ మోడల్,ప్రకృతి వ్యవసాయంలో వాడుతున్న ద్రావణాలు కసాయాలను ఆమె పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే వరా ్ధార భూముల్లో పండిన వరి పంటను పంట కోత ప్రయోగలో వచ్చిన దిగుబడిని గమనించారు. రసాయనిక వ్యవసాయం కన్నా ప్రకృతి వ్యవసాయంలో నాలుగు వేల నుంచి ఐదు వేల రూపాయలు వరకు ఖర్చు తగ్గుతుందని రెండు క్వింటాళ్ళ దాన్యం దిగుబడి పెరుగుతుందని, రైతులు ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధికారులు కృష్ణారావు, ప్రకాష్, హేమసుందర్, ఎంపిపి డి.సత్యవంతుడు, కుమ్మపల్లి గ్రామ పెద్ద లగుడు శ్రీను, అర్బీకే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా ప్రభుత్వం : కలెక్టర్

గజపతినగరం, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని, అందులో బాగంగానే ప్రతి యేటా రైతు భరోసా ద్వారా రైతులకు సాయాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర జి. నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జిల్లాస్థాయి రైతుభరోసా పీఎం కిసాన్ కేంద్ర వరుసగా ఐదో ఏడాది రెండో విడత పెట్టుబడి సాయాన్ని అందించే కార్యక్రమా న్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా జిల్లాలోని రెండు లక్షల 63 వేల 394 మంది రైతుల ఖాతాల్లో 108 కోట్ల 42 లక్షల రూపాయలు జమ కానున్నట్లు తెలిపారు. రైతులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో రైతుభరోసా కేంద్రాలు ద్వారా విత్తనాలు ఎరువులు సకాలంలో అందించడం జరుగుతుందన్నారు. రైతుల పండించిన దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం తద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఆ లక్ష్యంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ అనగా తమ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండగగా మార్చిందన్నారు. గతంలో ఎరువులు, విత్తనాల కోసం రైతులు రోడ్లు ఎక్కే వారిని, ఆ పరిస్థితి లేకుండా సొంత గ్రామాల్లోనే రైతులకు ఎరువులు, విత్తనాలు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి రైతు ఆనందంగా ఉన్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇంతగా పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేరన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. అనంతరం రైతులకు చెక్కులు పంపిణీ కార్యక్మమం చేపట్టారు. అలాగే వ్యవసాయ రూపొందించిన స్టాల్స్‌ను సందర్శించారు. డ్రోన్లను ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, డిసిఎంఎస్ ఛైర్మన్ అవనాపు భావన, అవనాపు విక్రమ్, వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు వీటి రామారావు, ఎడిఎ కె.మహరాజన్, ఎంపిపిల బెల్తాన జ్ఞానదీపిక, చల్లా చల్లంనాయుడు, జడ్పీటీసీ గారతవుడు, రాపాక సూర్యప్రకాశరావు, వ్యవసాయ సలహా మండల ఛైర్మన్లు సామంతుల పైడిరాజు, కృష్ణ, వ్యవసాయ అనుబంధశాఖ జిల్లా అధికారులు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన తహాశీల్దార్

మక్కువ, నవంబర్ 7, ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో మం గళవారం మండల తహాశీల్దార్ ఆవాల సూర్యనారాయణ పరిశీలిం చారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి మెరుగుపడే విధంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించా లని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. పరీక్షల సమయం వరకు వారానికి ఒక రోజు పాఠశాలకు వచ్చి విద్యార్థుల పురోగతి పరిశీలిస్తామని అన్నారు.

## సామాజిక సాధికార యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన జెడ్పీచైర్మన్

పార్వతీపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



సామాజిక సాధికారయాత్ర కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలనకు మంగళవారం నాడు పార్వతీపురం నియోజకవర్గం విచ్చేసిన ఉమ్మడి జిల్లా జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్టీ పరిశీలులు శోభాహైమావతికి లచ్చయ్యపేట గ్రామం వద్ద స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం లచ్చయ్యపేట గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న మీడియా సమావేశం ప్రదేశం పరిశీలనతో పాటు ఖాసాయపేట గ్రామం వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సచివాలయం భవనం పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కడి నుంచి నేరుగా పార్వతీపురం పాత బస్టాండ్ వద్ద సబావేదిక స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అద్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్‌రాజు, టిట్కో చైర్మన్ జె.ప్రసన్నకుమార్, జె.సి.ఎస్ కన్వీనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలు వేలం

లక్కవరపుకోట, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని వివిధ కారణాలతో పట్టుబడిన సీజ్ అయిన ఐదు వాహనాలను ఈ నెల 10 శుక్రవారం వేలం వేస్తున్నట్లు ఎస్.ఐ ముకుందరావు తెలిపారు. తహాశీల్దార్ సమక్షంలో వేలం వేస్తున్నట్లు ఆసక్తిగలవారు పాల్గొనాలని కోరారు. ఈ ఐదు వాహనాలకు సంబందించిన యజమానులు ఆయా వాహనాలను విడిపించేందుకు ఆసక్తి చూపలేదని, నోటీసులు ఇచ్చినా స్పందించలేదని తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వేలం వేస్తున్నట్లు తెలిపారు.

## నేడు ఖాసాపేటలో ఉచిత వైద్యశిబిరం

లక్కవరపుకోట, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని ఖాసాపేట గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పాల్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాస్టర్ దానియల్స్ తెలిపారు. విశాఖపట్నానికి చెందిన మెడీకవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో గుండె సంబంధిత వ్యాదులు, అన్ని రకాల వ్యాదులకు సంబంధించిన పరీక్షలు చయబడునని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతులకు నష్టపరిహారం పెంచాలి

దత్తిరాజేరు, నవంబర్ 7, ప్రభాతవార్త



దత్తిరాజేరు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి అప్రోచ్ రోడ్డుకు భూములు ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం పెంచాలని ఆర్డీవో సాయిశ్రీకి రైతులు కోరారు. మంగళవారం ఎస్.బూర్జవలస పంచాయతీ భవనం రైతులతో ఆమె మాట్లాడారు. గిరిజన యూనివర్సిటీ ఇక్కడ కట్టడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని వెడల్పు అయిన రోడ్డు నిర్మిస్తారు కాబట్టి రైతులు సహకరించాలని భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారని అన్నారు. 2013 సంవత్సరం ప్రకారం అప్పుడు మార్కెట్ విలువ ప్రకారం రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములకు ఒక రేటు లోపల ఉన్న భూములకు ఒక రేటు రైతులకు వరిస్తుందన్నారు. రోడ్డుకి ఆనుకుని ఉన్న భూమికి 11.50 లక్షలు రూపాయలు వర్తించి దానికి రెండున్న రెట్లు ఎక్కువ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. లోపల ఉన్న భూమికి ఏడు లక్షలు దానికి రెండున్నర రేట్ల కలిపి ఇస్తారన్నారు. భూమి మీద ఉండే మొక్కలకు కూడా నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. రోడ్డుకు అనుకున్న భూమికి ఒక రేటు లోపల భూమికి ఒక రేటు కాకుండా అందరికీ సమానంగా నష్ట పరిహారం చెల్లించాలని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు ఆర్డీవోకి తెలిపారు. ఆర్డీవో స్పందిస్తూ నేను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల తహాశీల్దార్లు రమేష్, సులోచనరాణి సర్వేయర్లు తిరుపతిరావు, సత్యం ఆర్ఐచ విఆర్ఓ చిరంజీవి పాల్గొన్నారు.

## వార్డు సచివాలయాల్లో సంక్షేమ పథకాల బోర్డులు ఏర్పాటు చేయాలి

నెల్లిమర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీలో ఈ నెల 9వతేదీ నుంచి వార్డు సచివాలయాల్లో జరుగునున ్న సంక్షేమ పథకాల బోర్డుల ఏర్పాటు, చేపట్టనున్న సదస్సుల గురించి ప్రజలకు ప్రధానంగా లబ్దిదారులకు తెలియజేయాలని నగరపంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. నగర పంచాయితీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికంగా ఉన్న 8వార్డు సచివాలయాల్లో బోర్డుల ఏర్పాటుకు సచివాలయాల కార్యదర్శులు చర్యలు చేపట్టాలని అన్నారు. సంక్షేమ కేలండర్‌లను సచివాలయంలో ప్రదర్శించాలని సూచించారు. లబ్దిదారులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని అన్నారు. 9న మొయిత జంక్షన్ 1 సచివాలయం, 10న మొయిద జంక్షన్ 2 సచివాలయం, 14న జరజాపుపేట 1 సచివాలయం, 15న జరజాపుపేట 2 సచివాలయం, 16న ఇందిరా కాలనీ సచివాలయం, 17న గాంధీనగర్ కాలనీ సచివాలయం, 21న పద్మశాలి వీధి సచివాలయంల్లో సంక్షేమ బోర్డులు ఏర్పాటు, సదస్సుల నిర్వహణ చేపట్టాలని కమీషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశే ్వశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, నగర పంచాయితీ సిబ్బంది, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధి గురించి ప్రజలకు వివరించాలి : ఎంపీడీఓ రామారావు

నెల్లిమర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు సచివాలయాల కార్యదర్శులు, సంక్షేమ సహాయకులు సన్నద్ధంకావా లని ఎంపీడీఓ జి.రామారావు సూచించారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సచివాలయాల కార్యదర్శులకు, సంక్షేమ సహాయకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న లబ్దిదారులందరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారికి ఏయే పథకాల్లో లబ్దిచేకూరిందో, ఎంత సొమ్ము జమ అయ్యిందో తెలియజెప్పాలని అన్నారు. ముందుగానే ఇంటింటి ప్రచారం చేపట్టి శత శాతం లబ్దిదారులు అవగాహన సదస్సులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఐఓపిఆర్‌డి కె.సింహాద్రి, సచివాలయాల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టె ంట్‌లు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

గుర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష దోహదపడుతుందని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం పల్లిగండ్రేడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఎ ఛైర్మన్ బంగారునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, ఎంపిటిసి జోగినాయుడు, సర్పంచ్ శంకరయ్య, యడ్ల కృష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంతాం బడేవలసలో రేషన్ డిపో ఏర్పాటు

పాచిపెంట, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని కేసలి పంచాయతీ కుంతాం, బడేవలసలో తాత్కాలికంగా రేషన్ డిపో ఏర్పాటు చేయనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా జిసిసి డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్ తెలిపారు. కుంతాంబడేవలసతో పాటు మరో 22 గ్రామాల ప్రజలు రేషన్ తీసుకోవడానికి సుమారు 20 కిలోమీటర్ల వెళ్ళాల్సి వస్తుందని, రేరషన్ తీసుకోవడానికి చాలా ఇబ్బందులు గురవుతున్నామని, ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి తమ గ్రామాలకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి డిపో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. దీనిలో భాగంగా మంగళవారం జీసీసీ మేనేజర్ మహేంద్రకుమార్, డీఎస్ఓ ఆర్.శివప్రసాద్, సిఎస్‌డిటి రంగారావు, కుంతాంబడేవలస స్థానిక ప్రజలతో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో మాట్లాడి త్వరలో కుంతాంబడేవలసలో రేషన్‌డిపో ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించిన డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

emtpy file:Layout 1 1/1/02 6:08 AM Page 1



# ఓకే చోట ఇద్దరు 'గజిని'లు



సినిమా ప్రేక్షకుల్లో 'గజిని' సినిమాల కోసం ఎంత ఆసక్తి ఉంటుందో చెప్పాల్సినపనిలేదు. దర్శ కుడు ఏఆర్ మురుగదాస్ కోలీవుడ్‌స్టార్ హీరో సూర్యతో చేసిన తొలి సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. ఆపై హిందీలో హీరో అమీర్‌ఖాన్‌తోకూడ అదే పేరుతో చేయగా అక్కడ కూడా బాక్సాఫీసు వద్ద రికార్డులను తిరగరాసింది.. అంతేకాదు టాలీవుడ్ లో తొలి 100 కోట్ల చిత్రంగా రికార్డుల కెక్కింది..అయితే ఇంత స్పెషల్ చిత్రం అయిన ఈ మూవీ హీరోలు ఇద్దరు కూడ ఒకే ఫ్రేమ్‌లో కన్పిస్తే ఫ్యాన్స్ ఆనందానికి హద్దులుండావు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రవి.కె.చంద్రన్ ఈ ఫొటోను షేర్ చేశారు. కమల్‌హాసన్ బర్త్‌డే వేడుకలో ఈ ఇద్దరు గజినీలు ఒకే ఫ్రేమ్‌లో అంటూ స్నాప్‌ను ఆయన షేర్ చేయగా, ఇపుడు వైరల్‌అవుతోంది.

# 'కోట బొమ్మాళి పిఎస్' చాలా సంతృప్తినిచ్చిన కథ: అల్లు అరవింద్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో,శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్న చిత్రం కోటబొమ్మాళి పిఎసన..తేజ మార్ని దర్శకుడు.. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.తాజాగా ప్రసాద్‌ల్యాబ్స్‌లో టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. టీజర్‌ను లాంచ్



చేయటం హ్యాపీగా ఉందన్నారు.. ఒరిజినల్ చూశానని, ఇందులో చాలా మార్పులు చేశారన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. మంచి సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.అల్లు అరవింద్ మాట్లాడుతూ, రాజకీయ నాయకులు పోలీసులను ఎలా వాడుకఉంటున్నారనే దానిపైనే సినిమా ఉంటుందని తెలిపారు. పోలీసులు పడే ఇబ్బందులు, బాధలు ఇందులో ఉంటాయని తెలిపారు. నాకు చాలా సంతృప్తినిచ్చిన కథ అని అన్నారు. కార్యక్రమంలో రాహుల్‌విజయ్, శివాని రాజశేఖర్, చిత్ర దర్శకుడు తేజ మార్ని,నిర్మాత విద్యా, బన్నీవాస్, ఎస్‌కెఎన్ తదితరులు మాట్లాడారు.

# ఆ నమ్మకం కలిగింది: 'స్రవంతి' రవికిశోర్

'స్రవంతి' మూవీస్ అధినేత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తాజా చిత్రం 'దీపావళి'. కృష్ణచైతన్య సమర్పకుడు.. ఆర్‌ఏ వెంకట్ దర్శకత్వం వహించారు. పూరాము, కాళీ వెంకట్ ప్రధాన పాత్రల్లోనటించారు. రవికిశోర్ నిర్మించిన తొలి తమిళచిత్రం కీడకు ఇది తెలుగు అనువాదం.. దీపావళి పేరుతో ఈనెల11న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. నిర్మాతగా 33 ఏళ్ల ప్రయాణం.. .దాదాపుగా నేను చేసిన సినిమాలన్నీ సంతృప్తి నిచ్చాయి. ఆయా సినిమాట్ల గర్వంగా ఉనాను.. నాకు కథ బాగా నచ్చితే ముందడుగు వేస్తాను.. నమ్మకం లేకపోతే సినిమా చేయను..డబ్బులు గురించి ఆలోచించను.. ప్రేక్షకులకు కనెక్ట్ తుందా లేదా? అని ఆలోచిస్తా.. మొదటి ఫ్రేమ్ నుంచి చివరి వరకు దర్శకుడు ఏం తీయ బోతున్నాడో నాకు ముందుగా తెలియాలని కోరుకుంటా.స్క్రిప్ట లాక్ అయిన తర్వాతే సెట్స్‌మీదకు వెళ్తా. దీపావళి సందర్భంగా ఈచిత్రాన్ని దీపావళి పేరుతో ఈనెల 11న విడుదల చేస్తున్నాం. తమిళనాడులో కిడ పేరుతో వస్తుంది. నేను కథ నమ్మి ఇన్వెస్ట్ చేశా.. లాభం సంగతి పక్కనపెడితే ఎంత మంచి సినిమా అవుతుందని నమ్మాను. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంని అన్పించింది.. రామ్ హీరోగా సినిమా చేయాలని ప్రయత్నాలు జరుగు తున్నాయి. స్క్రిప్ట వర్క్ జరుగుతోంది.. కథపై నాకు సంతృప్తి కలిగినపుడు రామ్ హీరోగా సినిమా చేస్తా. రామ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా చేయాలని నాకు ఉంది.. ముందు తన కమిట్‌మెంట్స్ ఏం ఉన్నాయో త్రివిక్రమ్ చూసుకోవాలి.. రామ్ హీరోగా చేస్తే ఈ స్క్రిప్ట బావుంటుందని ఆయన అనుకోవాలి.




# బర్త్‌డే సందర్భంగా 'అశ్వద్ధామ' లుక్

హృతిక్ శౌర్య, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం అశ్వద్థామ.. చంద్రశేఖర్ ఆజాద్ పాటిబండ్ల దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని స్లిక్‌నైన్ స్టూడియో సంస్థ నిర్మిస్తోంది.. హీరో హృతిక్ శౌర్య పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, యూనిట్ ఫస్ట్‌లుక్‌ను విడుదలచేసింది.కాగా ఓటు చిత్రంతో ఆయన హీరోగా కెరీర్ స్టార్ట్‌చేశారు.



ఈచిత్రంలో ఆయన ప్రాపర్ కమర్షియల్ హీరోగా కన్పించనున్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, రూరల్ బ్యాక్‌డ్రాప్‌లోకథ ఉంటుందనారు. పక్కా కమర్షియల్ అంశాలతోతెరకెక్కుతోందని తెలిపారు. హీరోకి ఇది మంచి చిత్రం అవుతుందని తెలిపారు.




సూపర్‌స్టార్ మహేష్‌బాబు,త్రివిక్రమ్ శ్రీనివాస్ 13ఏళ్ల విరామం తర్వాత 'గుంటూరు కారం'తో కలిసి వస్తున్నారు. వీరి కలయికలో మరో చిరస్మరణీయ చిత్రం వస్తుందని అభిమానులు ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. నిర్మాత ఎస్. రాధాకృష్ణ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇపుడు అభిమానులు ఈచిత్రం నుంచి మొదటిపాట కోసం ఎదురుచూస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి ధమ్ మసాలా వంటి స్పైసీ ట్రాక్‌తో దీపావళిని జరుపుకోవాలని మేకర్స్ నిర్ణయించారు.. దర్శకుడు త్రివిక్రమ్ పుట్టినరోజు సందర్భంగా నవంబర్ 7న ఈపాటను విడుదల చేశారు. యువసంచలనం శ్రీలీల ఈచిత్రంలో మహేష్‌తో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం దక్కించుకుంది. మీనాక్షి చౌదరి, జగపతిబాబు, జయరామ్, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ వంటి ప్రముఖ నటీనటులు ఉన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.

**హీరో కార్తీ తన 25వ చిత్రం 'జపాన్'తో రాబోతున్నారు.. రాజు మురుగన్ దర్శకత్వం వహించారు. ఈ పాన్‌ఇండియా థ్రిల్లర్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్‌ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దీపావళి కానుకగా ఈనెల 10న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో అను ఇమ్మాన్యుయేల్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

**దర్శకుడు 'జపాన్' కథ చెప్పినపుడు ఏమన్పించింది?**
రాజు మురుగన్ చాలా వైవిధ్యమైన దర్శకుడు. తన ప్రతిసినిమాను డిఫరెంట్‌గా చూపిస్తారు. కార్తీగారు, డ్రీమ్ వారియర్ పిక్చర్స్, రవి వర్మన్. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం, ఇలా జపాన్ టీం చాలా పెద్దది.. కథ, పాత్ర చాలా యూనిక్. ఇలాంటి కథను గతంలో వినలేదు. ఇలాంటి సినిమాను చూడటానికి ఆడియన్‌గా కూడ చాలా ఆసక్తిచూపిస్తాను.

**కార్తీతో నటించటం ఎలా ఉంది?**
ఆయన అద్భుతమైన నటుడు. తను టీం ప్లేయర్.. ఏదైనా సన్నివేశం చేసే ముందు చర్చించుకునేవాళ్లం.. ఆఫ్ స్క్రీన్ కార్తీగారు గ్రేట్ హ్యూమన్ బీయింగ్.. ఇది కార్తీ గారికి 25వ చిత్రం ఆయనతోపనిచేయటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.. ఆయన చాలా కేర్ తీసుకోవటమే కాదు, చాలా సపోర్ట్ చేస్తారు. గ్రేట్ కో యాక్టర్ ఆయన.




**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఇందులో నా పాత్ర సర్‌ప్రైజ్ ఎలిమెంట్‌గా ఉంటుంది.. దాని గురించి ఇపుడేఎక్కువగా రివీల్ చేయకూడదు.. ఇందులో నటిగా కన్పిస్తాను.. నా పాత్ర జపాన్ జీవితంలోకీలకంగా ఉంటుంది.. కార్తీ, నాపాత్రకు మధ్య చాలా ఆసక్తికరమైన ట్రాక్ ఉంటుంది.. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.

**ఎస్‌ఆర్ ప్రభు నిర్మాణంలో పనిచేయుటం ?**
ఆయన సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉన్న ప్రొడ్యూసర్.. జపాన్ కోసం బెస్ట్ టీం ఇచ్చారు.. కార్తి, రాజమురస్, రవి వర్మన్, జీవి ఇలా అద్భుతమైన టీంతో పనిచేశాం. కేరళ, కాశ్మీర్,చెన్నై ..ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్‌లోషూట్ చేశాం.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించారు.. నేను పనిచేసిన బెస్ట్ ప్రొడ్యూసర్స్‌లో ప్రభు గారు ఒకరు.

**ఎలాంటి పాత్రలు చేయాలను కుంటున్నారు?**
నాకు డ్రీమ్ రోల్స్ అంటూ ఏమీలేదు.. ప్రేక్షకులు ఇష్టపడే పాత్రలు చేయాలని ఉంటుంది.. అలాంటి మంచి పాత్రలు , కథలు రావాలని కోరుకుంటున్నాను.

# సత్యం రాజేష్ 'టెనెంట్' విశేషాలు



'మా ఊరి పొలిమేర 2' సంచలన విజయంతోనటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న హీరో సత్యం రాజేష్. ఆయన హీరోగా నటిస్తున్న మరో చిత్రం టెనెంట్... మేఘా చౌదరి హీరోయిన్.. ఈచిత్రానికి వై.యుగంధర్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై మోగుళ్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మాత. ఈచిత్రం క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేవారు.. దర్శకుడు మాట్లాడుతూ, జీవితం ఆడే వైకుంఠపాళిలో ఎందచుకున్న పాచికల్లాంటి ఆరు ముఖ్యపాత్రల మధ్య జరిగే కథ అన్నారు.. ఈచిత్రం ముఖ్యంగా ప్రస్తుతం అర్బన్‌లైఫ్ స్టయిల్‌ను ప్రతిబింభిస్తుందన్నారు.

# 'ప్రతి కణం, కణం'...లో మేజర్ ప్లాట్ ట్విస్ట్

యష్‌రాజ్ ఫిల్మ్స్, స్పై యూనివర్సల్‌లో ఎపుడూ సీక్రెసీ మేజర్ రోల్ ప్లే చేస్తూ ఉంటుంది. ప్రేక్షకుల్లో అమితాసక్తిని క్రియేట్ చేయటానికి ఎపుడూ సీక్రెసీని బిల్డ్ చేస్తుంటారు మేకర్స్... ఇపుడు టైగర్3లోనూ ఆదిత్య చోపరపా అలాంటిదే ప్లాన్ చేశారు.. టైగర్ 3లోని రెండోపాట ప్రతి కణం కణంలో ఉన్న మేజర్ ప్లాట్ పాయింట్‌ను సినిమాలో చూసి తీరాల్సిందే అంటున్నారు ఆదిత్య చోప్రా. ఈ పాటగురించి డైరెక్టర్ మనీష్ శర్మ మాట్లాడుతూ, టైగర్, జోయా మధ్య ఈ సినిమాలో



అత్యద్భుతమైన జర్నీ ఉంటుందని తెలిపారు. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు మరింత అన్యోన్యంగా అన్పిస్తాయన్నారు.. ప్రతి కణం కణం అందుకు చక్కటి ఉదాహరణ అన్నారు. ఈ పాటను చాలా బాగా చిత్రీరించామని అన్నారు. ఇందులోని దృశ్యాలను, ఇలాంటి మరికొన్ని కీలక అంశాలను ప్రేక్షకులు వెండితెరపై అనుభూతి చెందాలని, ఆ క్షణాల్లో వారి ఆనందాన్ని మేం చూడాలని అని అన్నారు. వీడియో సాంగ్‌ను హోల్డ్ చేయటం గురించి చెబుతూ, చాలా సోల్‌ఫుల్ సాంగ్ ఇది. సల్మాన్‌ఖాన్ పై తెరకెక్కించిన ఇంత గొప్ప పాటను ప్రేక్షకులకు రుచి చూపకుండా ఆపటం మాక్కూడా బాధగానే ఉందన్నారు.. కానీ కొన్నిసార్లు తప్పదు అని అన్నారు.

# వాళ్ల అరుపులు, కేకలు చూసి మా కష్టాన్ని మర్చిపోయాం.



'మా ఊరి పొలిమేర' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన చిత్రం 'మా ఊరి పొలిమేర 2'..ఈచిత్రానికి డాక్టర్ అనిల్ కుమార్ దర్శకుడు.. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల నటించారు. శుక్రవా రం విడుదలైంది.. గౌరికృష్ణ నిర్మించారు. ఈచిత్రాన్ని పంపిణీ దారుడు వంశీ నందిపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేశారు. బ్లాక్‌బస్టర్ విజయం దిశంగా కొనసాగుతోంది.. ఈసందర్భంగా నిర్మాత గౌరికృష్ణ మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నా తొలి సక్సెస్ చాలా కొత్తగా ఉంది. నేను ఊహించని విజయం. ప్రేక్షకుల నుంచి ఇంత గొప్ప స్పందన వస్తుందని అనుకోలేదు.. మొదట్లో అందరూ చిన్న సినిమా గానే చూశారు. దర్శకుడి మీద నమ్మకంతోనే పొలిమేర 2 తీశాం..టీం అంతా కలిసి థియేటర్లు తిరుగుతున్నాం. ఆడియెన్స్ ప్రతి సన్నివేశాన్ని ఎంతోఎంజాయ్ చేస్తున్నారు. వాళ్ల అరుపులు, కేకలు చూసి మా కష్టాన్ని మర్చిపో యాం. తొలి సక్సెస్ కిక్కు ఇచ్చింది.. ఈ చిత్ర విజయం నాలోఆత్మ విశ్వాసాన్ని పెంచింది.. తప్పకుండా భవిష్యత్‌లో మరిన్ని మంచి చిత్రాలు తీయాలనుకుంటున్నాను. మంచి కథలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయటమే నిర్మాతగా నా లక్ష్యం. గీతా ఆర్ట్స్‌కు చెందిన వ్యక్తి విడుదల చేయటం వల్ల సినిమాకు బాగా ప్లస్ అయ్యింది. మంచి బజ్ వచ్చింది.




లేటెస్ట్ ఫొటో షూట్
సాన్య మల్హోత్రా

## చిట్టివలసలో ఇసుక అక్రమ రవాణా... చెవ్వాకులపేట ర్యాంపుతో కుమ్మక్కు

ఆముదాలవలస, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలో చిట్టివలస గ్రామంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇసుకకు గ్రామాల్లో పట్టణంలో మంచి డిమాండ్ ఉన్నం దున అక్రమ రవాణా జోరందుకుంది. ప్రభుత్వం ఇసుక ర్యాంపులను నిర్వహించి అధిక ధరలకు ఇసుకను విక్రయించడం వలన ఇసుక దోపిడీ చేసేందుకు కొంత మంది ముఠాగా ఏర్పడ్డారు. మండలంలో చిట్టివలస, సైలాడ, పొన్నాంపేట గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు, ఇసుక ర్యాంపు యాజమాన్యంతో కుమ్మక్కై ఇసుకను ప్రతి రోజూ అక్రమ మార్గంలో తరలించుకుపోతున్నారు. ఇసుక ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించేందుకు వంశధార నదీతీరం చెవ్వాకులపేట వద్ద ప్రభుత్వ ఆసుక ర్యాంపు నిర్వహిస్తుంది. ఇసుకను ప్రభుత్వం వద్ద డబ్బును కొనకుండా ఇతర మార్గాల్లో ఇసుకను అక్రమంగా దోచుకుని గ్రామాల్లో అధిక ధరలకు ట్రాక్టర్ల ద్వారా విక్రయిస్తున్నారు. ఒకవైపు చెవ్వాకులపేట వద్ద ఇసుకను ప్రభుత్వం విక్రయిస్తున్నా అదే ర్యాంపు నుంచి కొందరు ట్రాక్టర్ల ద్వారా ఎటువంటి అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ అక్రమ రవాణా జరుగుతున్నా ఇసుక ర్యాంపు నిర్వాహకులు పట్టించుకోకపోవడం వెనుక పెద్ద దందానే నడుస్తుందని చెప్పుకోవచ్చును. సిమెంట్ బస్తా ఇసుకను తీసుకు వెళితేనే కేసులు నమోదు చేస్తే ఇసుక ర్యాంపు యాజమాన్యం ట్రాక్టర్ల ద్వారా రోజుకు 20 లోడులు దోచుకుపోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చెవ్వాకులపేట వద్ద ఇసుక ర్యాంపు నిర్వహిస్తున్న ప్రభుత్వ సిబ్బంది, చిట్టివలసకు చెందిన కొంత మంది ట్రాక్టర్ల యజమానులు కుమ్మక్కు చేసుకుని ఈ దందాను ప్రతి రోజు ప్రభుత్వం కళ్లు కప్పి నిర్వహించుకుంటున్నారు. దందాలో వచ్చిన సొమ్మును ఇసుక ర్యాంపు నిర్వాహకులు, ట్రాక్టర్ల యజమానులు సరిసమానంగా పంచుకుంటున్నారు. ఇసుక ర్యాంపుకు అడ్డంగా పెట్టిన జెసీబీల ద్వారా ఈ ఇసుక లోడింగ్ చేస్తున్నారు. ఇసుక ర్యాంపు నిర్వాహకుల కనుసైగల్లోనే ఈ దందా కొనసాగుతుందని చెప్పవచ్చును. ఇటీవల పార్వతీశునిపేట జంక్షన్ వద్ద పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సందర్భంలో మూడు ఇసుక ట్రాక్టర్లును సీజ్ చేయడంతో ఈ బాగోతం బయట పడింది. ఈ కేసు ఆధారంగా ఇసుక అక్రమ రవాణాపై దర్యాప్తు చేస్తూ మరికొన్ని విషయాలు బయటకు వస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## పాఠశాలల బంద్ విజయవంతం చేయండి

నరసన్నపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈ నెల 8వ నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం నరసన్నపేటలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను సంఘటితంగా అడ్డుకుంటామన్నారు. విద్యా సంస్థలన్నీ బంద్ పాటించి సహకరించాలని కోరారు. ఆయనతో పాటు పలువురు ఏఐవైఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీసీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం



కొత్తూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మాకవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు కె.గోవిందరావు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ రైతు కె.గోవిందరావు మాట్లాడుతూ పంట పొలంలో పిఎండిఎస్ వేసిన నాటి నుంచి పొలంలో ఎటువంటి రసాయన పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిని అవలంభించినట్లు రైతు తన ప్రకృతి వ్యవసాయ సాగు అనుభవాలను తెలియజేశారు. ఒక ఎకరానికి 26 బస్తాల దిగుబడి వచ్చినట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ జగన్ వివరించారు. ఇదిలా ఉండగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడం పట్ల రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోవింద్, చిన్నమి, ఐసిఆర్‌పిలు ధనలక్ష్మి, వెంకటరావు, పూనమ్, బాలకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టూరు బిట్ 1 పంచాయితీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

కొత్తూరు, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన మెట్టూరు బిట్ 1 పంచాయతీలో రాష్ట్ర తెదేపా కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం బాబు ష్యురిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులు తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ప్రజలకు వివరించారు. అలాగే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు యువతకు, మహిళలకు ఇచ్చిన హామీలను ప్రతి వీధికి వెళ్లి హామీలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్యనేతలు కొత్తూరు మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు బూత్ కన్వీనర్లు, గ్రామస్తులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## గూనభద్ర ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇంటింటా కొళాయిల పనులు ప్రారంభం

కొత్తూరు, నవంబర్ 7, ప్రభాతవార్త



కొత్తూరు మండలానికి చెందిన గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ గ్రామ పంచాయతీకి గతంలో వైకాపా ప్రభుత్వం జలజీవన్‌మిషన్ పథకం కింద రూ.26లక్షల 70వేల రూపాయలు మంజూరు చేసిన విషయం పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు మంగళవారం స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు ఇంటింటి కొళాయి పథకానికి గ్రామస్తులతో కలిసి పూజలు చేసి పథక పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాధుబాబు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇంటింటా కొళాయిలు పథకం పనులు ప్రారంభంతో స్థానిక ప్రజలు కలలు నెరవేరాయని ముఖ్యంగా మహిళల కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నట్లు సర్పంచ్ సాధుబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీలో ఇంటింటా కొళాయిలు ప్రారంభం పట్ల గ్రామస్తులు ప్రభుత్వ సాయానికి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ కృషికి సర్పంచ్ సాధుబాబు చొరవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు గ్రామీణ త్రాగునీటి సరఫరా ఏఈ మణికంఠ, సచివాలయ సెక్రటరీ జ్యోత్స్న, డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆకాశ లక్కవరంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

సంతబొమ్మాళి, నవంబర్ 7, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం గ్రామంలో టీడీపీ శ్రేణులు మంగళవారం భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలకి ప్రమాణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, వెలమల కామేశ్వరరావు, కర్రి విష్ణుమూర్తి, పంగ అసిరినాయుడు, శ్రీరంగం రాజులు, ప్రసాద్, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చెరువు శుభ్రపర్చండి....

ఇచ్ఛాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో గల బెల్లుపడ కాలనీ వెనుక ఉన్న ఎర్ర చెరువును శుభ్రపర్చాలని దళిత కుల పోరాట సమితి కోరింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. పాకు పట్టి దుర్గంధం వెదజల్లుతుందని, దోమలు, విషపురుగుల వల్ల విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. గతంలో గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశామని అన్నారు. స్పందించని ఎడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.పాల్, సంతోష్‌కుమార్, రాజు, సింహాచలం, దేవకుమార్, సిహెచ్.రాజు, విజయ్‌కుమార్, టి.పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వేలం పాటలు నిర్వహణ



ఇచ్ఛాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో వృధాగా పడి ఉన్న జీపు మరియు ట్యాంకర్‌కు వేలం పాట నిర్వహించారు. పిట్ట మామయ్య, దక్కత రామారావు, తిప్పన కూర్మారెడ్డిలు వేలంపాటలో పాల్గొన్నారు. ప్రభుత్వ ధర 25వేలు కాగా అత్యధికంగా కోడ్ చేసిన దక్కత రామారావు 84వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు నిర్వహించిన వేలంపాటలో సూపరింటెండెంట్ కె.రామారావు, జెడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు డొంకూరు విద్యార్థులు

ఇచ్ఛాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



ఈ నెల 9 నుంచి 11 వరకు చిత్తూరు జిల్లా బంగారువల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలకు డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 14 బాలికల విభాగంలో భవానీ, మీన, బాలుర విభాగంలో రవి ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం సరోజిని ఆధ్వర్యంలో అభినందించారు. అక్టోబర్‌లో జిల్లా కేంద్రం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన పోటీల్లో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## జగనన్న మా నమ్మకం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఈ నెల 9 నుంచి మా నమ్మకం నువ్వే జగనన్న జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఈశ్వరరావు కోరారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 9న లొద్దపుట్టి, 10న ఈదుపురం, 14న ఈదుపురం, 15న కేశుపురం, 16 బూర్జపాడు, 17 కొఠారి, 20 ధర్మపురం, 21 తులసిగాం, 22 మండపల్లి, 23 బాలకృష్ణాపురంలలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## మండలానికి రూ.60 లక్షలు ఉపాధి హామీ నిధులు

ఇచ్ఛాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలానికి 60లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులు మంజూరైనట్లు జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ చెప్పారు. కె.శాసనాంలో రోడ్డు నిర్మాణానికి 5లక్షలు, హరిపురం, బూర్జపాడులో రోడ్డు నిర్మాణానికి 3లక్షలు రూపాయలు చొప్పున, ఈదుపురం నకు 5లక్షలు, కీర్తిపురంనకు 2లక్షలు, బొడ్డబడనకు 6లక్షలు, ముచ్చింద్రకు 2 లక్షలు, తులసిగాంకు 9 లక్షలు, మండపల్లికి 10లక్షలు, కేశుపురంనకు 3లక్షలు, లొద్దపుట్టినకు 12లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు చెప్పారు. అలాగే టి.బరంపురంలో ఎంపీపీ బోర పుష్ప ఉపాధిహామీ పనులు గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి పాల్గొన్నారు.

## ఇది ప్రజా యాత్ర కాదు వృధా యాత్ర : పేడాడ రామ్మోహన్



ఆముదాలవలస, నవంబర్ 7, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం నేడు ఆముదాలవలస నియోజకవర్గంలో చేపడుతున్న బస్సు యాత్రపై జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వైసీపీ నేతల స్వార్థానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ఈ యాత్రలను చేపడుతున్నారని విమర్శించారు. శాసనసభాపతి అయిన స్థానిక ఎమ్మెల్యే తమ్మినేని సీతారాం ఆముదాలవలస పట్టణంలోని ప్రధాన రహదారిని దిగ్బంధం చేసి నిత్యం రాకపోకలు సాగించే ప్రజలకు వ్యాపార సంబంధీకులకు ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు, విద్యార్థులకు సైతం వేధిస్తూ ఈ బస్సు యాత్రను చేపడుతున్నారని అన్నారు. రోడ్లు వేయడం చేత కాదు గాని బస్సు యాత్రలు చేస్తారా అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అవినీతి అక్రమాలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని సమస్యలపై గొంతు ఎత్తిన ప్రతిపక్షాలపై అరెస్ట్‌లు, అక్రమ కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇప్పటికే ప్రజలు ఈ ప్రభుత్వం అవినీతి పాలనతో విసిగిపోయారని అతికొద్ది నెలల్లో జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రజా ప్రభుత్వం స్థాపనకై ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆముదాలవలస నియోజకవర్గానికి మంచి రోజులు రానున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## ఉపాధి పనులతోనే ఆర్థికాభివృద్ధి : ఎంఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు

వీరఘట్టం, నవంబర్ 7, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన పనులను సద్వినియోగం చేసుకుని, తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు అన్నారు. మంగళవారం మండలంలోని తెట్టంగి గ్రామంలో ఎపిఓ జి.సత్యంనాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పనులు లేక ఖాళీగా ఉండకూడదని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఉపాధిహామీ పథకంతో ప్రజలకు పనులు దొరకడమే కాకుండా గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఏపీఓ జి.సత్యంనాయుడు మాట్లాడుతూ తెట్టంగి గ్రామంలో 2024-25 సంవత్సరానికి గాను 41 పనులను గుర్తించడం జరిగిందని ఇందు కోసం 96లక్షల రూపాయలు వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనుల్లో వేతనదారులు పాల్గొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నంనాయుడు, సర్పంచ్ ప్రతినిధి అలజంగి జలియ ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలే కీలకం :డిఐఓ జగన్మోహనరావు

వీరఘట్టం, నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడానికి ఆశా కార్యకర్తలు కీలకమని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) టి.జగన్మోహనరావు అన్నారు. మంగళవారం బిటివాడ, వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని వైద్యాధికారులు వైద్య సిబ్బంది పక్కా ప్రణాళికతో నిర్వహించి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందజేయాలని ఇందులో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఆశాలకు ఇవ్వబడిన హెచ్‌బిఎన్‌సి కిట్లును ఉపయోగించి వారి పరిధిలో ఉన్న నవజాత శిశువులను, ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య పరిశీలన చేయాలని ముఖ్యంగా పిల్లల ఎదుగుదల, బరువు, శ్వాస ప్రక్రియ తదితర వివరాలు పరిశీలించి నమోదు చేయాలన్నారు. అదే విధంగా పిల్లలకు వేస్తున్న ఐరన్ సిరప్, విటమిన్ ఎ, టీకాలు వివరాలు షెడ్యులు ప్రకారం సందర్శించి నమోదు చేయాలన్నారు. గర్భిణీలను త్వరగా గుర్తించి రిజిస్ట్రేషన్ చేసి ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు చేయాలని, తద్వారా హైరిస్క్ గర్భిణీలను త్వరితగతిన గుర్తించవచ్చని, అందువల్ల నివారణ చర్యలు చేపట్టి ఆరోగ్యం వృద్ధి అయ్యేందుకు కృషి చేయాలన్నారు. మొదటి కాన్పుకు, ఆడ శిశువు జన్మించిన రెండవ కాన్పు గర్భిణీలకు ప్రభుత్వం అందజేస్తున్న పిఎంఎంవివై పథకం అర్హులందరికీ చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భ నిర్ధారణ పరీక్ష కిట్లు ఆశాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యారోగ్యశాఖ ఆరోగ్య సలహాలు సూచించేందుకు ఇవ్వబడిన కిల్కారీ మొబైల్ నెంబర్ నెంబర్ గర్భిణీల అందరి వద్ద ఉండాలని వాటిపై అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి మాతా శిశు మరణాల నివారణకు కృషి చేయాలన్నారు. వైద్యాధికారులు జి.ప్రదీప్‌కుమార్, ఎ.మానస, ఎస్.నితీషా, సూపర్‌వైజర్స్ జగన్నాధరావు, కళ్యాణి శ్రీనివాసరావు, ఇందిరాదేవి, లలితకుమారి, శాంతికుమారి, జయగౌడ్, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## రేగిడి మండల పూర్వపు తహశీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదుపై ప్రస్తుత తహశీల్దార్ దర్యాప్తు



రేగిడి, నవంబర్ 7, ప్రభాతవార్త

రేగిడి ఆమదాలవలస మండలం పూర్వపు తహశీల్దార్ టి.కళ్యాణచక్రవర్తిపై స్పందనలో ఫిర్యాదు చేసినట్లు సమత సైనిక్‌దళ్ ఇన్‌చార్జ్ తేగల మోహనరావు వెల్లడించిన విషయం తెల్సిందే. సోమవారం విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి ఇచ్చిన ఫిర్యాదుపై రేగిడి ఆమదాలవలస ఎమ్మార్వో బి.సుదర్శనరావు రేగిడి మండలం బూరాడ గ్రామం దళితవాడలో ఉన్న 67వ సర్వే నెంబర్‌లో పర్యవేక్షించి 5 సెంట్లు ప్రభుత్వ భూమిని బూరగాన తవుడు (ప్రభుత్వ ఉద్యోగి) చనిపోయారని భార్య అప్పలనరసమ్మ ప్రభుత్వ పింఛనుదారు, ఆమె కుమారుడు చంద్రరావు (ప్రభుత్వ ఉద్యోగి) అన్యాక్రాంతం చేయుటకు పూనుకున్నారని ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి వత్తాసుగా గత రేగిడి మండల తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి తప్పుడు రికార్డులు సృష్టించి అన్యాయంగా ఉత్తర్వులు జారీ చేశారని ప్రభుత్వ భూమికి కాపలాగా ఉండవల్సిన అధికారి తన ధర్మంను మర్చి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి కబ్జాదారులతో చేతులు కలిపినందువలన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంకు గురైందని తెలిపారు. ఫిర్యాదు మేరకు రేగిడి తహశీల్దార్ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విచారణ చేపడతామని విచారించి నివేదిక జిల్లా కలెక్టర్‌కు ఇస్తామని ప్రస్తుత ఎమ్మార్వో బి.సుదర్శనరావు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రేవతి, విఆర్వో, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తాం

### వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి. మధుబాబు

మెళియాపుట్టు, నవంబర్ 7, ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో ప్రస్తుతం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు వలన పలు గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు, తహశీల్దార్ సరోజిని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడుతో కలిసి సందర్శించారు. సుందరాడ చింతపల్లి కూర్మన్నపేట, ముకుందపురం, పద్మ గ్రామాల్లో ఎండిన వరి పొలాలను పరిశీలన చేశారు. పలువురు రైతులను వరి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో సుమారుగా 4వేల ఎకరాల వరకు పంట నష్టం ఉన్నట్లు ప్రాథమిక అంచనాలు వేశారు. మెళియాపుట్టి మండలంలో వర్షాభావ పరిస్థితుల వలన ఎండిపోయిన వరి పంట నష్టం నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రామచంద్ర మజ్జి, ధర్మారావు, భాస్కరరావు ప్రతినిధి శ్రీదర్ తేజారావు, శ్రీను, విఆర్వో శామ్యూల్ లలిత విఎఎలు పుష్ప, ఝాన్సీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలి .. ఆంధ్రప్రదేశ్ బాగుండాలి

### ఉత్తరాంధ్ర తెదేపా శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్ కలిశెట్టి

రణస్థలం, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రావాలని తెలుగుదేశం పార్టీ ఉత్తరా ంధ్ర శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఆయన తొలిత మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల



మాల వేసి ఘనంగా నివాళ్ళించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రం జెఆర్‌పురంలో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలి... ఆంధ్రప్రదేశ్ బాగుండాలని భారీ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయులు గెలుపు చారిత్రక నిర్ణయం కాబోతుందన్నారు. ఆంధ్రాతో పాటు తెలంగాణలో తెలుగువారంతా చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అభ్యర్థులను ఎన్నికల్లో నిలుపేందుకు ముమ్మర సన్నహాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎచ్చెర్ల విజయాన్ని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు గిఫ్టుగా ఇవ్వనున్నామని ఆయన పెర్కొన్నారు. రాష్ట్ర పరిస్థితులను చంద్రబాబునాయుడు అధ్యయనం చేస్తున్నారని ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబునాయుడను ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈర్యాలీ కార్యక్రమంలో వేలసంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎచ్చెర్ల ఎమ్మెల్యేకు ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వినతిపత్రం

రణస్థలం నవంబర్ 7, ప్రభాతవార్త



అంబేద్కర్ సామాజిక భవనం మంజూరు చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కు ఆంధ్రప్రదేశ్ మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షులు పల్ల నీలయ్య అధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో దళితులు సమావేశ కార్యక్రమాలు నిర్వహించేందుకు అంబేద్కర్ సామాజిక భవనం లేకపోవడంతో చాలా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అనంతరం వారు ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయి కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సామాజిక భవనం మంజూరుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే, ఎంపిపి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాకేటి పోతయ్య, దళిత మహాసభ సీనియర్ నాయకులు కుప్పిలి సీతప్పడు, ప్రధాన కార్యదర్శి కుప్పిలి పైడిరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దుక్క ఆదినారాయణ, బంకపల్లి అప్పారావు, లండ రామప్పడు, నెలివాడ రాము, దత్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

టెక్కలి బ్రాంచ్, డోకి అనురాధ షాపింగ్ కాంప్లెక్స్, ఇందిరా గాంధీ జంక్షన్, టెక్కలి-532201.

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీ రాజపు ప్రసాద రావు, తండ్రి. రాజపు సిరిమయ్య, ప్లాట్ నెం.346, 347, సర్వే నెం.14-7 భాగం, 14-7క్యూ, వార్డు నెం.1, విశ్వ జ్యోతి జూనియర్ కాలేజ్ దగ్గర, గోపీనాధపురం గ్రామం, టెక్కలి మండలం, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా-532201, ఆంధ్రప్రదేశ్.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా నుండి మంజూరు చేయబడిన ఖాతా నెం.59350600000044 శ్రీ రాజపు ప్రసాద రావు, తండ్రి. రాజపు సిరిమయ్య గారి పేరున కలదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.11.10.2023 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచికకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.28.09.2023 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము తేది.09.10.2023 నాటికి రూ.13,59,425.80 పై ప్లస్ జమకూడని వడ్డీ రూ.15,447.60 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.32,807.11 పై ప్లస్ వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, టెక్కలి మండలం, టెక్కలి గ్రామ పంచాయితీ, 1వ వార్డు, విశ్వ జ్యోతి జూనియర్ కాలేజ్ దగ్గర, గోపీనాధపురం గ్రామం, సర్వే నెం.14-7పి, 14-7క్యూ, ప్లాట్ నెంలు.346, 347 వద్ద గల ఆర్.సి.సి. స్లాబ్ రూఫ్ నివాసయోగ్యమైన భవనం. కొలతలు : తూర్పు నుండి పడమర : 30 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం : 50 అ॥లు. మొత్తం విస్తీర్ణం 166.66 చ॥గ॥లులోని స్థలం. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.318 ఖాళీ స్థలం, దక్షిణం : 15 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.345 ఖాళీ స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.333, 332 ఖాళీ స్థలం.

తేది : 07.11.2023
ప్రదేశం : టెక్కలి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

MARUTI SUZUKI ARENA

# LIGHTS AND BLESSINGS ARE DRIVING UP YOUR WAY.

Celebrate Diwali with Maruti Suzuki Arena and get festive offers.




**BIG SAVINGS** SWIFT ₹49 000* WAGONR ₹56 000*

UPGRADE from 2 WHEELER to 4 WHEELER^

100%^ ON-ROAD FUNDING AVAILABLE

SCAN TO CHAT WITH US

SWIFT WAGONR

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 30th November 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.